



మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX



విలేకరులు కావలెను

RNI-APTEL/2023/88162

(నంది) తెలుగు పత్రికలో పని చేయుటకు "తెలంగాణ"&"ఆంధ్రప్రదేశ్" రాష్ట్రంలోని జిల్లా ఇన్చార్జిలు, జిల్లా బ్యూరోలు, రెండు రాష్ట్రాల్లో జిల్లా ఇన్చార్జిలు, స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గం ఇన్చార్జిలు, మండల వారీగా రిపోర్టర్స్ కావలెను.

ఆసక్తి ఉన్న వారు సంప్రదించండి

ఫోన్ నంబర్:9849499960

9059696959



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 297 | శుక్రవారం 24 -10 -2025 | పేజీలు : 12 | వెల-3




# పదవుల ఫైట్

ఎంపీ కేశినేని శివనాథ్ వర్సెస్ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

పార్టీ, సంస్థాగత పదవుల విషయంలో రాజుకున్న వివాదం

తిరువూరులో ఒకేరోజు ఇద్దరూ పోటాపోటీ కార్యక్రమాలు

డబ్బు తీసుకుని పదవులు ఇచ్చారంటూ కొలికపూడి ఆరోపణలు

ఇసుక, పేకాట క్లబ్‌లు, గంజాయి వ్యాపారం చేయిస్తున్నారని వ్యాఖ్య

వైసీపీతో కొలికపూడి అంటకాగుతున్నారన్న ఎంపీ కేశినేని చిన్ని

వైసీపీ కోవర్టులకు పదవులు ఇవ్వరని ప్రతిగా కౌంటర్

తనకు డబ్బు ఇచ్చావంటే ఎవరూ నమ్మరని సమాధానం

2లో



# బాధ్యత లేకుండా ప్రవర్తిస్తారా

ఎన్టీఆర్ జిల్లా టీడీపీ నేతలపై సీఎం ఆగ్రహం

పెట్టుబడుల కోసం నేను విదేశాల్లో పర్యటిస్తుంటే రచ్చచేస్తారా?

క్రమశిక్షణారాహిత్యాన్ని సహించను

పార్టీ కార్యాలయానికి ఎవరినీ పిలవొద్దు

నేనొచ్చాక సంగతి తేలుస్తా.. పల్లాకు ఆదేశం

2లో



# నవంబర్1వ తేదీ నుంచి డి.డి.ఓ. కార్యాలయాలు ప్రారంభం

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

అమరావతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 23 నంది పత్రిక పంచాయతీల పాలన సంస్కరణల ఫలితాలు ప్రజలకు అందించాలి పంచాయతీరాజ్ అధికారులకు ఉప ముఖ్యమంత్రి,పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు రాష్ట్రంలో స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ పాలనాపరమైన సంస్కరణలు తీసుకువచ్చామని, వాటి ఫలాలు ప్రజలకు సక్రమంగా అందించే బాధ్యత ఉద్యోగులపై ఉందని రాష్ట్ర ఉప ముఖమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. నవంబర్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రాంతీయ అభివృద్ధి అధికారులు (డి.డి.ఓ.) కార్యాలయాలు ప్రారంభించాలని ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం పంచాయతీరాజ్ ఉన్నతాధికారులతో

2లో

నడిసంద్రంలో మత్స్యకారులకు కష్టాలు

అకస్మాత్తుగా తుఫాన్‌లు వస్తే అంతే

ఎటు వెళ్లాలో దిక్కుతోచని వైనం

ఇదే పరిస్థితిలో తాజాగా బంగ్లాదేశ్‌కు చిక్కిన 8 మంది

వారి రాక కోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యులు

క్షేమంగా తీసుకువస్తామన్న మంత్రి కొండపల్లి

విదేశాంగ శాఖతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

బంగ్లాదేశ్ ప్రభుత్వంతో చర్చలు

త్వరలోనే స్వదేశానికి చేరే అవకాశం

2లో






2లో

# రాష్ట్రంలో రూ లక్ష కోట్ల పెట్టుబడులే లక్ష్యం

2030 నాటికి లైఫ్ సైన్సెస్ రంగంలో తీసుకొచ్చేలా రోడ్‌మ్యాప్‌కు కసరత్తు

దీంతో 5 లక్షల మందికి ఉపాధి

మెల్‌బోర్న్‌లో 'ఆస్‌బయోటెక్ 2025' సదస్సులో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

# అవినీతి ఆటంబాంబ్



వాణిజ్యపన్నుల శాఖ మూడో డివిజన్‌లో దీపావళి డీల్

గుడివాడలో ఇద్దరు డీలర్ల నుంచి రూ.25 లక్షల వసూలు

రూ.30 కోట్ల విలువచేసే సరుకును రూ.కోటిగా చూపించినందుకే..

చక్రంతిప్పిన నలుగురు.. వారిలో ఇద్దరు అధికారులు, ఇద్దరు ఉద్యోగులు

డీలర్లు, అధికారులకు మధ్య సంధానకర్తగా వ్యవహరించిన ఎస్టీపీ

2లో



# సునీత విజయం ఖాయం

భారీ మెజారిటీ లక్ష్యంగా పని చేయండి..

ప్రజలు విజ్ఞతతో ఓటు వేస్తారు

రౌడీ షీటర్ కుటుంబాన్ని ఓడిస్తారు.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై బీఆర్ఎస్ సమీక్షలో కేసీఆర్

2లో

ఫార్మసీ, పారామెడికల్ కోర్సుల అభివృద్ధికి టాస్మానియా వర్సిటీతో చర్చలు

గ్రామీణ ఆరోగ్యం, తాగునీటిపై ఉమ్మడి పరిశోధనలకు ప్రతిపాదన

2లో

ఏపీ విద్యార్థులకు ఆస్ట్రేలియాలో ప్లేస్‌మెంట్ కోసం ప్రత్యేక స్కిల్ ప్రోగ్రామ్స్

విశాఖలో గ్లోబల్ సెంటర్ ఏర్పాటు చేయాలని బుపా సంస్థకు లోకేశ్ ఆహ్వానం



# ఏపీ ఆరోగ్య విద్యలో కొత్త శకం..

## టాస్మానియా వర్సిటీతో మంత్రి లోకేశ్ కీలక చర్చలు

ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మసీ, పారామెడికల్ విద్యారంగాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన ఆస్ట్రేలియా పర్యటనలో కీలక అడుగులు వేశారు. మెల్‌బోర్న్‌లో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన యూనివర్సిటీ ఆఫ్ టాస్మానియా (%ఖూూా%) ప్రతినిధులతో ఆయన సమావేశమై, రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలపై చర్చించారు. ఏపీలో నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ పర్యటన సాగుతోంది.

# పదవుల ఫైట్

తిరువూరు నియోజకవర్గంలో కొద్దిరోజుల కిందట సంస్థాగత పార్టీ పదవులకు సంబంధించి ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ మధ్య భేదాభిప్రాయాలు తలెత్తాయి. తన ప్రమేయం లేకుండా పదవుల ఎంపిక జరిగిందని ఎమ్మెల్యే శిబిరం ఆరోపిస్తుండగా, పార్టీకి పనిచేసిన వారికే పదవులు ఇచ్చామని ఎంపీ శిబిరం చెబుతోంది. సంస్థాగత పదవుల వ్యవహారంతో మొదలైన వివాదం ఆ తర్వాత సొసైటీ చైర్మన్ల ఎంపికతో ముదిరి పాకాన పడింది. వారం రోజులుగా ఇరుపక్షాల మధ్య పరోక్షంగా మాటల యుద్ధాలు జరుగుతున్నాయి. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు.. ఎంపీ కార్యాలయంలోని కిషోర్, సూరపనేని రాజాపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఎంపీ అనుచరులు కూడా ప్రతిగా ఎమ్మెల్యే కొలికపూడి, ఆయన అనుచరుల వ్యాఖ్యలకు కౌంటర్లు ఇస్తూ వస్తున్నారు. తిరువూరులో గురువారం గ్రామస్థాయిలో ప్రజా సమస్యలు, వాటి పరిష్కారం, ప్రజల నుంచి సలహాల స్వీకరణ పేరుతో ఎంపీ కేశినేని శివనాథ్ కార్యక్రమాలు చేపట్టారు. ఇదే క్రమంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన వారి పరామర్శల పేరుతో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కూడా పలు కార్యక్రమాలు చేపట్టారు. ఇద్దరూ వేర్వేరుగా కార్యక్రమాలకు పిలుపునివ్వటంతో నియోజకవర్గంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు రెండుగా చీలిపోయి ఆ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య మాటల తూటాలు పేలాయి.

**పదవుల వివాదమా? వ్యక్తిగతమా?** తిరువూరు మండల పార్టీ అధ్యక్షుడిగా దుబ్బాకు వెంకటేశ్వరరావును నియమించారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ లీడర్ అయిన దుబ్బాకు ఆ తర్వాత వైసీపీలోకి వచ్చి తిరిగి టీడీపీలో చేరారు. వయోభారం కారణంగా తాను పనిచేయలేనని చెప్పినప్పటికీ ఆయనకు ఆ పదవి ఇచ్చారని ఎమ్మెల్యే కార్యాలయం గుర్రుగా ఉంది. ఈ పదవికి మేకల చంద్ర, మల్లెల శ్రీనివాస్ వంటివారు కూడా పోటీ పడ్డారు. గంపలగూడెం మండల పార్టీ అధ్యక్షుడిగా వి.రామక ృష?ను నియమించారు. ఇలా మండల, టౌన్ పార్టీ సంస్థాగత పదవులకు పలువురిని నియమించారు. ఈ పదవుల జాబితాను అప్పట్లో ఎంపీ కేశినేని శివనాథ్ సమక్షంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు విజయవాడలోని పార్టీ కార్యాలయంలో ప్రకటించారు. ఆ రోజున అభ్యంతరాలు తెలపని కొలికపూడి రెండు నెలల తర్వాత అసంత ృప్తిని వ్యక్తం చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లోనూ ఇష్టానుసారంగా పదవులు ఇచ్చారన్న కారణంతో కొలికపూడి మరింత అసంత ృప్తిగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో ఎంపీకి రూ.5 కోట్లు ఇచ్చానని, పదవులకు డబ్బు వసూలు చేశారని కూడా ఆయన ఆరోపణలు చేశారు.

**వైసీపీ నేతలతో టచ్‌లో ఉంటున్నారా?** కొలికపూడి వైసీపీ కోవర్టుగా ఉన్నాడని ఎంపీ కేశినేని శివనాథ్ ఆరోపించటంతో ఆయన కదలికలపై అనుమానాలు నెలకొంటున్నాయి. వైసీపీ సర్పంచ్‌కు సీఎంఆర్ఎఫ్ డబ్బు ఇప్పించటంతో పాటు ఆ పార్టీ నాయకుల ప్రయోజనాలకు అనుగుణంగా పనిచేస్తున్నారన్న ఆరోపణలు కూడా వచ్చాయి. పేర్ని నాని, దేవినేని అవినాష్, కేశినేని నాని, స్వామిదాసులతో కలిసి తిరుగుతున్నారని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. కేశినేని వ్యాఖ్యలపై కొలికపూడి శ్రీనివాసరావు కూడా స్పందించారు. తాను జగన్‌పై పోరాడి రాజకీయాల్లోకి వచ్చానని, అమరావతి ఉద్యమాన్ని నడిపిన విషయాన్ని ప్రస్తావిస్తూ తనను వైసీపీ కోవర్టుగా ఆరోపిస్తున్నవారే ఆ పార్టీ నేతలతో వ్యాపారాలు చేస్తున్నారని ఎంపీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

**వైసీపీ నేతలతో చెట్టపట్టాల్ వేసుకునే వారికి పదవులు ఇవ్వాలా? ఎంపీ కేశినేని శివనాథ్** ఎంపీగా నేను అందజేసిన సీఎంఆర్ఎఫ్ సహాయం ఎవరూ చేయలేదు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలను ద ృష్టిలో ఉంచుకుని సహాయం చేస్తాను. కొలికపూడి మాత్రం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల కంటే కూడా వైసీపీ వారికి సహాయం చేస్తారు. వైసీపీ సర్పంచ్‌కు

రూ.10 లక్షల సహాయం ఇప్పించారు. నేనెక్కడికి వెళ్లినా టీడీపీ, జనసేన నాయకులతో వెళ్తాను తప్ప.. వైసీపీ వారితో వెళ్లను. నేను తిరువూరు నియోజకవర్గంలో ఐదు రూపాయలు అయినా తీసుకున్నానని మీరు నమ్ముతారా? నా క్రెడిబిలిటీ అది. నేను నా సొంత డబ్బు ఖర్చు పెడతానే కానీ, ఎవరి వద్దా తీసుకోను. నాకు విజయవాడలో కానీ, రాష్ట్రంలో కానీ వ్యాపారాలు లేవు. హైదరాబాద్‌లో నా కుటుంబం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంది.

**పదవులు అమ్ముకున్నారు**

**కొలికపూడి శ్రీనివాసరావు, తిరువూరు ఎమ్మెల్యే**

నా నియోజకవర్గంలో నేను చెప్పిన వారికి కాకుండా ఎంపీ చెప్పినట్టుగా పదవులు ఇచ్చారు. పేర్లు మారిపోయాయి. పదవులు ఇవ్వటానికి డబ్బు వసూలు చేశారు. సంస్థాగత పదవులతో పాటు పీఏసీల్లోనూ అన్యాయం జరిగింది. నాడు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినప్పుడే నా దగ్గర ఎంపీ రూ.5 కోట్లు డబ్బు వసూలు చేశారు. తిరువూరు నియోజకవర్గంలో నా ద్వారా జరిగే అభివ ృద్ధిని అడ్డుకుంటున్నారు. టెండర్లన్నీ రద్దు చేయిస్తున్నారు. ఇసుక, పేకాట క్లబ్‌ల నిర్వహణతో పాటు చివరికి గంజాయి బ్యాచ్‌తో కూడా వ్యాపారం చేయిస్తున్నారు. వైసీపీ నాయకులతో నేను తిరగటం లేదు. వారితో ఎంపీనే వ్యాపారాలు చేస్తున్నారు.

# తీరమెక్కడో.. గమ్యమేమిటో

పాపం మత్స్యకారులు... కనుచూపు మేరలో ఎవరూ కనిపించని చోట నడి సముద్రంలో రోజుల కొద్దీ వేట సాగిస్తుంటారు. మత్స్యసంపద లభ్యమయ్యే వరకూ అలుపెరగకుండా పనిచేస్తారు. ఆ జీవన పోరాటంలో అనేక అవరోధాల్ని ఎదుర్కొంటుంటారు. బోటు బోల్తా కొట్టి ప్రాణాలు కోల్పోయిన వారున్నారు. అకస్మాత్తుగా తుఫాన్లు వస్తే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నెట్టుకు రావాల్సిందే. ఆ సమయంలో సిగ్నల్స్ పనిచేయక ఎటు వెళ్లాలో తెలియదు. ఇదే పరిస్థితిలో తాజాగా ఎనిమిది మంది మత్స్యకారులు పొరపాటున బంగ్లాదేశ్ జలాల వైపు వెళ్లిపోయి అక్కడి కోస్టుగార్డుకు చిక్కారు. వారిని క్షేమంగా తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. జిల్లాలో స్థానికంగా వేట గిట్టుబాటు గాక వందలాది మంది మత్స్యకారులు విశాఖ, చెన్నై, గుజరాత్, ముంబయి, కోల్‌కతా, పారాదీప్ వంటి సుదూర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. కాంట్రాక్టర్ల వద్ద చేపల వేట పనికోసం చేరుతున్నారు. సముద్రంలోనే చాలా రోజుల పాటు ఉంటూ వేటాడుతుంటారు. ఆ సమయంలో ఒక్కోసారి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటు న్నారు. వాతావరణం సహకరించక.. సిగ్నల్స్ అందక ఒక్కోసారి పొరపాటున విదేశీ జలాల్లోకి ప్రవేశించి అక్కడి కోస్టుగార్డులకు చిక్కుతున్నారు. రెండేళ్ల కిందట కూడా పాకిస్తాన్, బంగ్లాదేశ్ జలాల్లో ప్రవేశించి చాలా రోజులు ఖైదీలుగా ఉండిపోయారు. ప్రస్తుతం జిల్లాకు చెందిన మత్స్యకారులు బంగ్లాదేశ్‌లో బందీలుగా ఉండడం తెలిసి మిగతా వారు ఆందోళన చెందుతున్నారు. భోగాపురం మండలం కొంచ్రాజుపాలెం, పూసపాటిరేగ మండలం తిప్పలవలసకు చెందిన 8 మంది మత్స్యకారులు బంగ్లాదేశ్ కోస్టుగార్డు అదుపులో ఉన్నారు. వీరంతా విశాఖలోని జాలరిపేటలో ఉంటూ వేటకు వెళ్తున్నారు. మూడువారాల వేటకుగాను విశాఖకు చెందిన సత్యనారాయణ బోటులో 13 రోజుల కిందట బయలుదేరారు. ఈ నెల 22న వేకువజాము సమయంలో బంగ్లాదేశ్ జలాల్లోకి ప్రవేశించడంతో అక్కడి కోస్టుగార్డులు అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం బంగ్లాదేశ్ చెరలో కొంచ్రాజుపాలేనికి చెందిన మరుపల్లి చిన్నప్పన్న, మరుపల్లి రమేష్, సూరాడ అప్పలకొండ, మరుపల్లి ప్రవీణ్, సురపతి రాము, మైలపల్లి చిన్నఅప్పన్నతో పాటు పూసపాటిరేగ మండలం తిప్పలవసలకు చెందిన నక్కా రాము, వాసపల్లి సీతయ్య ఉన్నారు.

**క్షేమంగా తీసుకొస్తాం**

**మంత్రి కొండపల్లి శ్రీనివాస్** బంగ్లాదేశ్‌లో చిక్కుకున్న జిల్లాకు చెందిన మత్స్యకారులను క్షేమంగా ఇంటికి తీసుకొస్తాం. ఇప్పటికే ఇందుకు సంబంధించి ఇండియన్ ఎంబసీ బంగ్లాదేశ్ ఎంబసీతో చర్చలు జరుపుతున్నారు. విదేవీ పర్యనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు విదేశాంగ మంత్రితో చర్చలు జరుపుతున్నారు. జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. మత్స్యకార కుటుంబాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

**కుటుంబాలకు పరామర్శ** తిప్పలవలస, కొంచ్రాజుపాలెం గ్రామాలకు చెందిన మత్స్యకారుల కుటుంబాలు విశాఖలో నివాసం ఉండడంతో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే నాగమాధవి గురువారం వారిని కలిసి ధైర్యం చెప్పారు. బంగ్లాదేశ్ నుంచి మత్స్యకారులను స్వదేశానికి తీసుకురావడానికి ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోందన్నారు. ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని చెప్పారు. ఆర్డీవో దాట్ల కీర్తి, తహసీల్దారు ఎన్‌వీ రమణ కూడా మత్స్యకార కుటుంబాలను పరామర్శించారు. మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు కూడా మత్స్యకార కుటుంబాలతో మాట్లాడి ఓదార్చారు.

**బంగ్లాదేశ్ జైల్లో..** మత్స్యకారులు 8 మంది బంగ్లాదేశ్‌లోని మందాల పోలీస్ స్టేషన్‌లో క్షేమంగా ఉన్నట్లు కుటుంబీకులకు గురువారం సమాచారం అందింది. ఈ మేరకు బందీల్లో ఒకరైన మరుపల్లి చిన్నప్పన్న(డ్రైవర్) విశాఖలో ఉంటున్న బోటు వాచ్ మేన్ మారుపల్లి కిరణ్‌కు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పెట్టాడు. అంతలోనే డిలీట్ చేసినట్లు సమాచారం. ఈ విషయాన్ని కొంచ్రాజుపాలెంకు చెందిన మత్స్యకార నాయకుడు సూరాడ చిన్నారావు ధ్రువీకరించారు.

**భర్తను చూడాలని ఉంది** బంగ్లాదేశ్ కోస్టుగార్డు అదుపులో ఉన్న వారిలో వివాహమై ఏడాది అయిన కొంచ్రాజుపాలెంకు చెందిన సూరాడ అప్పలకొండ ఉన్నారు. ఈయన భార్య సూరాడ అనిత ప్రస్తుతం ఏడు నెలల గర్భిణి. భర్త చూడాలని ఉందని, త్వరగా ఇంటికి తీసుకురావాలని అధికారులు, నేతలను కోరింది.

**మత్స్యకారులను రప్పించేందుకు చర్యలు**

**కలెక్టర్ రామసుందర్ రెడ్డి**

బంగ్లాదేశ్ నేవీకి చిక్కిన జిల్లాకు చెందిన ఎనిమిది మంది మత్స్యకారులను స్వదేశానికి క్షేమంగా రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుటోందని కలెక్టర్ రామసుందర్‌రెడ్డి తెలిపారు. మత్స్యకారుల పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని, కేంద్ర విదేశాంగ మంత్రిత్వశాఖతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తోందని చెప్పారు. బంగ్లాదేశ్‌లో మత్స్యకారులపై చార్జిషీటు దాఖలైందని, అయితే ఢాకాలోని భారత హైకమిషనర్ ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయబ ృందం వారిని రక్షించేందుకు అవసరమైన న్యాయ సహాయాన్ని అందిస్తోందని వివరించారు.

# ఏపీ ఆరోగ్య విద్యలో కొత్త శకం..

టాస్మానియా యూనివర్సిటీని సందర్శించిన మంత్రి లోకేశ్ కు, యూనివర్సిటీ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ (అకడమిక్) ప్రొఫెసర్ నటాలీ బ్రౌన్, ఫార్మసీ విభాగ అధిపతి ప్రొఫెసర్ గ్లెన్ జాకబ్సన్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మసీ, పారామెడికల్ కోర్సుల పాఠ్య ప్రణాళికలను ప్రపంచస్థాయికి అనుగుణంగా అభివ ృద్ధి చేసేందుకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా ఆస్ట్రేలియాలో అమలు చేస్తున్న కఠినమైన అక్రిడిటేషన్ వ్యవస్థల తరహాలో ఏపీలో కూడా కరికులం రూపకల్పన చేయాలని విజ్ఞప్తి చేశారు. శిక్షణలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), టెలిమెడిసిన్ వంటి ఆధునిక డిజిటల్ హెల్త్ టూల్స్‌ను అనుసంధానించాలని సూచించారు. ఏపీలోని వైద్య కళాశాలలు, స్కిల్ యూనివర్సిటీకి టాస్మానియా వర్సిటీకి ఉన్న ఫార్మా, హెల్త్‌కేర్ నెట్‌వర్క్‌ను పరిచయం చేసి, పరిశ్రమలతో భాగస్వామ్యాలు కుదిరేలా చూడాలని కోరారు. అంతేకాకుండా, ఏపీలోని గిరిజన ప్రాంతాలు, టాస్మానియాలోని మారుమూల కమ్యూనిటీలను ద ృష్టిలో ఉంచుకుని గ్రామీణ ఆరోగ్య సంరక్షణ, స్వఛమైన తాగునీటి సరఫరా వంటి అంశాలపై ఉమ్మడి పరిశోధనలు చేపట్టాలని లోకేశ్ ప్రతిపాదించారు. ఏపీలోని నర్సింగ్, ఫార్మసీ విద్యార్థులు, అధ్యాపకుల కోసం స్టూడెంట్, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఆస్ట్రేలియాలోని ఉద్యోగ అర్హతలకు అనుగుణంగా ఏపీ విద్యార్థులకు ప్రత్యేక స్కిల్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు అందించాలని, తద్వారా వారి ప్లేస్‌మెంట్ అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు. ఈ ప్రతిపాదనలపై ప్రొఫెసర్ నటాలీ బ్రౌన్ సానుకూలంగా స్పందించారు. ప్రపంచంలోని టాప్ 2 శాతం యూనివర్సిటీలలో తమది ఒకటని, ఇప్పటికే తమ వర్సిటీలో 1,500 మందికి పైగా భారతీయ విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. ఐఐటీలతో కలిసి రెన్యువబుల్ ఎనర్జీ వంటి ప్రాజెక్టులపై పనిచేస్తున్నామని, కేరళ వంటి రాష్ట్రాలతో నర్సింగ్ విద్యకు సంబంధించి ఒప్పందాలు ఉన్నాయని గుర్తుచేశారు. లోకేశ్ ప్రతిపాదనలను పరిశీలించి, ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.

**విశాఖలో గ్లోబల్ సెంటర్‌కు బుపాకు ఆహ్వానం**

పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్, బ్రిటీష్ బహుళజాతి ఆరోగ్య సంరక్షణ, బీమా సంస్థ అయిన బుపా ఆసియా పసిఫిక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీఓఓ) బిజల్ సెజ్ పాల్‌తో కూడా సమావేశమయ్యారు. ఐటీ, డేటా సెంటర్ రంగాల్లో వేగంగా అభివ ృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో బుపా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని లోకేశ్ కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ ఆరోగ్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని ఆహ్వానించారు. దీనిపై స్పందించిన బిజల్ సెజ్ పాల్, తమ సంస్థ 190 దేశాల్లో 38 మిలియన్ల వినియోగదారులతో పనిచేస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను తమ ఉన్నతస్థాయి బ ృందంతో చర్చించి సానుకూల నిర?యం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# అవినీతి ఆటంబాంబ్

గవర్నరుపేట సర్కిల్‌లోని సబార్డినేట్ కొండపల్లి శ్రీనివాసరావు ట్రాన్స్‌పోర్టు వ్యాపారి నుంచి డబ్బు వసూలు చేసి ఏసీబీకి చిక్కి కొద్దిరోజులు కూడా గడవకుండానే అధికారులు, సిబ్బంది ఎలాంటి జంకుబెంకు లేకుండా వసూళ్లకు ద్వారాలను తెరిచారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని అమలు చేయడం ప్రారంభించాక వాణిజ్య పన్నుల శాఖలో అధికారులు, సిబ్బంది ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండాపోయింది. ఈ విషయాన్ని వ్యాపారులు, హోల్‌సేల్ డీలర్లే బహిరంగంగా చెబుతున్నారు. వాణిజ్యపన్నుల శాఖ మూడో డివిజన్‌లో ఇద్దరు అధికారులు, ఇద్దరు సిబ్బంది కలిసి దీపావళి టపాసులు విక్రయించే హోల్‌సేల్ డీలర్ల నుంచి ఏకంగా రూ.25 లక్షలు వసూలు చేశారు. ఈ విషయం ఆ శాఖలో చర్చకు దారితీసింది.

**రూ.కోట్ల సరుకును దాచేసి..** వాణిజ్యపన్నుల శాఖ మూడో డివిజన్‌లో మొత్తం ఐదు సర్కిళ్లు ఉన్నాయి. ఈ కార్యాలయం అయోధ్యనగర్‌లోని లోటస్‌లో ఉంది. గుడివాడ, మచిలీపట్నం, పెనమలూరు, రామవరప్పాడు, పటమట సర్కిళ్లు ఈ మూడో డివిజన్‌లో పరిధిలో ఉంటాయి. ఇందులో గుడివాడ సర్కిల్ ఈ డివిజన్‌కు గుండెకాయ వంటిది. హోల్‌సేల్ వ్యాపారులు, డీలర్లు ఎక్కువగా ఉండేది ఈ సర్కిల్‌లోనే. తర్వాత పెనమలూరు సర్కిల్‌లోని గన్నవరంలో ఈ డీలర్లు ఉంటారు. మచిలీపట్నం సర్కిల్‌లో మినీ హోల్‌సేల్ డీలర్లు ఉంటారు. దీపావళికి శివకాశి, తమిళనాడు నుంచి దీపావళి సరుకును ఈ డీలర్లు రప్పిస్తుంటారు. ఇది ఏటా జరిగే ప్రక్రియ. ఈ ఏడాది గుడివాడలో ఇద్దరు ప్రముఖ డీలర్లు రూ.కోట్ల సరుకును దిగుమతి చేసుకున్నారు. దీనికి ఎలాంటి వేబిల్లులు, ప్రభుత్వానికి పన్నులు చెల్లించలేదు. ఈ ఇద్దరు డీలర్లు రూ.కోటి సరుకే తమ వద్ద ఉన్నట్టు చూపించారు. వాస్తవానికి వారి వద్ద రూ.10 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకు విలువచేసే సరుకు ఉంది. దీన్ని వారు ఉమ్మడి జిల్లాతో పాటు పొరుగు జిల్లాలోని వ్యాపారులకు సరఫరా చేశారు. ఎలాంటి బిల్లులు లేకుండా అంత మొత్తంలో సరుకును దిగుమతి చేసుకున్న ఈ డీలర్లతో పాటు మినీ హోల్‌సేల్ డీలర్ల గోదాములు, షాపుల్లో తనిఖీలు చేయకుండా భారీ మొత్తంలో ముడుపులు అందుకున్నారు.

**ఆ నలుగురు కనుసన్నల్లో..** గుడివాడలోని ఇద్దరు ప్రముఖ హోల్‌సేల్ డీలర్లతో పాటు మినీ హోల్‌సేల్ వ్యాపారుల నుంచి రూ.20 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు వసూలు చేశారు. డివిజన్‌లో పనిచేసే ఇద్దరు అధికారులు, ఇద్దరు సీనియర్ అసిస్టెంట్ల కనుసన్నల్లో ఈ దీపావళి డీల్ నడిచినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాణిజ్యపన్నుల శాఖలోని ఉద్యోగవర్గాలు దీన్ని ధ్రువీకరిస్తున్నాయి. వ్యాపారులకు, అధికారులకు మధ్య ఒక ఎస్టీపీ (సేల్స్‌ట్యాక్స్ ప్రాక్టీషనర్) అనుసంధానకర్తగా వ్యవహరించాడు.

# బాధ్యత లేకుండా ప్రవర్తిస్తారా

ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. ఓవైపు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు తాను విదేశాల్లో పర్యటిస్తుంటే.. కొందరు నేతలు బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్నారని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పార్టీలో అయినా, ప్రభుత్వంలో అయినా.. సానుకూలతను దెబ్బతీసేలా, క్రమశిక్షణ ఉల్లంఘించేలా వ్యవహరించేవారిని ఇక ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. క్రమశిక్షణరాహిత్యంతో మీడియాలో.. సోషల్ మీడియాలో రచ్చకు దిగడంపై అసహనం వ్యక్తం చేశారు. దుబాయ్ నుంచి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో ఆయన ఫోన్లో మాట్లాడారు. జరుగుతున్న పరిణామాలపై అసంత ృప్తి వ్యక్తం చేశారు. సీనియర్ నేతలు బహిరంగంగా విమర్శలు చేసుకోవడం, వివాదాలు స ృష్టించేలా వ్యాఖ్యలు చేయడం ఏమిటని ఆగ్రహించారు. పల్లా స్పందిస్తూ.. వివాదానికి కారణమైన ఇద్దరు నేతలనూ పిలిపించి మాట్లాడతానని చెప్పారు. పార్టీ గీత దాటిన నేతలతో మాట్లాడాల్సిన అవసరం లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. తాను యూఏఈ నుంచి వచ్చాక దీనిపై ద ృష్టిసారిస్తానని, అప్పటి వరకు ఎవరినీ పిలిపించి మాట్లాడాల్సిన అవసరం లేదన్నారు. ఏమైనా ఇబ్బందులుంటే పార్టీ అంతర్గత వేదికపై చర్చించుకోవాలని.. ఇలా బహిరంగ విమర్శలు చేసుకోవడం క్రమశిక్షణను ఉల్లంఘించడమేనని, బాధ్యతారహిత వ్యాఖ్యలతో అనవసరమైన చర్చకు తావిచ్చేలా వ్యవహరించడం సమంజసం కాదని, కఠినంగా డీల్ చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. సీఎం ఆగ్రహం నేపథ్యంలో జిల్లా నేతలతో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశాన్ని పల్లా రద్దు చేశారు.

## నవంబర్1వ తేదీ నుంచి డి.డి.ఓ. కార్యాలయాలు ప్రారంభం

ఉప ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. క్లస్టర్ విధానం రద్దు చేసి 13,351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర యూనిట్లు చేయడం ద్వారా గ్రామీణులకు మెరుగైన సేవలు అందించే వెసులుబాటు తీసుకువచ్చామని ఉప ముఖ్యమంత్రి చెప్పారు.

# సునీత విజయం ఖాయం

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో మాగంటి సునీత గెలుపును ప్రజలు ఇప్పటికే ఖాయంచేశారని బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అన్నారు. భారీ మెజార్టీ దక్కించుకునేందుకు పార్టీ నేతలు క ృషి చేయాలని పిలుపునిచ్చారు. గురువారం ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో ఆయన జూబ్లీహిల్స్ అభ్యర్థి మాగంటి సునీత, కేటీఆర్, హరీశ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీశ్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, మహమూద్ అలీ, శ్రీనివాస్‌సగౌడ్, లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఇతర ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు క్షేత్రస్థాయిలో అనుకూల పరిస్థితులు, ఇతర అంశాలతో రూపొందించిన నివేదికలు పార్టీ ఇన్‌చార్జ్‌లు కేసీఆర్‌కు అందజేశారు. ప్రచారం కొనసాగుతున్న తీరును కేసీఆర్ సమీక్షించారు. విజయం కోసం అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ శ్రేణులు జూబ్లిహిల్స్ ప్రజలతో మమేకం కావాలని, కాంగ్రెస్ దుష్టపాలనపై ఓటర్లకు అవగాహన కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేసిందని, దాని దోపిడీ పాలనతో రాష్ట్రం గుల్ల అయిందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన అదుతే కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. రౌడీ షీటర్ కుటుంబానికి చెందిన వ్యక్తిని కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబెట్టి, నగర ప్రజల విజ్ఞతకు కఠిన పరీక్ష పెట్టిందన్నారు. ఓటర్లు అతన్ని చిత్తుగా ఓడించి, జూబ్లీహిల్స్ గౌరవాన్ని హైదరాబాద్‌లో శాంతి భద్రతలను కాపాడుకుంటారని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో దిగజారిన అభివ ృద్ధి, ఆర్థిక దుస్థితిని ఇంటింటికి తిరిగి వివరించాలన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అమలు చేసిన అభివ ృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పాలనలో ఎందుకు మాయమయ్యాయి? అనే అంశంపై ప్రజలతో చర్చ జరపాలని మాజీ ముఖ్యమంత్రి సూచించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో బీఆర్ఎస్సకు ఢోకాలేదని, హైదరాబాద్‌ను ప్రపంచపటంలో నిలబెట్టిన బీఆర్ఎస్ వైపే ప్రజలు ఉన్నారని చెప్పారు. కేసీఆర్ కిట్‌లు, గొర్రెల పంపిణీ, చేపపిల్లల పంపిణీ, మిషన్ భగీరథ నీళ్లు ఎందుకు ఆపారో కాంగ్రెస్ అభ్యర్థిని, నాయకులను నిలదీయాలని జూబ్లీహిల్స్ ఓటర్లకు పిలుపునిచ్చారు. హైడ్రా పేరుతో గుడిసెల మీదకు బుల్డోజర్లు పంపుతున్న కాంగ్రెస్ నేతలను గల్లా పట్టి నిలదీయండి అన్నారు. తాను కరోనా, పెద్ద నోట్ల రద్దు లాంటి సంక్షోభాల్లో తట్టుకొని, రాష్ట్రాన్ని ముందుకు నడిపించానని గుర్తు చేసుకున్నారు. అలాంటి రాష్ట్రాన్ని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థికంగా అతలాకుతలం చేస్తోందని వ్యాఖ్యానించారు. వాళ్లకు ఉన్న ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ మాత్రమేనని, రాష్ట్ర ప్రజలు పూర్తి స్పష్టతతో ఉన్నారని అన్నారు. తెలంగాణలో పల్లెల్లోనే కాకుండా హైదరాబాద్ లాంటి నగరాల్లో కూడా జనం చేతుల్లో పైసల్లేక అల్లాడిపోతున్నారని చెప్పారు. కారోబార్ లేక రాష్ట్రంలోని అన్ని వర్గాలు అల్లాడిపోతున్నాయని తనను కలిసిన ఒక పెద్దమనిషి చెప్పారన్నారు. పదేళ్లు పస్తులుండి పైసా పైసా కూడబెడితే కాంగ్రెస్ వచ్చి రెండేళ్లలో ఖతం జేసిందని ఆరోపించారు. ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటేసేందుకు సిద్ధంగా ఉన్నారని, చివరిదాకా నిలబడటమే పార్టీ నేతలు చేయాల్సిన పని అని చెప్పారు. నామినేషన్ల రోజే కత్తులు తిప్పారంటే రేపు గెలిస్తే పరిస్థితి దారుణంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. మాగంటి గోపీనాథ్ నియోజకవర్గ ప్రజల హ ృదయాలు గెలిచిన నేత అని, ఆ అభిమానాన్ని బీఆర్ఎస్ కాపాడుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లు, క్లస్టర్ల ఇన్‌చార్జులు దాదాపు 400 మంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రూ లక్ష కోట్ల పెట్టుబడులే లక్ష్యం

లైఫ్ సైన్సెస్ రంగంలో 2030 నాటికి లక్ష కోట్ల పెట్టుబడుల్నిరాష్ట్రానికి తీసుకొచ్చి.. 5 లక్షల మందికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నట్లు ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ఆయన, గురువారం లైఫ్ సైన్సెస్ అత్యున్నత నిరా?యక సంస్థ 'ఆస్ బయోటెక్'.. మెల్‌బోర్న్‌లో.... నిర్వహిస్తున్న 'ఆస్ బయోటెక్ ఇంటర్నేషనల్ కానారేన్స్ 2025'లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లైఫ్ సైన్సెన్, ఉన్నతవిద్య, పరిశోధన రంగాల్లో పెట్టుబడుల కోసం రాష్ట్రంలో ఉన్న అనుకూలతలను ఆయన వివరించారు. జీనోమ్ వ్యాలీ, మెడికల్ డివైసెస్ పార్క్, బీ హబ్, ఫ్యూచర్ సిటీ, అనుమతుల కోసం సింగిల్ విండో సిస్టమ్ వంటి ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు రాష్ట్రంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 20 నెలల కాలంలో రాష్ట్రానికి రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా, ఇందులో లైఫ్ సైన్సెస్ రంగం వాటా రూ.63 వేల కోట్లు అని శ్రీధర్‌బాబు చెప్పారు. రాష్ట్రంలో లైఫ్ సైన్సెస్ రంగం ఆర్థిక వ్యవస్థ విలువను 2030 నాటికి 250 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందుకోసం త్వరలోనే "కాంప్రహెన్సివ్ లైఫ్ సైన్సెస్ పాలసీ"ని అందుబాటులోకి తెస్తామన్నారు. రాష్ట్రం భౌగోళికంగా 11, జనాభాలో 12వ స్థానాల్లో ఉన్నప్పటికీ, జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతం కంటే ఎక్కువగా ఉందని మంత్రి తెలిపారు. 2024-25లో రాష్ట్ర జీఎసడీపీ రేటు జాతీయ సగటు కన్నా ఎక్కువగా ఉందన్నారు. రాబోయే ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న బయో ఏషియా సదస్సుకు హాజరు కావాలని ఈ సందర్భంగా దిగ్గజ లైఫ్ సైన్సెస్ పరిశ్రమలను మంత్రి ఆహ్వానించారు. ప్రముఖ కన్సల్టింగ్ సంస్థ సీబీఆర్ఈ రూపొందించిన 'గ్లోబల్ లైఫ్ సైన్సెస్ అట్లాస్ 2025'లో ప్రపంచంలోని అత్యుత్తమ లైఫ్ సైన్సెస్ క్లస్టర్ల జాబితాలో భారత్ నుంచి చోటు దక్కించుకున్న ఏక్మైక నగరం హైదరాబాద్ మాత్రమే అని అన్నారు. లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్, సెంటర్ ఫర్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్ వంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థల భాగస్వామ్యం.. రాబోయే "బయో-డిజిటల్" యుగానికి కావాల్సిన 'రెడీ టూ వర్క్ ఫోర్స్' తయారీకి దోహదపడుతుందని మంత్రి అన్నారు.

# నెత్తురోడిన రోడ్లు

ఒకేరోజు నాలుగు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో 8 మంది దుర్మరణంపాలయ్యారు. మ ృతుల్లో ముగ్గురు చిన్నారులున్నారు. ఆ పిల్లల్లో ఇద్దరు అన్నదమ్ముల పిల్లలు కావడం మరో విషాదం. చేవెళ్ల పరిధిలోని మల్కాపూర్ గేట్ వద్ద గురువారం అర్ధరాత్రి దాటాక ఓ వాహనం ఢీకొని ఇద్దరు మ ృతిచెందారు. వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం పగడియాల్‌కు చెందిన వడ్ల రవి కుమార్ చారి (27), సయ్యద్ సల్మాన్ (27) స్నేహితులు. పరిగిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పెద్దమ్మను పరామర్శించేందుకు సల్మాన్‌ను వెంటబెట్టుకొని రవి గురువారం స్కూటీపై బయలుదేరాడు. తిరుగు ప్రయాణంలో అర్ధరాత్రి వీరు ప్రయాణిస్తున్న స్కూటీని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఇద్దరూ మ ృతిచెందారు. సిరిసిల్ల జిల్లా చందుర్తి తిమ్మాపూర్‌కు చెందిన పిట్టల నీరజ.. తన ఇద్దరు కూతుళ్లను వెంటబెట్టుకొని ఇటీవల కోనరావుపేట మండలం నిమ్మపల్లిలోని పుట్టింటికి వెళ్లింది. గురువారం తిరిగివస్తూ సిరిసిల్లలో తెలిసిన వ్యక్తి ముప్పారపు అజేరియా (37) కనిపించడం, బైక్‌పై తమ ఊరికే వెళుతండటంతో పెద్ద కూతురు సాన్విత (8)ను అతడి బైక్ ఎక్కించింది. చిన్న కూతురితో కలిసి తాను ఆటో ఎక్కింది. అయితే అజేరియా, సాన్విత ప్రయాణిస్తున్న బైక్.. సిరిసిల్ల బైపాస్‌రోడ్డు కన్వెన్షన్ వద్ద యూటర్న్ తీసుకుంటుండగా కారు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో అజేరియా, సాన్విక మ ృతిచెందారు.

# పదవ తరగతి ఉర్దూ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ విడుదల





## -నంద్యాలలో ఆవిష్కరించిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్

## -మైనారిటీల విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు - మంత్రి ఫరూక్

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 23 . (నంది పత్రిక ):**రాష్ట్రవ్యాప్తంగా ఉర్దూ మీడియం లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మైనారిటీ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో స్టడీ మెటీరియల్ ను విడుదల చేశారు. సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సి ఈ డి ఎం ) ఆంధ్రప్రదేశ్ శాఖ రూపొందించిన ఉర్దూ మీడియం పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను రాష్ట్ర న్యాయ మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం నంద్యాలలో ఆవిష్కరించారు. సిఈడిఎం సంచాలకుడు (ఎఫ్ఏసి), రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వీసీ,ఎండి యాకుబ్ భాష అధ్యక్షతన స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మైనారిటీ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ, పదవ తరగతి పాస్ అయితే జీవితం కూడా సగం పాస్ అయినట్లేనని అందువలన ప్రతి ఒక్క విద్యార్థి పదవ తరగతి పాస్ కావాలనే సంకల్పంతో నిషా?తులచే స్టడీ మెటీరియల్ రూపొందించడం జరిగిందని అన్నారు. మైనారిటీలకు ఉన్నత విద్యతో పాటు, యు పి ఎస్ సి, ఏపీపీఎస్సీ, టెట్, నీట్,డీఎస్సీ లాంటి ఉద్యోగ పోటీ పరీక్షలకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ తో కూడిన చర్యలను అమలు చేస్తున్నదని అన్నారు. మైనారిటీ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా సిఈడిఎం కేంద్రాల ద్వారా మైనారిటీ విద్యార్థులకు ఉచిత విద్య,ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఉర్దూ విద్యార్థుల కోసం రూపొందించిన స్టడీ మెటీరియల్ ను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఉన్న ఉర్దూ పదవ తరగతి విద్యార్థులకు సిఈడియం ద్వారా పంపుతున్నట్లు, అందుకు తగిన ఏర్పాట్లను వేగవంతం చేయాలని సంచాలకుడు యాకూబ్ భాషను మంత్రి ఫరూక్ ఆదేశించారు. రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా బడ్జెట్లో అధిక ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు, మౌలిక వసతులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా మైనారిటీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి ఫరూక్ ఆకాంక్షించారు. సిఈడిఎం సంచాలకుడు యాకుబ్ భాష మాట్లాడుతూ మైనారిటీ మంత్రి ఫరూక్ ప్రత్యేక చొరవతో పబ్లిక్ పరీక్షలకు ఆరు నెలల ముందుగానే ఉర్దూ స్టడీ మెటీరియల్ ను రూపొందించడం జరిగిందని, నవంబర్ 5వ తేదీ లోపు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఉన్న ఉర్దూ పదవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేస్తామన్నారు.అనంతరం నంద్యాల అసెంబ్లీ పరిధిలో ఉర్దూ మీడియం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను మంత్రి ఫరూక్ చేతుల మీదుగా సిఈడిఎం అధికారులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి, జిల్లా ఉర్దూ పాఠశాలల తనిఖీ అధికారి అస్మద్దీన్, పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రథమనందీశ్వర స్వామి దేవస్థానం నందు అన్న ప్రసాద వితరణ నూతన కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి ఫరూక్





**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 23 . (నంది పత్రిక ):**నంద్యాల పట్టణంలో కార్తీక మాసం ప్రారంభాన్ని పురస్కరించుకుని శ్రీ కేదారేశ్వరి సమేత శ్రీ ప్రథమ నందిశ్వరు స్వామి దేవస్థానం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ శుభ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్.ఎండి. ఫరూక్ హాజరై కార్యక్రమాలను ప్రారంభించారు.కార్తీక మాసం శివారాధనకు అత్యంత పవిత్రమైన మాసం కావడంతో, ఉదయం నుండే ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్తీక మాసంలో భక్తులు నియమ నిష్టలతో శివుడిని ఆరాధించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని ఆకాంక్షించారు.మంత్రి ఎన్ఎండి ఫరూక్ చేతుల మీదుగా అభివృద్ధి పనుల ప్రారంభంలి ఆలయ అభివృద్ధి మరియు భక్తుల సౌకర్యార్థం చేపట్టిన పలు కార్యక్రమాలను ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు.అన్నప్రసాద వితరణ కేంద్రం ప్రారంభంలి : కార్తీక మాసం నెల రోజుల పాటు నిరాటంకంగా నిర్వహించే అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని మంత్రి ఎన్ఎండి ఫరూక్ లాంఛనంగా ప్రారంభించారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 12:30 నుండి 2:00 గంటల వరకు భక్తులకు అన్నప్రసాదం అందించనున్నట్లు ఆలయ కమిటీ తెలియజేసింది.వాటర్ ట్యాంక్ మరియు తాగునీటి సౌకర్యంలి : భక్తుల తాగునీటి అవసరాల కోసం నిర్మించిన నూతన వాటర్ ట్యాంక్ మరియు తాగునీటి సరఫరా వ్యవస్థను ఆయన ప్రారంభించారు.వసతి గృహాల ప్రారంభంలి : దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు ఆలయ ప్రాంగణంలో బస చేయడానికి వీలుగా నిర్మించనున్న 5 వసతి గృహాలను మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మత సామరస్యాన్ని, భక్తి భావాన్ని పెంపొందించడంలో దేవస్థానాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ముఖ్యంగా వసతి గృహాల నిర్మాణానికి, నిరంతర అన్నదాన కార్యక్రమానికి భక్తులు మరియు దాతలు ముందుకు వచ్చి తమవంతు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, చలం బాబు , పూజారి ప్రవీణ్, అన్నదాన సమితిసభ్యులు కృషా?రెడ్డి, యుగంధర్ రెడ్డి, నాగరాజు, శివారెడ్డి, రామకృషా?రెడ్డి, రామశివాడ్డి , శ్రీనివాస్ రెడ్డి, శైలు, ఆచారి, మద్దిలేటి, నాగరాజు, రమణ, నర్సింహులు, సుధాకర్, లక్ష్మీనారాయణ రెడ్డి, నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, కొమ్ము హరి, చింతకుంట్ల విశ్వం మరియు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మరియు పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## చిన్నారులకు ఆధార్ నమోదు

## చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కార్యక్రమం

**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 23 (నంది పత్రిక):** మండల కేంద్రం రుద్రవరంలోని చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ఆధార్ నమోదు మరియు అప్‌డేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు, ఎంపీడీవో భాగ్యలక్ష్మి, ఎంఈవో 2 లక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పాఠశాల కరస్పాండెంట్ బావి కాడి జబ్బర్ మరియు ప్రధానోపాధ్యాయుడు మేడా ప్రసాద్ తెలిపారు. ఈనెల 23, 24, 25వ తేదీలలో చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థుల ఆధార్ ఎం బి యు ఆధార అప్డేషన్ కొరకు ఈ క్యాంపు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఆధార్ అప్డేట్ చేసుకోని విద్యార్థుల కొరకు ఈ క్యాంపు ఏర్పాటు చేయబడిందని, విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో భాగ్యలక్ష్మి కోరారు. అలాగే, ఎంఈవో లక్ష్మి మాట్లాడుతూ, ఐదు సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి ఆధార్ అప్డేట్ చేసుకోవడం తప్పనిసరి అని, ప్రభుత్వ ఆదేశాల మేరకు చైతన్య పాఠశాలలో ఈ క్యాంపును ఏర్పాటు చేశామని, ప్రతి ఒక్క విద్యార్థి ఆధార్ అప్డేట్ చేసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులకు తెలియజేశారు. అనంతరం, వారు పాఠశాల పరిసరాలను మరియు విద్యార్థుల ప్రగతిని పరిశీలించి, విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే విషయాలను అర్థం చేసుకుని బాగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పి జి ఆర్ఎస్ ఫిర్యాదులను జిల్లా అధికారులు త్వరగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 23, నంది పత్రిక** పిజిఆర్ఎస్ ఫిర్యాదులను నిరీ?త గడువులోపుగా జిల్లా అధికారుల స్వీయ పర్యవేక్షణలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై వివిధ శాఖల జిల్లా అధికారంతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏప్రిల్ 2025 నుండి 10,884 పి జి ఆర్ ఎస్ విజ్ఞాపనలను పరిష్కరించడం జరిగిందన్నారు. పి జి ఆర్ ఎస్ ఫిర్యాదులను సక్రమంగా పరిష్కరించినది, లేనిది లోపాలను గుర్తించడానికి నియమించిన థ్రీ ఆడిట్ కమిటీ సభ్యులు 8,515 విజ్ఞాపనలకు సంబంధించి థ్రీ ఆడిట్ కమిటీ తనిఖీ నిర్వహించగా 6,429 కేసులు పరిష్కారం సక్రమంగా ఉందని 76% మంది ఫిర్యాదుదారులు సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగిందన్నారు. 2,185 ఫిర్యాదులకు సంబంధించి వివిధ కారణాలను తెలుపుతూ సక్రమంగా పరిష్కరించలేదని ఫిర్యాదారుల అభిప్రాయాన్ని థ్రీ ఆడిట్ కమిటీకి వెలిబుచ్చడం జరిగింది. వీటిలో ప్రధానంగా సరైన ఎండార్స్మెంట్ ఇవ్వలేదని, ఫోటో సరిగ్గా కనిపించడం లేదని, క్రింది స్థాయి అధికారులకు అప్పగించడం ద్వారా సరిగ్గా పరిష్కారం కాలేదని, సంబంధిత అధికారులు ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడలేదని, తదితర అంశాలపై ఫిర్యాదారులు థ్రీ ఆడిట్ కమిటీ తనిఖీల్లో అభ్యంతరాలను వ్యక్తం చేయడం జరిగిందన్నారు. జిల్లా అధికారులు వీటిని పునః పరిశీలన చేసి లోపాలను సరిదిద్దాలని ఆదేశించారు. నిరీ?త గడువులోపుగా ఎట్టి పరిస్థితుల్లో ఫిర్యాదులను నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గూగుల్ మీట్ లో పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారి వై.దోసిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనం తనిఖీ - మంత్రి ఎన్ఎండి ఫరూక్







**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 23 . (నంది పత్రిక ):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ నంద్యాల స్థానిక పెద్ద మున్సిపల్ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు.అధికారులతో కలిసి ఆయన భోజన నిర్వహణ తీరుపై ఆరా తీశారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం పకడ్బందీగా అమలు అవుతోందని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామని తెలిపారు. మధ్యాహ్న భోజనం విషయంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడినా, నాణ్యతలో లోపాలు ఉన్నా సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం మంత్రివర్యులు ఫరూక్ స్వయంగా విద్యార్థినీ విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేసి, ఆహారం నాణ్యత, రుచిని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని, పరిశుభ్రత విషయంలో రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల డీఈవో జనార్ధన్ రెడ్డి , మున్సిపల్ హై స్కూల్ హెడ్ మాస్టర్, ఉర్దూ డిఐ, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరులో ఈనెల 28నుండి ధార్మిక కార్యక్రమాలు





**ఆలూరు. అక్టోబర్ 23 . (నంది పత్రిక ):**తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కార్తిక మాసం సందర్భంగా ఈ నెల 28వ తేదీ మంగళవారం నుండి 31వ తేదీ శుక్రవారం వరకు ఆలూరు పట్టణములో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా మందిరము నందు ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు శ్రీమాన్ కీర్తిరాజదాస్ స్వామి గారిచే ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు శుక్రవారం ఉదయం 10 గంటలకు గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివానుగ్రహానికి పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక షిరిడీ సాయిబాబా సేవా భక్తబృందం ఆవిష్కరించారు.

## సి.పి.ఆర్ కార్డియో పుల్మోనరీ పై అవగాహన సదస్సు

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 23 . (నంది పత్రిక ):**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నంద్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సి.పి.ఆర్ కార్డియో పుల్మోనరీ రేసుస్సీఐటేషన్ శిక్షణ కార్యక్రమం గవర్నమెంట్ పి.ఎస్.కె కె.వి.ఎస్.కె ఆర్ట్స్ కాలేజ్, నంద్యాల లో విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం డా. గగన్ మరియు డా. అరుణ కుమారి సహకారంతో, వసుందరా మేడం మార్గదర్శకత్వంలో జరిగింది.



# రజక వృత్తిని పౌర సేవగా గుర్తించాలి



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 23 . (నంది పత్రిక ):జీవో నెంబర్ 27 ప్రకారం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ధోబి పోస్టు భర్తీ చేసి రజక యువతీ యువకులకు ఉపాధి కల్పించాలి. మన్నూరు భాస్కరయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం"" ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అక్టోబర్ 23 ఉదయం 11 గంటలకు టీ నరసింహ భవన్ ఎన్జీవో కాలనీ నంద్యాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదాల సంఘం ప్రథమ మహాసభ జరిగింది.ఈ మహాసభలో మన్నూరు భాస్కరయ్య మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తయిన నేటికీ చేతివృత్తిదారులు ఉన్న వృత్తులు కోల్పోయి ఉపాధి కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడిందని అలాగే సేవా వృత్తిగా ఉన్న రజక వృత్తిదారుల పట్ల సమాజంలో చిన్న చూపు ఉందని రజక వృత్తిదారుల పట్ల కుల వ్యవస్థ. సామాజిక దాడులు నేటికీ కొనసాగుతుందని వీటిని అరికట్టేందుకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ లాగా సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని. రజక వృత్తిని పౌర సేవగా గుర్తించి వృత్తి చేసేందుకు ధోబి గాట్స్ వర్క్ సెట్స్ అధునాతనమైన మధునాతనమైన పరికరాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని అలాగే జీవో నెంబర్ 27 ప్రకారం రజక కుటుంబాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న దోబీ పోస్టులు భర్తీ చేసి ఉపాధి కల్పించాలని ఇస్త్రీ చేస్తున్న వృత్తిదారులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అపార్ట్మెంట్ ఖమ్మం వాచ్మెన్ ఇస్త్రీదారులకు కనీస వేతన చట్టం అమలు జరపాలని ఆయన ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రజక కార్పొరేషన్ కి కనీసం రెండు వేల కోట్ల రూపాయలు బీసీ బడ్జెట్ నుంచి విడుదల చేసి 90 శాతం సబ్సిడీతో రజక వృత్తి కుటుంబాల అందరికీ ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయలు రుణాలు ఇవ్వాలని,ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, రాష్ట్ర అధ్యక్షులు %ఎ% గురు శేఖర్ మాట్లాడుతూ 50 సంవత్సరాలకే పెన్షన్లు ఇవ్వాలని నగర పట్టణ ప్రాంతాల్లో ఇల్లు లేని రజక వృత్తిదారులకు స్థలాలిచ్చి గట్టి ఇల్లు కట్టి వారిని అలాగే పట్టణ ప్రాంతాల్లో మోడ్రన్ ధోబీ గార్డ్ ఏర్పాటు చేసి రజక వృత్తిదారులు ఆదుకోవాలని ఆయన అన్నారు.ఈ మహాసభలో జిల్లా కన్వీనర్ సంద వారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో రజకు వృత్తిదారుల ప్రథమ మహాసభ జరుపుకుంటున్నామని రానున్న రోజుల్లో రజకుల సమస్యల పరిష్కారం కొరకు ఏర్పడిపోయే నూతన కమిటీ పనిచేస్తుందని ఆయన అన్నారు, ఈ సభలో పాల్గొన్న నాయకులు శేషాద్రి సిహెచ్ శ్రీనివాసులు, రజక సంఘం





నాయకులు జిల్లా శ్రీరాములు, జిల్లెల శ్రీదేవి శ్రీశైలం దేవస్థానం కమిటీ మెంబర్.తదితరులు మహాసభలో పాల్గొని ప్రసంగించారు, అనంతరం జిల్లా నూతన కమిటీ ఎన్నిక 32 మందితో కమిటీ 12 మంది ఆఫీస్ బేరర్స్ తో ఏకీగ్రంగ కమిటీ ఎన్నికయింఅధ్యక్షులుగా. అధ్యక్షులుగా సుబ్బరాయుడు, కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు జమలయ్య రామక ృష, శివప్రసాద్, గోకారం అయ్యా, సహాయ కార్యదర్శులుగా వి రామకృష?, బోయ రేగుల చంద్ర, పొణ్యం రమేష్, ఎల వత్తుల వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, కవిత, నరసింహులు తదితరులు ఆఫీస్ పేర్లుగా ఎన్నికయ్యారు., జిల్లా మొత్తం 11 మండలాలు నంద్యాల పట్టణం నుంచి పాల్గొన్నారు,



## వణికిస్తున్న అల్పపీడన ద్రోణి ప్రభావం



బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 23: ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కారణంగా అల్పపీడన ద్రోణి వల్ల నంద్యాల జిల్లాలో శుక్రవారం భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. గత వారం రోజుల నుండి బండి ఆత్మకూరు మండలంలో ఇబ్బడి ముబ్బడిగా కురుస్తున్న వర్షాల కారణంగా కర్నూలు కడప కాల్వ కింద ఖరీఫ్ సీజన్లో సాగుచేసిన వరిపైర్లు నేలవాలిపోయాయి. స్వీయ అనుభవాలతో రైతులు ఇష్టం వచ్చినట్లుగా ఎరువుల మందులను వినియోగించడం వల్ల వరి పైర్లు ఏపుగా పెరిగిపోయి చిన్నపాటి గాలి వర్షాలకే నేలను తాకుతూ ఉన్నాయి. నేలవాలిపోయిన వరి పైరులను తిరిగి యథా స్థానంలోనికి తెచ్చుకునేందుకు రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు. కర్నూల్ కడప కాల్వ కింద సాగు చేసుకున్న రైతులతో పాటు, చెరువుల కింద సాగుచేసిన వరి పైరులను కట్టలు కట్టుకునే ప్రయత్నంలో రైతులు మునిగి తేలుతున్నారు. ఇలాంటి పరిస్థితులలో అల్పపీడన ద్రోణి కారణంగా భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ ప్రకటనతో రైతాంగం ఆందోళన చెందుతూ ఉంది. వరి పైరు పొట్ట కొచ్చే దశలో అతిగా భారీ వర్షాలు కురిస్తే తాము ఆర్థికంగా ఎంతో నష్టపోవాల్సి వస్తుందని రైతాంగం కలవర పడుతూ ఉంది.

## విద్యార్థుల కొరకు ఆధార్ అప్డేషన్ సెంటర్స్ నిర్వహణ.

బేతంచెర్ల అక్టోబర్ 23 ( నందిపత్రిక ). బేతంచెర్ల మండలం లోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శుభోదయమని బేతంచెర్ల మండల ఎంఈఓ 1%ఆ%2 లు ఈరోజు అనగా 23 .10 .2025 నుండి గౌరవ కలెక్టర్ ఆదేశాల మేరకు సుమేధ .శ్రీ నారాయణ మరియు ప్రకృతి స్కూలు నందు ఆధార్ అప్డేషన్ సెంటర్స్ విద్యార్థుల కొరకు నిర్వహించబడును. కనుక మీ పాఠశాలలో ఏపీఎఆర్ జనరేట్ కానీ విద్యార్థుల ను గుర్తించి వారిలో డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ ఉండి, ఆధార్ లో సవరణ కావలసిన వారిని గుర్తించి, వారిని ఆధార్ సెంటర్ కు ఒక ఉపాధ్యాయుని తోడుగా ఉంచి పంపగలరు. వారి వెంట విద్యార్థి ఆధార్ కార్డు ,తల్లిదండ్రుల ఆధార్ కార్డు, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ మరియు సర్వీస్ ఛార్జి 1వంద రూపాయలు ఇచ్చి పంపగలరు. ఇది అత్యంత ప్రాముఖ్యత గల అంశంగా భావించగలరని విద్యాధికారి 1%ఆ%2, బేతంచెర్ల మండలం వారు తెలిపారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ


# నంద్యాలలో కోటి సంతకాల సేకరణ



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 23 . (నంది పత్రిక ):వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేసేందుకు రాష్ట్రంలో 17 కొత్త మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టి అందులో భాగంగా తొలిదశలో ఐదు మెడికల్ కళాశాలలను విజయవంతంగా ప్రారంభించి నేటికీ ఆ కళాశాలలో వైద్య విద్య కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత వైసీపీ ప్రభుత్వం నూతనంగా నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు నిర?యం తీసుకోవడం ఎంతో దుర్మార్గమైన చర్య అని, ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు నేడు నంద్యాలలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నేతృత్వంలో నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ సెంటర్ నందు మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి నాయకుడు నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వైసిపి కౌన్సిలర్లు వైఎస్ఆర్సిపి నాయకులు లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ మరియు వైసిపి కౌన్సిలర్లు మాట్లాడుతూ... పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు వైద్య సేవలను అందించేందుకు రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 నూతన మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా తొలి దశలో 5 మెడికల్ కళాశాలలను ప్రారంభించి కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. మరికొన్ని మెడికల్ కళాశాలలో నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో వాటిని కూటమి ప్రభుత్వం కొనసాగించకుండా అడ్డుకుంటూ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు నిర?యం తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నిర?యాన్ని వ్యతిరేకిస్తూ నేడు కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించామని తెలిపారు.ఈ



ఉద్యమానికి ప్రజలు కార్యకర్తలు నాయకులు తమ పూర్తి మద్దతును ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో కోటి సంతకాల సేకరణ పూర్తయిన తర్వాత వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర గవర్నర్ ను కలిసి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామని తెలియజేస్తూ వైద్య విద్యార్థులకు న్యాయం చేయాలని కోరడం జరుగుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కౌన్సిలర్ లు సాదిక్ బాషా, సమ్మద్, ఆరీఫ్ నాయక్, కలామ్ ,బాషా, తమీమ్, మజీద్, వైసీపీ నాయకులు అనిల్ అమ మృతరాజ్,మున్నయ్య,కన్నమ్మ,,లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, కత్తి శంకర్, దండే సుధాకర్, గన్ని కరీం, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చుమ్మా నాగన్న, సోహెల్ రానా, జుబేర్, చాంద్ బి, కుమ్మరి రాముడు, ఎర్రన్న, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.





## దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## కార్తీక దీపం పూజ సామాగ్రి పంపిణీ



సిరివెళ్ల (నంది పత్రిక) సిరివెళ్ల మండలంలోని పలు గ్రామాలలో ఆదరణకు నోచుకోని ఆలయాలను గుర్తించి ఆదరించడమే లక్ష్యమని దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం నాడు పలు గ్రామాలలో గల దేవాలయాలకు కార్తీక దీపం పూజ సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ భక్తిని పెంపొందించేందుకు మారుమూల గ్రామాల్లో ధూప దీప నైవేద్యాలకు నోచుకోనటువంటి దేవాలయాలకు కార్తీక మాస సందర్భంగా పూజా సామాగ్రిని అందించి కార్తీక మాసంలో ప్రతిరోజు నిత్యం పూజ జరిగే విధంగా ఉండాలని ఉద్దేశంతో దేవాలయాలకు పూజా సామాగ్రిని పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా దానధర్మ ట్రస్ట్ ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ విధిగా నంద్యాల జిల్లాకు వంద దేవాలయాలను గుర్తించి పూజా సామాగ్రిని అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దానధర్మ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వర రెడ్డి, మండల కమిటీ సభ్యులు సుబ్బరాయుడు స్వామి, నరసింహ, గోవిందు స్వామి, ఓబులేసు, సుబ్బారావు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు. అంతేకాకుండా ఈ యొక్క ట్రస్టు ద్వారా సామూహిక వరలక్ష్మి వ్రతాలు, దేవాలయాలకు విగ్రహాల వితరణ, సామూహిక అక్షరాభ్యాసం, విద్యార్థినీ విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు ఇలాంటి అనేక కార్యక్రమాలు దాతల సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో చేపడుతున్నట్లు వారు తెలిపారు. అందులో భాగంగానే కార్తీక మాస సందర్భంగా పూజా సామాగ్రిని అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## జగజ్జనని నగర్(6 వార్డ్ ) రోడ్లు.

## వీధి కాలువలు నిర్మించండి.సిపిఐ.



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 23 . (నంది పత్రిక ):నంద్యాల పట్టణంలోని అనేక వార్డులలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయని జగజ్జనని నగర్ చుట్టుపక్క ప్రాంతంలోని( 6వార్డ్ ) రోడ్డు వీధి కాల్వలు నిర్మించి ప్రజల ఇబ్బందులను గుర్తించి విముక్తి చేయాలని. లే ఓట్లు లేవని మౌలిక వసతులు కల్పించడం లో కాలయాపన చేయడం తగదని సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న కి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రము ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షుడు పి మురళీధర్. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ధూమని. శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సోమన్న ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు. వార్డు ప్రజలు వలి. రమణ. మౌలిసా. సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్.నాయకులు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో 42 వార్డులు ఉన్నాయని ఆయా ప్రాంతాలలో లేఅవుట్లు వేసిన ప్రాంతాలలో ఇండ్ల స్థలాలు కొనుక్కొని కొత్తగా ఇండ్లు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్నారని కానీ ఆ ప్రాంతాలలో రోడ్లు వీధి కాలువలు లేకపోవడంతో ప్రజలు మట్టి రోడ్లపై తిరుగుతున్న వృద్ధులు. చిన్నపిల్లలు మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ ఇప్పుడు ఆయా ప్రాంతాలలో లేఔట్ లేకపోవడంతో మేము మున్సిపాలిటీ పరిధిలోకి రాదని చెప్పడం విడ్డూరమని ఇంటి పన్నులు ముక్కు పిండి వసూలు చేస్తూ మరోపక్క లేఅవుట్లు లేకపోవడం రోడ్డు వీధి కాలువలు నిర్మించలేమని చెప్పడం విచారకరమని అటువంటప్పుడు ఇంటి పన్ను వసూలు కూడా చేయకూడదని వెంటనే మున్సిపల్ అధికారులు స్థానిక మంత్రివర్యులు ఆ ప్రాంతంలో పర్యటించి ప్రజలు పడుతున్న ఇబ్బందులలో గుర్తించి రోడ్డు వీధి కాలువలు నిర్మించాలని పై నాయకులు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆయా ప్రాంత ప్రజలతో మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనకు సంసిద్ధం అవుతామని హెచ్చరించారు.

## ఘనంగా బొజ్జా వెంకటరెడ్డి

# 23వ వర్ధంతి

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 23 . (నంది పత్రిక ):నంద్యాల పట్టణంలోని బొజ్జ వెంకటరెడ్డి అగ్రికల్చర్ ఫౌండేషన్ కార్యాలయంలో బొజ్జా వెంకటరెడ్డి 23 వ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనమైన కార్యక్రమాన్ని నిర్వహించారు.బొజ్జా వెంకటరెడ్డి అగ్రికల్చరల్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ బొజ్జా దశరథరామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యవర్గ సభ్యులు, స్థానిక ప్రముఖులు మరియు రైతు సంఘ ప్రతినిధులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ బొజ్జ వెంకటరెడ్డి నిబద్ధత, నైతికత, సేవా భావం కలిగిన ఆదర్శ ప్రజానాయకుడని, ఆయన గ్రామీణాభివృద్ధి, వ్యవసాయరంగ ప్రగతికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని పేర్కొన్నారు.సర్పంచ్ గా ప్రారంభమైన ఆయన ప్రజాసేవా యాత్ర శాసన సభ, పార్లమెంట్, జాతీయ స్థాయి నేతృత్వ స్థాయికి చేరి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిందని కొనియాడారు. వెంకటరెడ్డి 1932లో నంద్యాల తాలూకా పులిమద్ది గ్రామంలో జన్మించారు. న్యాయశాస్త్ర విద్య అనంతరం 1956లో సర్పంచ్ గా ఎన్నికై ప్రజాసేవా పథాన్ని ప్రారంభించారు. అనంతరం నంద్యాల సమితి అధ్యక్షుడిగా (1962%--%1973), భూసంస్థ సహకార బ్యాంకు అధ్యక్షుడిగా (1964%--%1971), శాసనసభ్యుడిగా (1962%--%1978) మరియు పార్లమెంట్ సభ్యుడిగా (1989%--%1991) సేవలందించిన వెంకటరెడ్డి న్యాయవాది, రైతు, శాసనకర్త, పార్లమెంటేరియన్, సంస్కర్తగా భిన్న భూమికల్లో ప్రజల కోసం పనిచేశారని అన్నారు.శాసనసభ్యుడిగా ఉన్న సమయంలో రోడ్లు, విద్యా సదుపాయాలు, పాఠశాలలు, వ్యవసాయ ప్రోత్సాహక కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారన్నారు. నంద్యాలలో సామరస్య వాతావరణాన్ని నెలకొల్పి, ప్రాంతీయ వివాదాలను సక్రమంగా పరిష్కరించి అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలను సాధించారని తెలిపారు.దేశ రాజకీయాలలోనూ ఆయన ప్రతిభ ప్రత్యేకంగా నిలిచిందని 1977లో నీలం సంజీవరెడ్డి గారి విజయానికి కీలకంగా సహకరించిన ఆయన, 1991 మరియు 1996లో ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు ఎన్నికలలో ప్రధాన పాత్ర పోషించారని గుర్తు చేసారు.జాతీయ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ గా వ్యవహరిస్తూ రైతుల కోసం శిక్షణ కార్యక్రమాలు, సీడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజ్‌లు, గిడ్డంగులు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేసిన గొప్ప వ్యక్తిని.. రాయలసీమ సాగునీటి అభివృద్ధికి శ్రీ వెంకటరెడ్డి చూపిన నిబద్ధత విశేషమైందని పేర్కొన్నారు.ప్రధానంగా శ్రీశైలం కుడికాలువ లో గోరుకల్లు రిజర్వాయర్ నిర్మాణం కోసం ఆయన చేసిన కృషి వల్ల రాయలసీమ రైతులకు దీర్ఘకాలిక లాభాలు కలిగాయని ఆ మహనీయుని నేటి రాజకీయ నాయకులు స్ఫూర్తిగా తీసుకోవాలని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ట్రస్ట్ సభ్యులు చెరుకూరి వెంకటేశ్వర నాయుడు, నిట్టూరు సుధాకర్ రావు, విశ్రాంత యూనియన్ బ్యాంక్ ఏజియం శివనాగిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, గోపాల్ రెడ్డి, న్యాయవాది అసదుల్లా, రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, కార్యదర్శి మహేశ్వరరెడ్డి, కార్యవర్గ సభ్యులు పట్నం రాముడు, భాస్కర్ రెడ్డి, కొమ్మ శ్రీహరి, మద్దిలేటిరెడ్డి, జానోజాగో మహబూబ్ భాష, క్రిష?మోహన్ రెడ్డి, మనోజ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొజ్జ వెంకటరెడ్డి సేవలను స్మరించుకుంటూ ఫౌండేషన్ సభ్యులు ప్రత్యేక స్మారక పత్రాన్ని విడుదల చేశారు.



నంది

శుక్రవారం 24-10 -2025

# విద్యార్థుల కు ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తా





## -మంత్రి ఫరూక్

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 23 . (నంది పత్రిక ):నంద్యాల స్థానిక పెద్ద మున్సిపల్ హై స్కూల్ నందు పదవ తరగతి ఉర్దూ మాధ్యమం ప్రాక్టీస్ మెటీరియల్ ను సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సిఈడిఎమ్) తరుపున ఆవిష్కరణ, పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.సిఈడిఎమ్ డైరెక్టర్ కే. యాఖూబ్ బాష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మైనారిటీ సంక్షేమ మరియు న్యాయశాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పాల్గొని సిఈడిఎమ్ ఆధ్వర్యంలో ప్రచురితమైన పదవ తరగతి ఉర్దూ మాధ్యమం ఉచిత ప్రాక్టీస్ మెటీరియల్ ను ఆవిష్కరించారు. తదనంతరం సిఈడిఎమ్ అసోసియేట్ మునీర్ అహ్మద్ తన ప్రసంగం లో మైనారిటీ విద్యార్థుల విద్యా పరం, గ్రూప్, డి. ఎస్. సి, టేట్ పోలీస్, తదితర ఉద్యోగాలు సాధించటకు ఉచిత కోచింగ్ ఇస్తున్నారు అన్నారు..ఈ సందరరేగా మైనారిటీ సంక్షేమ మరియు న్యాయశాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రస్తుత టెక్నాలజీ కాలంలో విద్యార్థులకు సబ్జెక్టు వారి బోధన తొ పాటు కనీస కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం అన్నారు.. త్వరలో స్థానిక ఉర్దూ భవన్ లో మైనారిటీ సంక్షేమ శాఖ తరుపున కంప్యూటర్ సెంటర్ ఏర్పాటు చేసి మంచి ఫ్యాక్టల్టీ తొ ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు ప్రారంభం చేస్తామన్నారు.. స్కూల్, కాలేజీ విద్యార్థులు సాయంత్రానికి తమ కు అనుకూలంగా ఉన్న టైమ్ లో కంప్యూటర్ శిక్షణ తరగతుల కు హాజరు కావచ్చు అన్నారు.. రాష్ట్ర స్థాయి లో ర్యాంకులు సాధించిన ముగ్గురు పదవ తరగతి ఉర్దూ మీడియం విద్యార్థులకు 11 నవంబర్ జాతీయ విద్య దినోత్సవం నాడు ఉర్దూ అకాడమీ ద్వారా పది వేలు, మెడల్, ప్రశంస పత్రాలు అందచేయటం కొరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.. క్రమ శిక్షణ తొ రెగ్యులర్ గా పాఠశాల కు వచ్చి ఉన్నత విద్య అభ్యసించి తమ భవిష్యత్తు ను ఉజ్వలమైన భవిష్యత్తు గా మలుచుకొవాలన్నారు.జిల్లా విద్యా శాఖ అధికారీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల మరియు రాష్ట్ర మైనార్టీలకు మంచి మనసున్న నాయకులు ఫరూక్ ఉండడం అద ృష్టం అన్నారు.. క్రమశిక్షణతో చదువు కొనసాగించాలని విద్యార్థుల ను కోరారు.సిఈడిఎమ్ డైరెక్టర్ యాఖూబ్ బాష మాట్లాడుతూ గత సంవత్సరం వరకు రెండు నెలలు పరీక్షలు ఉన్నాయి అనగా ఉచిత ప్రాక్టీస్ మెటీరియల్ పంపిణీ చేసేవారు... కానీ ఈ విద్యా సంవత్సరం మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ప్రత్యేక చేరువతొ ఉచిత ప్రాక్టీస్ మెటీరియల్ ను పబ్లిక్ పరీక్షల 6 నెలల ముందు పంపిన చేయడం మంచి శుభ పరిణామం అన్నారు.నవంబర్ 5 వ తేదీ లోపల రాష్ట్రం లోని ప్రతి ఉర్దూ ఉన్నత పాఠశాల వరకు ఉచిత మెటీరియల్ పంపిణీ చేయుటకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందరరేగా ఆంధ్రప్రదేశ్ ఉర్దూ టిచర్స్ అసోసియేషన్ తరుపున రాష్ట్ర కన్వీనర్ సి. అబ్దుల్ అజీజ్, నంద్యాల జిల్లా అధ్యక్షురాలు షమీమ్ బాను, నంద్యాల లో సిఈడిఎమ్ రీజనల్ సెంటర్ ఏర్పాటు, రాష్ట్ర స్థాయిలో మొదటి, రెండూ, మూడు ర్యాంకులు సాధించిన పదవ తరగతి విద్యార్థులకు ఉర్దూ అకాడమీ ద్వారా 5 వేల బదులు పది వేలు, మెడల్ ప్రశంస పత్రం అందచేయాలని మంత్రి కి వినతి పత్రం అందజేశారు.నంద్యాల మండలం, మహానంది మండలంలోని పదవ తరగతి ఉర్దూ విద్యార్థులకు సిఈడిఎమ్ ఉచిత ప్రాక్టీస్ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఉర్దూ రేంజ్ అస్మద్దీన్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు అసదుల్లాహ, తెలుగుదేశం పార్టీ ప్రముఖ మైనారిటీ నాయకులు చాబోలు ఇలాయస్, ఉర్దూ ఉపాధ్యాయలు, పెద్ద సంఖ్యలో ఉర్దూ విద్యార్థులు పాల్గొన్నారు..

# మూత్ర విసర్జన గురించిమనకు పెద్దగా తెలియని 15 నిజాలు.



మంత్రాలయం అక్టోబరు23 (నందిదినపత్రిక ప్రతినిధి) మనశరీరంలో అవసరమైన వాటిని పోషకాలుగా, కొవ్వుగా వేరు చేసిన తరువాత, అవసరం లేని వాటిని శరీరం మలం మరియు మూత్రం రూపంలో బయటకు పంపు తుంది. మలం మరియు మూత్రం శరీరానికి అవసరం లేనివి అయినప్పటికీ, ఒక వ్యక్తి ఆరోగ్యం ఎలా ఉంది? అతని ఆరోగ్యం క్షీణిస్తోందా? ఒక వ్యక్తి శరీరంలో ఏరకమైన ఇనెక్షన్ లేదా వ్యాధి ప్రభావం ఉంది అనే విషయాలను మలం మరియు మూత్రంలో వచ్చే మార్పులను బట్టి గుర్తించవచ్చు.. ఇకపై మూత్ర విసర్జన గురించి మనంతెలుసు కోవలసిన కొన్ని నిజాల గురించి చూద్దాం%‌ా నిజం 1: ఒక రోజుకు ఒక వ్యక్తి 7 సార్లు వరకు మూత్రవిసర్జన చేయడం సాధారణం. దీని కంటే చాలా తక్కువగా లేదా ఎక్కువగా మూత్ర విసర్జన చేయడం మీఆరోగ్యంలో ఏదో మార్పు జరిగిందనడానికి సంకేతం. నిజం 2: మీరు ఆరోగ్యంగా ఉంటే కనీసం 7 సెకన్ల పాటు మూత్ర విసర్జన చేస్తారు. చాలా అత్యవసరంగా మూత్రవిసర్జన చేయాలనే భావన ఉన్నప్పటికీ 2 సెకన్లు మాత్రమే మూత్ర విసర్జన చేస్తుంటే, మీరు ఏదో ఇనెక్షన్‌తో బాధపడుతూ ఉన్నారని అర్థం. నిజం 3: పరిణతి చెందిన ఒక వ్యక్తి మూత్రాశయం మూడు నుంచి 500 మిల్లీలీటర్ల మూత్రాన్ని నిల్వ చేయగలదునిజం 4.రోమన్లు వారి మూత్రాన్ని పుక్కిలించే అలవాటు కలిగి ఉండేవారు. మూత్రంలో ఉండే అమ్మోనియా పళ్లను తెల్లగా ఉంచడానికి సహాయపడుతూ ఉందని వారు భావించారు.నిజం 5: మీ మూత్రం రంగును బట్టే మీఆరోగ్యం గురించి మీరే తెలుసుకోవచ్చు. తెలుపు (శుభ్రంగా) నీటి శాతం ఎక్కువగా ఉంది.లేత పసుపు తగినంత నీటి శాతం ఉంది. పసుపు శరీరంలో నీటి శాతం తగ్గుతోంది. గోదుమ రంగులో ఉండే కాలేయ ఇనెక్షన్ పాత రక్తం. ఎరుపు, పింక్ స్వఛమైన రక్తం మూత్రంలో కలుస్తోంది, మూత్రపిండాల సమస్య,క్యాన్సర్, నీలం, ఆకుపచ్చ తప్పుడుమందులు తీసుకోవడం. ఆహారంలో అధికంగా రంగులు కలపడం. నిజం 6: మూత్ర విసర్జన చేసేటప్పుడు తీపి వాసన వస్తుంటే, మీకు మధుమేహం, షుగర్ వ్యాధి వచ్చిందనడానికి సంకేతం. నిజం 7: మూత్రం చాలా దుర్వాసన వస్తుంటే, మూత్రపిండాల ద్వారా గ్లూకోజ్ మరియు ప్రోటీన్ అధికంగా బయటకు వెళ్తోందని అర్థం. నిజం 8: వైద్యులు ఒలిగురియా అనే ఒకపరిస్థితి ఉందని చెబుతున్నారు. ఇది మీరు తగినంత మూత్రవిసర్జన చేయడం లేదని తెలియ జేస్తుంది. నిజం 9: మనం విసర్జించే మూత్రంలో సోడియం, పొటాషియం మరియు క్లోరైడ్ వంటి 3000 రకాల భాగాలు ఉంటాయి. నిజం 10: టూనా, కారంగా ఉండే ఆహారాలు, కాఫీ వంటి ఆహారాలను ఎక్కువగా తీసుకోవడం వలన మీ మూత్రం వాసనలో మార్పు వస్తుంది. నిజం 11: అడవిలో లేదా మనుషులు లేని చోట తప్పిపోయినా, చేతిలో నీరు లేని సమయంలో మూత్రాన్ని తాగవచ్చు అని కొందరు చెబుతుంటారు. కానీ, ఇది తప్పు. మూత్రంలో ఉండే అధిక ఉప్పు, శరీరంలో నీటి కొరతకు కారణమవుతుంది. నిజం 12: పరాయురసిస్ అనేది మూత్ర విసర్జన చేయడానికి సిగ్గుపడే పరిస్థితి. దగ్గరలో ఎవరైనా ఉంటే కొందరు మూత్ర విసర్జన చేయడానికి సంకోచిస్తారు. నిజం 13: స్విమ్మింగ్ పూల్‌లో స్నానం చేసేటప్పుడు కళ్లు ఎర్రబడటం క్లోరిన్ కారణం కాదు. స్విమ్మింగ్ పూల్‌లో అధికంగా మూత్రం కలిసి ఉండటం వలన. నిజం 14: పిల్లలు గర్భంలో ఉన్నప్పుడే మూత్ర విసర్జన చేయడం ప్రారంభిస్తారు. నిజం 15: ఉదయం మొదటిసారి విసర్జించే మూత్రంలోఆమ్లత్వం ఎక్కువగా ఉంటుంది. దీన్ని ఆంగ్లంలో మార్నింగ్ పీ అని అంటారు.

# జిల్లాలో రానున్న రెండు రోజులు పాటు భారీ వర్షాలు

**భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**పిడుగుపాటుపై ప్రజల్లో అవగాహన కల్పించాలి**

**భారీ వర్షాల కారణంగా సముద్రంలోకి మత్స్యకారులు వేటకు వెళ్లరాదు, వెళ్లిన వాళ్లు అక్టోబర్ 24 సాయంత్రం లోపుగా ఒడ్డుకు చేరుకోవాలి..**

**భారీ వర్షాలు నేపథ్యంలో రేపు అక్టోబర్ 24 శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటన**

**శిథిలావస్థలో ఉన్న గృహలలోని వారు అప్రమత్తంగా ఉండాలి**

**వర్షంలో విధ్యుత్ స్తంభాలను తాకరాదు.**

**ప్రజల కోసం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ నెంబర్ 08816-299219 ఏర్పాటు**

భీమవరంచీఫ్ బ్యూరో: అక్టోబర్ 23, నంది పత్రిక జిల్లాలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు పట్ల జిల్లా యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. గండి పడే అవకాశం ఉన్న కాలువలు, చెరువులు, నదీ పరివాహ ప్రాంతాన్ని నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. స్థానికంగా కురుస్తున్న వర్షాలు పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండటమే కాకుండా ఉన్నత అధికారులకు తక్షణం సమాచారం అందించాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు అవసరం మేరకు సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పంటలు రక్షించుకునే విధంగా రైతులకు తగు సూచనలు జారీ చేయాలన్నారు. చెరువులు, నదులు వాటి ప్రవాహం ఆధారంగా దాటుటకు, ఈదుటకు ప్రయత్నించవద్దని సూచించారు. వర్షాలు ఉన్నప్పుడు, తర్వాత కూడా తాగునీరు కలుషితం కాకుండా అన్ని చర్యలు చేపట్టాలని మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. ఇబ్బందికరంగా ఉన్న విద్యుత్ స్థంబాలు, కరెంట్ షాక్ కు అవకాశం ఉన్న వాటిని గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ స్థంబాలు, చెట్లు వంటివి పడినపుడు తక్షణం తొలగించాలని అన్నారు. గర్భిణీలు, అత్యవసర వైద్య సేవలు అవసరం ఉన్నవారిని తక్షణం ఆసుపత్రులకు తరలించాలని ఆదేశించారు. అత్యవసర శస్త్ర చికిత్సలకు విద్యుత్ అంతరాయం ఉండకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సముద్రంలోకి వేటకు ఎవరు వెళ్లవద్దని, వేటకు వెళ్ళిన వారు అక్టోబర్ 24 లోపుగా ఒడ్డుకు చేరుకోవాలని సూచించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగరాదని స్పష్టం చేశారు. లిభారీ వర్షాలు నేపథ్యంలో రేపు అక్టోబర్ 24 శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవును ప్రకటిస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పిడుగుపాటుపై ప్రజల్లో అవగాహనలి పిడుగుపాటుపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. వర్షాలు కురిసే సమయంలో చెట్ల కింద, నీటి వసతులకు దగ్గరగా ఉండకుండా అందరికీ సమాచారం అందించాలని అన్నారు. రియల్ టైమ్ సమాచారం వస్తుందని, దానిని ప్రజలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్ లు ఏర్పాటులి జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 08816-299219 ఫోన్ నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు సమాచారంఅందించవచ్చని,సమాచారంపొందవచ్చనితెలిపారు.



## అమెరికాకు చెందిన 6.5 టన్నుల బ్లూబర్డ్ శాటిలైట్ ను ప్రయోగించనున్న ఇస్రో

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో కీలక వాణిజ్య ప్రయోగానికి సిద్ధమవుతోంది. అమెరికాతో అంతరిక్ష సహకారంలో భాగంగా, ఆ దేశానికి చెందిన ఏఎస్‌టీ స్పేస్‌మొబైల్ అభివ ృద్ధి చేసిన 'బ్లూబర్డ్-6' అనే భారీ కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని ప్రయోగించనుంది. భారతదేశపు అత్యంత శక్తిమంతమైన %‌ాఎవీ%-3 రాకెట్ ద్వారా ఈ ప్రయోగాన్ని చేపట్టనుండటం విశేషం. ఈ ప్రయోగానికి సంబంధించిన వివరాలను ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ గురువారం వెల్లడించారు. "బ్లూబర్డ్-6 ఒక కమ్యూనికేషన్ ఉపగ్రహం. ఇప్పటికే ఆ శాటిలైట్ అమెరికా నుంచి మా వద్దకు చేరింది. రాకెట్ అనుసంధాన పనులు వేగంగా జరుగుతున్నాయి" అని ఆయన తెలిపారు. ఈ ఏడాది చివరిలోగా ప్రయోగాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. ప్రయోగ తేదీని సరైన సమయంలో ప్రధానమంత్రి ప్రకటిస్తారని ఆయన స్పష్టం చేశారు. ఇటీవలే నాసా-ఇస్రో సంయుక్తంగా చేపట్టిన నిసార్ (%చీ×ూ=%) మిషన్ విజయవంతమైన నేపథ్యంలో, ఈ తాజా ప్రయోగం ఇరు దేశాల మధ్య అంతరిక్ష భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయనుంది. బ్లూబర్డ్-6 ఉపగ్రహం బరువు 6.5 టన్నులు. ఇది ఇస్రో ప్రయోగించనున్న అత్యంత బరువైన వాణిజ్య ఉపగ్రహాల్లో ఒకటి. అమెరికా నుంచి ఈ ఉపగ్రహం అక్టోబర్ 19న భారతదేశానికి చేరుకుంది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి %‌ాఎవీ%-3 రాకెట్ ద్వారా దీనిని భూ నిమ్న కక్ష్య (%‌ాజుూ%)లోకి ప్రవేశపెట్టనున్నారు.

## నాసిరకం మాంసం అమ్మితే క్రిమినల్ కేసులు పెడతాం.

## బేతంచెర్ల నగర పంచాయితి కమిషనర్ డి. హరిప్రసాద్.



బేతంచెర్ల అక్టోబర్ 23 ( నందిపత్రిక ). బేతంచెర్ల లో నాసి రకం మాంసం అమ్మితే క్రిమి నల్ కేసులు పెడతాం, నాసిరకం మాంసం అమ్మ వద్దని నాణ్యమైన మాంసాన్ని అమ్మ వలయునని బేతంచెర్ల పట్టణంలోని చికెన్ మరియు మటన్ షాప్ ల యజమాలతో నిర్వహించిన సమావేశం నందు,నగర పంచాయతీ కమిషనర్ డి. హరిప్రసాద్ తెలియజేశారు. నగర పంచాయతీ కార్యాలయం నందు నిర్వహించిన చికెన్, మటన్ మాంసం యజమానులతో కమిషనర్ హరిప్రసాద్ మాట్లాడుతూ,మీరు అమ్మే మాంసము నాణ్యమైనదిగా ఉండాలని, మీ షాపులలో మరియు బైట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,షాప్ లోని వ్యర్థాలను రోడ్లపై , కాలువలలో మరియు బహిరంగ ప్రదేశాలలో వేయరాదని, మీ దుకాణంలో పనిచేసే వారికి ఎలాంటి చర్మ వ్యాధులు ఉన్న వారిని గుర్తించి, షాపు నుండి తొలగించాలని, మీ దుకాణం నందు ఉపయోగించే పనిముట్లు పరిశుభ్రంగా ఉంచాలని,చనిపోయిన జంతువుల మాంసం అమ్ముతున్నట్లు మా దృష్టికి వచ్చినచో,మీపై క్రిమినల్ కేసులు పెడతామని తెలియజేశారు. మీ దుకాణానికి వచ్చే ప్రజలకు మాంసాన్ని ప్లాస్టిక్ కవర్లో వేయకుండా జ్యూట్ బ్యాగులలో వేసి ఇవ్వాలి. లేదా షాప్ కి వచ్చే వారే స్టీల్ బాక్సు తెచ్చుకొనేటట్లు ప్రజలను ప్రోత్సహించాలి. కావున మాంసం వ్యాపారులందరు ట్రేడ్ లైసెన్స్ పొంది నగర పంచాయతీ వారి ఆదేశాలను తప్పక పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ మేనేజరు, ఇంచార్జ్ ఇన్స్పెక్టర్, ఇన్చార్జి శానిటరీ మేస్త్రీలు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల లో ఐఐసీ ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 23 . (నంది పత్రిక ):శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల, ఐఐసీ ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో, పీఎంశ్రీ స్కూల్స్ ద్వారా 44 పాఠశాలలకు మెంటర్‌గా అవకాశం లభించింది.ఈ 44 పాఠశాలల్లో 16 మోడల్ పాఠశాలలు, 24 జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలు మరియు 4 వెలారే రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి.ఈ పథకంలో భాగంగా, శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల బిల్డథాన్ కార్యక్రమాలు, ఆవిష్కరణాత్మక కార్యక్రమాలు మరియు పాఠశాలల్లో నిర్వహించే వివిధ ఇన్నోవేషన్ యాక్టివిటీలను పర్యవేక్షించడం బాధ్యతగా తీసుకుంది.ఐఐసీ లో మొత్తం 14 మంది సభ్యులు ఉండగా, ప్రతి సభ్యుడు 4 పాఠశాలల పర్యవేక్షణ బాధ్యతను స్వీకరించారు.ఐఐసీ. అధ్యక్షులు మరియు ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అవసరమైన సమయోచిత మార్గదర్శకత్వం మరియు పూర్తి సహకారం అందించారు.ఈ సందరరేగా శాంతిరాం గ్రూప్ ఛైర్మన్ డా. ఎం. శాంతిరాముడు , ఐఐసి కోఆర్డినేటర్ డా. జి. సౌమ్య ని మరియు మొత్తం ఐఐసి బ ృందాన్ని అభినందించారు.తన ప్రసంగంలో డా. ఎం. శాంతిరాముడు మాట్లాడుతూ, "భవిష్యత్తులో కూడా ఇలాంటి ఎన్నో స ృజనాత్మక మరియు ఆవిష్కరణాత్మక కార్యక్రమాలు శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ద్వారా కొనసాగుతాయని" తెలిపారు.అలాగే, ఈ తరహా కార్యక్రమాలకు మేనేజ్‌మెంట్ ఎల్లప్పుడూ పూర్తి మద్దతు ఇస్తుందని పేర్కొని, చివరగా ఐఐసీ బ ృందానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## పీఎం ఆవాస్ యోజన గ్రామీణ్ పథకాన్ని అర్హత లేని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం: చీఫ్ బ్యూరో అక్టోబర్ 23, నంది పత్రిక పి.ఎం ఆవాస్ యోజన గ్రామీణ్ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిఎం ఆవాస్ యోజన గ్రామీణ్ పథకం అమలుపై గ ృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పి.ఎం ఆవాస యోజన గ్రామీణ్ కింద అర్హులైన లబ్ధిదారులకు గ ృహ నిర్మాణాలను చేపట్టేందుకు జిల్లాలోని 319 రెవిన్యూ గ్రామాల్లో అక్టోబర్ 22 నుండి సచివాలయ సిబ్బందితో సర్వే ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సర్వే నవంబర్ 5వ తేదీ లోపు పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. ఆధార్ కార్డు, బ్యాంక్ ఎకౌంటు, రెవెన్యూ అధికారులు జారీ చేసిన స్థలం పట్టా జిరాక్స్ కాపీలను సిద్ధంగా ఉంచుకోవాలని, అలాగే అర్హులుగా ఉండి సొంత స్థలం కలిగిన వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని గ ృహంలేని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ ృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, డి.ఇ లు, పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడలకి సెలెక్ట్ అయిన శ్రీ మహర్షి హై స్కూల్ విద్యార్థులు

### 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెలెక్షన్స్ (ఎస్ జి ఎఫ్ ఐ) లో మండల స్థాయిలో స్థానం పొందారు.




పోరుమామిళ్ల, అక్టోబర్ 23(నంది పత్రిక): బద్వేలు లో జరిగిన క్రీడా పోటీల్లో నియోజకవర్గం స్థాయిలో పాల్గొని అక్కడ నుంచి కబడ్డీ విభాగంలో ఐదుగురు విద్యార్థులు జిల్లా స్థాయి కి ఎంపిక అయినా శ్రీ మహర్షి హై స్కూల్ విద్యార్థులు అండర్ 14 విభాగంలో ఎమ్.తరుణి, సుస్మిత మరియు అండర్ 17 విభాగం లో ఖాసీం,సుహాసిని మరియు శ్వేత విద్యార్థులు వారి ప్రతిభని కనబరిచి జిల్లాస్థాయిలో వారి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. శ్రీ మహర్షి హై స్కూల్ కరెస్పాండంట్ గురుమోహన్ మరియు భాస్కర్ సార్ గార్లు వారిని అభినధించి వారు ఇంకా జాతీయ స్థాయిలో ఆడాలని చెప్పారు అలాగే పి ఇ టి లు షరీఫ్ మరియు శైలజ గారిని అభినందించారు వారిని జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా శిక్షణ ఇవ్వాలని కోరారు. వారు జాతీయ స్థాయి కి వెళ్ళాలి అని కోరుకుంటూ వారికీ ఎలాంటి సహాయం అయినా అందిస్తాము అని ప్రోత్సహించారు.

# దేశ భవిష్యత్తు బాలికలదే ...





### తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్

### ఆడపిల్లల భవిష్యత్తుకు పునాదులు వేద్దాం

**జూపాడుబంగ్లా :అక్టోబర్: 23: (నంది పత్రిక)** ఆడపిల్లల్ని చదివిద్దాం, భావితరాల ఉత్తమ భవిష్యత్తుకు పునాదులు వేద్దామని తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ పేర్కొన్నారు. గురువారం కస్తూర్బా స్కూల్లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఐసిడిఎస్, వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎంఈఓ చిన్న మద్దిలేటి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ ఆడ పిల్లల హక్కులు నిత్యజీవితంలో ఎదుర్కొంటున్న సవాళ్ల సమస్యల గురించి చర్చించితగు చర్యలు తీసుకునేందుకు ఏటా ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహిస్తుందని చెప్పారు. బాధితులకు సాధికారతతో పాటు సమానత్వ సాధనకు ఈ నినాదం ప్రోత్సహిస్తుందని చెప్పారు. బాలికల సాధికారత కోసం వారి ఆరోగ్యం పోషకాహారం చదువు హింస నుంచి లైంగిక దోపిడీ నుండి రక్షణ బాధ్యత స్వేఛ్ఛ వీటిపై ప్రభుత్వాలు సమాజము సంస్థలు క ృషి చేయవలసిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలను ఏ దశలోనూ ప్రోత్సహించకూడదని చెప్పారు. బాలికల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. బాలికల హక్కుల పరిరక్షణ కుటుంబము నుండే ప్రారంభం కావాలిన్నారు. చదువుకునే స్వేఛ్ఛనాణ్యమైన విద్య నైపుణ్యాలు బాలికలకు అందుబాటులో ఉన్నప్పుడే బాలికల భవిష్యత్తు అభివ ృద్ధి పథకంలో చూడగలమని తెలిపారు. ఎంఈఓ చిన్న మద్దిలేటి మాట్లాడుతూ బాలికలు అక్షరమును ఆసరాగా చేసుకుని హక్కుల సద్వినియోగం వివక్ష రూపుమాపే దశగా అవగాహన అవసరమని బాలికలకు వివరించారు. అనంతరం ఆడబిడ్డ రక్షణ- అందరి బాధ్యత స ృష్టికి మూలం ఆడబిడ్డ ప్రగతికి చిహ్నం అన్నారు. రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ నాగన్న మాట్లాడుతూ బాలికలకు సామాజికంగా, ఆర్థికంగా, మానసికముగా, భరోసాని ఇవ్వాలని పిలుపునిచ్చారు. బాలల హక్కులు, బాలికల సంరక్షణ సామాజిక బాధ్యత అని అన్నారు. బాలికలకు రక్షణ కల్పించడంతోపాటు వారికి చక్కని చదువు ఆరోగ్యము అందించాలని, వారి సంక్షేమానికి క ృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వీఆర్వో వీఆర్వో ప్రవీణ్, హెల్త్ సూపర్వైజర్ మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్ అనురాధ, నిర్మలమ్మ, అంగన్వాడి వర్కర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్రథమ చికిత్స సిపిఆర్ పై అవగాహన





**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 23 . (నంది పత్రిక ):**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ మరియు గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో బొమ్మల సత్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్రథమ చికిత్స, సీపిఆర్ పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ గగన్ విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కల్పించగా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యురాలు నెరవాటి హాస్పిటల్ ప్రముఖ స్త్రీ ప్రసూతి వ్యాధి నిపుణురాలు డాక్టర్ అరుణ కుమారి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ఆరోగ్యం మరియు పలు సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. రెడ్ క్రాస్ సభ్యురాలు మాజీ రోటరీ ఇన్నర్ విల్ చైర్పర్సన్ వసుంధర ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించగా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెడ్ క్రాస్ క్లైమేట్ ఆక్షన్ బ ృందం సభ్యులు, రెడ్ క్రాస్ డిఎఫ్ఓ సమీ తదితరులు సహకరించారు వసుంధర మాట్లాడుతూ రెడ్ క్రాస్ లో విద్యార్థులకు అవగాహన కల్పించే అన్ని సామాజిక అంశాలకు తన తోడ్పాటును అందిస్తానన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అరుణ కుమారి మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా బ్రాంచ్ మరియు నెరవాటి హాస్పిటల్ సంయుక్త సహకారంతో ఇతర స్వచ్ఛంద సహకారం కూడా తీసుకొని నంద్యాల జిల్లా ప్రజలకు సిపిఆర్ ప్రథమ చికిత్స అవగాహన కల్పించడానికి ఒక ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని తెలియజేశారు. సందర్భంగా డాక్టర్ గగన్ ని డాక్టర్ అరుణకుమారి ని వసుంధర ని కళాశాల ఉపాధ్యాయులు సత్కరించారు.



# అకాలవర్షం... అన్నదాతలకు కష్టం



### -వేల క్వింటాల్లో మొక్కజొన్న దాన్యం నీటిపాలు

### -దాన్యాన్ని కాపాడుకొనేందుకు రైతన్నల తిప్పలు

### -మండలంలో 166 మి.మీల వర్షపాతం నమోదు

**కొత్తపల్లి - నంది పత్రిక :** రైతన్నలు మండలంలోని ఎర్రమరం ముసలిమురుగు, గుమ్మదాపురం, సింగరాజుపల్లె, శివపురం, లింగాపురం. గోకవరం, ఎదురుపాడు, కొక్కెరంచ దుద్యాల నందికుంట, బావాపురం, వీరాపురం గ్రామాలతో పాటు కొత్తపల్లి గ్రామంలో సుమారు 4500 హెక్టార్లలో మొక్కజొన్నను సాగుచేశారు. పంటకాలం పూర్తి కావడంతో పంటకోతలు చేసుకొని దాన్యాన్ని అమ్ముకొనేందుకు అర బెట్టారు. ఇది ఇలా ఉంటే గురువారం తెల్లవారు జామునుంచి జోరుగా వర్షం కురుస్తుంది. ఈ ఆకాలవర్షంతో అన్నదాతలకు ఆపార కష్టం వచ్చింది. మండలంలో 16.6 మి.మీల వర్షపాతం నమోదు అయింది. దీంతో ఆరబోసిన ధాన్యం వేల క్వింటాలలో నీటిపాలు అయిందని కర్షకులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. దాన్యాన్ని కాపాడుకొనేందుకు నానా తిప్పలు పడుతున్నారు. చార్పలిన్ పట్టలపై ఉన్న నీటిని పారకలతో, డబ్బాలతో దాన్యం రైతన్నలు తొలగిస్తున్నారు. అదేవిధంగా పట్టల చుట్టూ వర్షపు నీరు నిలువ ఉండకుండా కాల్వలు తీసుకుంటున్నారు. ఏలా కాపాడుకోవాల్లో తెలియని అయోమయ స్థితిలో రైతలు కొట్టుమిట్టాడుతున్నారు. తడిచిన దాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని ఆర్థిస్తున్నారు. గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయకపోతే చావులే శరణ్యమని అన్నదాతలు ఆవేదన వెల్లబుచ్చుతున్నారు. ఇటు రబీ సీజనక్కు ముందుగా వేసుకొన్న మినుము మొలకెత్తుతున్న తరుణంలో పొలాల్లో నీరు నిలిచి పంట దెబ్బతినే స్థితికి చేరుకుంటుంది ఆకాల వర్షంతో రైతన్నల కష్టం అంతా ఇంతకాదు అన్న చందంగా తయారైంది.. గిట్టుబాటు ధర కల్పించాలి క ృష్ా?రెడ్డి కొత్తపల్లి గ్రామ రైతు నేను 16 ఎకరాల్లో మొక్కజొన్న సాగుచేశాను. కొంత కోసుకొని అరబెట్టుకున్నా కొంత



పొలం ఇంకా కోయలేదు. ఈ వర్షంతో ఆటు కోసుకున్న దాన్యం కోయని కంకులు రెండు వైపులు దెబ్బతింటున్నాయి. వర్షంలో తడితే బ్యాం దెబ్బతింటుందేమో అన్న భయం ఉంది. తెలురూపాలు పైగా ఖర్చు పెట్టినా అంత అంతమాత్రమే దిగుబడి వచ్చింది. దీనికితోడు దళారులు 1900 రూపాయాలకే అడుగుతున్నారు. ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి మమ్మల్ని అదుకోవాలి. తడిచిన దాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి దావ్యాన్ని కొనాలి.



## శ్రీశైలం దేవస్థానంలో హుండీల లెక్కింపు





**శ్రీశైలం ప్రతినిధి అక్టోబర్ 23(నంది పత్రిక)** (23.10.2025)న జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి మొత్తం రూ 4,08,69,958/- నగదు రాబడిగా లభించింది. ఇందులో హుండీల ద్వారా రూ. 3,97,30,582,/-లు మరియు అన్నప్రసాద వితరణ హుండీల ద్వారా రూ. 11,39,376 /-లు మొత్తం వెరసి రూ 4,08,69,958/- లు లభించాయి. కాగా ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 35 రోజులలో (18.09.2025 నుండి 22.10.2025 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే అన్నప్రసాద వితరణ హుండీల రాబడిని భక్తులు ( 27.06.2025 నుండి 22.10.2025 వరకు ) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 639 గ్రాముల 500 మిల్లీగ్రాముల బంగారు, 3 కేజీల 480 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 363 %--% యుఎస్ఏ డాలర్లు, 30 %--% యు.ఏ.ఈ దిర్హామ్స్ , 1 %--% కువైట్ దినార్, 5 %--% సౌదిరియాల్స్ , 1 - కత్తార్ రియాల్స్, 62- సింగపూర్ డాలర్లు, 40 - కెనడియన్ డాలర్లు , 20 %--% ఇంగ్లాడ్ పౌండ్స్ 27 %--% మలేషియా రింగిట్స్ , 200 %--% ఓమన్ బైసా, 6,20,000 %--% కొరియా ఓన్స్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.



## భూమాత రక్షణ కార్యక్రమం ద్వారా మిశ్రమ పంటల సాగు విధానం, ఎరువుల సమర్థ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించండి



### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక.**...భూమాత రక్షణ కార్యక్రమం ద్వారా మిశ్రమ పంటల సాగు విధానం, ఎరువుల సమర్థ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ భూమాత రక్షణ కార్యక్రమానికి సంబంధించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుస్థిర వ్యవసాయ పద్ధతులు భూమి ఆరోగ్య పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం భూమాత రక్షణ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు.. ఈ కార్యక్రమం ద్వారా ఎరువుల వినియోగం, పంటల సాగు విధానం తదితర అంశాలపై అవగాహన కలిగించాలని కలెక్టర్ ఆదేశించారు.. ఇందుకోసం షెడ్యూల్ ను రూపొందించుకుని అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. రసాయన ఎరువుల వినియోగం ఎక్కువగా ఉన్న కనీసం 100 గ్రామపంచాయతీలను గుర్తించి, ఆ గ్రామాల్లో రసాయన ఎరువులను ఎక్కువగా వినియోగించడం వల్ల కలిగే అనర్థాలు, ఎరువుల సమర్థ వినియోగంపై అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఎరువుల దుర్వినియోగం, అక్రమ తరలింపు పై గట్టి నిఘా ఉంచి, అందుకనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. సబ్ డివిజనల్ స్థాయి, గ్రామపంచాయతీ స్థాయిలో భూమాత రక్షణ కమిటీలను ఏర్పాటు చేసి ఎరువుల వినియోగం తగ్గించేలా మార్గ నిర్దేశనం చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే మిశ్రమ పంటల సాగు విధానంపై కూడా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. ఒకటి కంటే ఎక్కువ పంటలు పండించడం వల్ల రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని, నేల వనరులు సమర్థవంతంగా వినియోగించబడతాయని కలెక్టర్ తెలిపారు.. వీటితోపాటు నాణ్యమైన విత్తన రకాలు, ప్రక ృతి వ్యవసాయం, వ్యవసాయం లో సాంకేతికత ఉపయోగం తదితర అంశాలపై కూడా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి జడ్పీ సీఈవో నాసర రెడ్డి, క ృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ రాఘవేంద్ర చౌదరి, ప్రక ృతి వ్యవసాయం డిపిఎం మాధురి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ కుమార్ పాల్గొన్నారు.




## కార్తీకమాస ప్రత్యేక పూజలు



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని శివపురం గ్రామానికి కూట వేతంత దూరంలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన కొలనుభారతి క్షేత్రంలో అమ్మవారికి కార్తీక మాసం సందర్భగా ఆలయ పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఛారుఘోషిణి నదిజలాలతో అభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన, మంగళహారతి వంటి విశేష పూజలు జరిపించారు. అమ్మవారికి కార్తీక మాస పూజలు చేసేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి దర్శించుకున్నారు. అదేవిధంగా మండలంలోని ఆయా గ్రామాలలోని ఆలయాల్లో మహిళలు, యువతులు కార్తీక మాస పూజలు చేసుకొన్నారు.

## ఆధార్ క్యాంపు తనిఖీ -ఎంపీడీఓ మేరీ



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని దుద్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు గురువారం విద్యార్థులకు నిర్వహించిన స్పెషల్ ఆధార్ క్యాంపును ఎంపీడీఓ మేరి తనిఖీ చేశారు. ముందుగా ఏవిధంగా ఆన్లైన్లో వివరాలు ఏలా నమోదు చేస్తున్నారు అన్న విషయాలను తనిఖీ చేశారు. ఎటువంటి తప్పులు దొర్లకుండా విద్యార్థుల పూర్తి వివరాలు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ క్యాంపు నందు 18 మంది విద్యార్థులు వారి ఆధార్ కార్డులను అప్డేట్ చేయించుకున్నారన్నారు. ఇతర గ్రామాలలో నిర్వహించే క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నింపాలి





## త్రాగునీటి ఎద్దడి నివారణకు కార్యాచరణ రూపొందించండి.

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

కర్నూలు , నంది పత్రిక.....జిల్లాలోని అన్ని మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నీటితో నింపే చర్యలు తీసుకోవాలని, అలాగే వేసవిలో నీటి ఎద్దడి నివారణకు కార్యాచరణ రూపొందించవలసిందిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ కానారేన్స్ హాల్ లో ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, హెచ్ ఎన్ ఎస్ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ... డిసెంబర్ 15 తేదీ తరువాత నుండి తుంగభద్ర డ్యాం గేట్ల కు మరమ్మత్తు పనులు నిర్వహించే అవకాశం ఉన్నందున జిల్లాకు కేటాయించిన నీటిని సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 35 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు మరియు 67 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను వెంటనే నీటితో నింపే చర్యలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వాటి ప్రస్తుత నీటి సామర్థ్యం, ఏ సమయానికి నింపే చర్యలు పూర్తి అవుతాయి అన్న వివరాలతో నివేదిక ఇవ్వాలన్నారు.. ప్రస్తుతం తుంగభద్ర డ్యాం నుండి నీటి సరఫరా జరుగుతూ ఉన్నందువల్ల కర్నూలు, గూడూరు, ఎమ్మిగనూరు మున్సిపాలిటీలకు త్రాగునీటి సమస్య ఉండదని ఇరిగేషన్ ఎస్ఈ , హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ లు జిల్లా కలెక్టర్ కు వివరించారు. కర్నూలు జిల్లాకు కేటాయించిన నీటిలో డిసెంబర్ మాసం నుండి డ్యామ్ ద్వారా రావలసిన 5 టీఎంసీలు నీరు, ఎల్. ఎల్.సి ద్వారా రావలసిన 5 టీఎంసీల నీటిని మన జిల్లా అవసరం మేరకు డ్యామ్ గేట్ల రిపేరీ సమయంలో రెండు విడతలుగా మొత్తం 10 టీఎంసీల నీటిని విడుదల చేయించుకోవలసిన అవసరం ఉంటుందని జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ నీటిని జిల్లా పశ్చిమ ప్రాంతానికి వినియోగించుకునే వెసులుబాటు ,అవసరం ఉంటుందని కలెక్టర్ కు తెలిపారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ కర్నూలు ,గూడూరు ,ఎమ్మిగనూరు ,ఆదోని మున్సిపల్ కమిషనర్లతో వీడియో కానారేన్స్ ద్వారా మాట్లాడి వారి నీటి అవసరాలు గురించి ఆరా తీశారు.ఆదోని మున్సిపాలిటీకి తుంగభద్ర నీటిని సరఫరా చేసేందుకు వీలుగా ఆదోని ఎస్ఎస్ ట్యాంకు కు జరుగుతున్న మరమ్మతులను వేగంగా పూర్తి చేసే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

తుంగభద్ర డ్యాం మరమ్మతుల సమయంలో నీటి విడుదలకు తీసుకొనవలసిన చర్యలపై రాష్ట్ర స్థాయి అధికారులకు జిల్లా కలెక్టర్ ద్వారా లేఖ తయారు చేసి పంపే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జూన్ నెలాఖరు వరకు జిల్లా కు సాగునీటికి, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా తీసుకొనవలసిన చర్యలపై సమగ్ర నివేదికల ను సమర్పించవలసిందిగా ఎస్ఈ లను ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి , ఇరిగేషన్ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి , హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ పాండురంగయ్య , కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ , కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్ , డ్వామా పిడి వెంకటరమణయ్య , ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్ , డిపిఓ భాస్కర్ , మున్సిపల్ డెప్యూటీ ఇంజనీర్ క ృష? మొదలగువారు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పథకాలు సమర్ధ వంతంగా అమలు చేసేందుకు స్పెషల్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎ. సిరి



కర్నూలు, నంది పత్రిక.....జిల్లాలో ఆరోగ్యం, విద్య, సంక్షేమ వసతి నిలయాలు, మహిళా సంక్షేమ శాఖ, శానిటేషన్ ల నిరంతర పర్యవేక్షణకు ప్రత్యేక కంట్రోల్ (ఫిర్యాదుల విభాగం) రూమ్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన స్పెషల్ కంట్రోల్ రూంను జిల్లా కలెక్టర్ సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల నిరంతర పర్యవేక్షణకు, సంబంధిత విభాగాల పథకాల అమలులో ఫిర్యాదులను స్వీకరించి, వాటి సత్వర పరిష్కారం కోసం కంట్రోల్ రూం ను ఏర్పాటు చేశామని, ఇందు కోసం సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు. సీఈఓ సెట్కూరు డా.కె.వేణుగోపాల్ ను ప్రత్యేక కంట్రోల్ (ఫిర్యాదుల విభాగం) రూమ్ కు నోడల్ అధికారిగా నియమించామన్నారు.కంట్రోల్ రూం లో విధులు కేటాయించిన సిబ్బందికి శుక్రవారం మధ్యాహ్నం, శనివారం శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.. కంట్రోల్ రూమ్ సిబ్బంది ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటారన్నారు.. సిబ్బంది అంకిత భావం తో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఆరోగ్యం, విద్య, సంక్షేమ హాస్టళ్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ, శానిటేషన్ ల కు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 4299 ద్వారా సంప్రదించాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో డీఆర్వో వెంకట నారాయణమ్మ, సెట్కూరు సీఈఓ డా.కె.వేణుగోపాల్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ బి.సి., ఎస్. సి, ఆనంద నిలయం హాస్టల్స్ , కలెక్టర్ ఆఫీస్ కాంపౌండ్ , ఆకస్మికంగా తనిఖీ

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి




కర్నూలు నంది పత్రిక......జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా జడ్జి శ్రీ జి. కబర్ధి సూచనల మేరకు కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి గురువారం కర్నూలు కలెక్టర్ ఆఫీస్ నందు గల ప్రభుత్వ బి.సి., ఎస్. సి, ఆనంద నిలయం హాస్టల్స్ ను ఆకస్మికంగా సందర్శించి ఆ హాస్ట ల్స్ లోని సౌకర్యాలు, ఆహారం నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించి వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకొన్నారు. పిల్లల రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. అధిక వర్షాల కారణంగా హాస్టల్ లో పిల్లలు తాగే డ్రింకింగ్ వాటర్ పరిశుభ్రంగా ఉండాలని అలాగే సీజనల్ వ్యాధులు రాకుండా మెడికల్ కిడ్స్ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. సాయంత్రం పూట వారికి అందించే స్నాక్స్ ను విద్యార్థులతో కలిసి జడ్జి తిని విద్యార్థులతో ఇంటర్ యాక్ట్ కావడం జరిగింది . జిల్లా న్యాయ సేవ కర్నూలు వారి ఆధ్వర్యంలో పిల్లల మనోవికాసం కొరకు మూడు హాస్టళ్లకు సప్లై చేసిన మూడు టీవీలను సరైన రీతిలో విద్యార్థులు ఉపయోగిస్తున్నార లేదా అనీ పరిశీలించారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించారు. ఏవైనా లోపాలు ఉంటే వాటి మీద అవసరమైన చర్యలు తీసుకోవడానికి సంబంధిత ఉన్నత అధికారుల ద ృష్టికి తీసుకొనివేళతాము అని తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు ఉచిత న్యాయ సహాయం కోరువారు లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నంబర్-15100 ఉపయోగించుకోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, బి సి, యస్ సి, ఆనంద నిలయం హాస్టల్స్ వార్డెన్స్ సులోచన, శైలజ,రజని పాల్గొన్నారు.



# నిజాం ఆస్తులపై కోర్టు కీలక నిర్ణయం

ఏడో నిజాం నవాబ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్‌కు చెందిన వేల కోట్ల రూపాయల విలువైన రాజమహల్ల పంపకాల వివాదంలో ఆయన వారసులకు కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ ఆస్తుల పంపకాలపై దాఖలైన దావాను కొట్టివేయాలని కోరుతూ ఎనిమిదో నిజాంగా గుర్తింపు పొందిన ముఖరం జా కుమారుడు అజ్మత్ జా, కుమార్తె షెకర్ జా దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌ను హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు గురువారం తోసిపుచ్చింది. దీంతో అసలు కేసులో పూర్తిస్థాయి విచారణకు మార్గం సుగమమైంది. ఏడో నిజాం మనవళ్లలో ఒకరైన నవాబ్ నజఫ్ అలీ ఖాన్, తన తాత ఆస్తులను వారసులందరికీ పంచాలని కోరుతూ 2021లో ఈ దావా వేశారు. ఫలక్‌నుమా ప్యాలెస్, చౌమహల్లా ప్యాలెస్, పురానీ హవేలీ, కింగ్ కోఠి ప్యాలెస్‌తో పాటు ఊటీలోని హేర్‌వుడ్ అండ్ సెడార్స్ బంగ్లా వంటి ఐదు చారిత్రక ఆస్తుల పంపకం జరగాలని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ ఆస్తుల ప్రస్తుత విలువ రూ.10,000 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. ఈ కేసును విచారణకు స్వీకరించవద్దని అజ్మత్ జా, షెకర్ జా కోర్టును ఆశ్రయించారు. అయితే నజఫ్ అలీ ఖాన్ తరఫు న్యాయవాది తమ వాదనలు వినిపిస్తూ, ఏడో నిజాం చట్టబద్ధమైన వారసుడిగా పిటిషనర్‌కు పూర్వీకుల ఆస్తులపై హక్కు ఉందని తెలిపారు. ఆస్తుల యాజమాన్యం, వాస్తవాధీనం, విలువ వంటి అంశాలను పూర్తిస్థాయి విచారణ ద్వారానే తేల్చగలమని వాదించారు. ఈ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం, మధ్యంతర పిటిషన్‌ను కొట్టివేసి, అసలు దావా విచారణకు అనుమతించింది. 1967 ఫిబ్రవరి 24న ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ మరణించిన తర్వాత, భారత ప్రభుత్వం ఆయన మనవడు ముఖరం జాను వారసుడిగా గుర్తించింది. అయితే, నిజాం ప్రైవేట్ ఆస్తులను ఇస్లామిక్ షరియత్ చట్టం ప్రకారం ఆయన 34 మంది సంతానానికి సమానంగా పంచాలని, కేవలం ఒకే వ్యక్తి ఆస్తులను అనుభవించడం సరికాదని నజఫ్ అలీ ఖాన్ వాదిస్తున్నారు.

# ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ లద్వారా రుచికరమైన ఆహారాన్ని అందించాలి



## అధికారులు ప్రతిరోజు క్యాంటీన్ లను తనిఖీ చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.

కర్నూలు , నంది పత్రిక.....ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ల ద్వారా రుచికరమైన ఆహారాన్ని అందించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఆదేశించారు.గురువారం ఉదయం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్ లు, సంబంధిత అధికారులతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ లో టిఫిన్, భోజన నిర్వహణ గురించి ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ ద్వారా ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను సేకరిస్తోందని, లోపాలు లేకుండా చూడాలని, అన్న క్యాంటీన్ ల ద్వారా నాణ్యమైన భోజనం తో పాటు పరిశుభ్రత పాటించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజు అన్న క్యాంటీన్లను తనిఖీ చేసి భోజన నాణ్యతను తనిఖీ చేస్తున్నారా లేదా? మున్సిపల్ కమిషనర్ ల తో ఆరా తీశారు. మున్సిపల్ కమిషనర్ లు మాట్లాడుతూ... ప్రతిరోజు అన్న క్యాంటీన్ తనిఖీ చేసి నాణ్యతను పరిశీలిస్తున్నామని తెలిపారు . ఐవిఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్‌లో వచ్చిన కొన్ని లోపాలపై స్పందిస్తూ.. శానిటేషన్ లోపాలున్న చోట్ల తక్షణం పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని అన్న క్యాంటీన్ లు శు భ్రత, ఆహార నాణ్యత, రుచిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.సమావేశం అనంతరం ఇస్కాన్ వారి హరే క ృష? మిషన్ ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రజలు అన్న క్యాంటీన్ భోజనంపై తమ అభిప్రాయాలను ప్రత్యక్షంగా మరియు ఐవీఆర్ఎస్ వ్యవస్థ ద్వారా తెలియజేశారని పేర్కొన్నారు. జనాభిప్రాయాల ప్రకారం సాంబారు చిక్కగా లేకపోవడం, కొద్దిగా కారంగా ఉంటే రుచికరంగా ఉంటుందని, కూరల్లో కాయగూరలు తక్కువగా ఉన్నాయని, భోజనం సరిపోయేంత పరిమాణంలో అందించాలని సూచనలు వచ్చినట్లు వివరించారు.. ఈ అంశాలపై తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు రుచికరమైన ఆహారాన్ని అందించాలని ఇస్కాన్ హరే క ృష? మిషన్ ప్రతినిధులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరల్ ఖమర్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ వీడియో కానారేన్స్ ద్వారా ఆదోని మున్సిపల్ కమిషనర్ క ృష?, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, గూడూరు ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ లు పాల్గొన్నారు.



# కర్నూలు నగరానికి తాగునీటి సమస్య రాకుండా చూడాలి



## సుంకేసుల డ్యాం ను పరిశీలించిన

### జిల్లా కలెక్టర్ డాక్టర్. ఏ. సిరి

కర్నూలు నంది పత్రిక......కర్నూలు నగరానికి తాగునీటి సమస్య రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్. ఏ. సిరి అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ సుంకేసుల డ్యాం ను పరిశీలించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ డ్యాం నీటి నిల్వ సామర్థ్యం, గేట్ల నిర్వహణ, ఇన్ఫ్లో, అవుట్ఫ్లోవివరాలను ఇరిగేషన్ ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలంలో కర్నూలు నగరానికి త్రాగునీటి కొరత రాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. డ్యాం కు ఏవైనా మరమ్మతులు అవసరమైతే తమ ద ృష్టికి తీసుకురావాలని, ప్రభుత్వానికి పంపించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అలాగే భారీ వర్షాల కారణంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ వివరాలను తమకు తెలపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ కు మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను పరిశీలించారు..స్టోరేజ్ సామర్థ్యం,.ఇతర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్టోరేజ్ సామర్థ్యం 0.15 టీఎంసీగా ఉందని, 1998 సంవత్సరంలో నిర్మించబడిందని తెలిపారు. గతంలో ఈ ట్యాంక్ ద్వారా కర్నూలు నగరానికి దాదాపు నాలుగు నెలలపాటు తాగునీరు సరఫరా చేసేవారని, అయితే ప్రస్తుతం నగర జనాభా 6.18 లక్షలకు పెరగడంతో, ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నిల్వతో ఒక నెల వరకు మాత్రమే తాగునీరు సరఫరా చేయగలమని చెప్పారు. అధికారులు ఈ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నింపడానికి సుంకేసుల డ్యామ్ తో పాటు గాజులదిన్నె డ్యామ్ నుండి కూడా నీటిని నిల్వ చేసుకునే అవకాశముందని తెలిపారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ అధికారులు ముందస్తు ప్రణాళికతో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా కొనసాగించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, ఇరిగేషన్ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి, హెచ్.ఎన్.ఎన్.ఎస్. ఎస్. ఎస్ ఈ పాండురంగయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ మనోహర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మనోహర్, తహశీల్దార్ (అర్బన్) రమేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో.. అధికారులు అప్రమత్తంగా ఉండాలి..!

## టెలికాన్ఫరెన్స్ ద్వారా క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ 08562 - 246344 ఏర్పాటు



**కడప,చీఫ్ బ్యూరో అక్టోబర్ 23 :నంది పత్రిక** రాష్ట్ర వ్యాప్తంగా తుఫాన్ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అన్ని శాఖల అధికారులను.. జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో పరిస్థితులపై.. జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ జిల్లా స్థాయి, క్షేత్ర స్థాయి అధికారులతో గురువారం టెలి కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పంట నష్టం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందరరేగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ.. మండలాల వారీగా చెరువు కట్టలు, కాలువ గత్తుల పరిరక్షణపై ద ృష్టి పెట్టాలని, వాగులు, వంకలు, కుంటల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు మొదలు నియోజకవర్గ, మండల, సచివాలయ, గ్రామ స్థాయి వరకు ప్రతి అధికారి సిబ్బంది వారి వారి ప్రధాన కార్య స్థానాలలో అందు బాటులో ఉండాలని ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన పంటల సాగు చేసే రైతులను అప్రమత్తం చేయాలని పంట నష్టం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ద ృష్టి రైతులను అప్రమత్తం చేయాలని వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. ఎక్కడా పాడి సంరక్షణకు, పశు నష్టం జరగకుండా పశు సంవర్ధక సహాయకులు బాధ్యత వహించాలని పశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు.విద్యుత్ శాఖ అధికారులు వర్షాల కారణంగా విద్యుత్ అంతరాయం అయితే.. వెంటనే దానిని పునరుద్ధరించేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విపత్తు సమయంలో ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది మరింత బాధ్యతతో వారి విధులను నిర్వర్తించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి జిల్లాలోని అన్ని ఏరియా ఆసుపత్రులు, పీహెచ్ సిలలో సకాలంలో డాక్టర్లు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అందుబాటులో ఉండాలని అవసరమైన మందులను అందుబాటులో ఉండాలని.. జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో అత్యవసర సహాయ సమాచార నిమిత్తం 08562 - 246344 కంట్రోల్ రూమ్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే పైన తెలిపిన జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ లేదా ఆయా మండలాల తహసీల్దార్ కార్యాలయానికి కానీ ఫోన్ ద్వారా తెలియజేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సూచించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



**కర్నూలు నంది పత్రిక......** నగర ప్రజల సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. గురువారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన "డయల్ యువర్ కమిషనర్" కార్యక్రమంలో మొత్తం 36 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత విభాగాధికారులు నమోదు చేసుకుని, పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఎంఈలు శేషసాయి, మనోహర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, డిసిసి వెంకటరమణ, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సూపరింటెండెంట్లు సుబ్బన్న, వాజిద్, మంజూర్ బాష తదితరులు పాల్గొన్నారు.

**ప్రజల నుంచి వచ్చిన కొన్ని ఫిర్యాదులు:** 1. టెలికం నగర్: రహదారుల మరమ్మతులు చేపట్టాలని శాంతి కుమారి అభ్యర్థించారు. 2. స్పీకర్ సెక్షన్ కాలనీ: పిచ్చి మొక్కలు, వీధిదీపాల సమస్యలపై ఉప్పరి రవి ఫిర్యాదు చేశారు. 3. రాజ భోజనం హోటల్ పరిసరాలు: సిసి రోడ్ నిర్మించాలని హేమలత సుబ్రహ్మణ్యం కోరారు. 4. జయరాం నగర్: సిసి రహదారి నిర్మించాలని లీలా మోహన్ వినతిపత్రం సమర్పించారు. 5. ప్రకాశ్ నగర్: కుక్కల బెడదపై అర్సియా భాను ఫిర్యాదు చేశారు.

# పోచారం కాల్పుల కేసుపై రాచకొండ సీపీ ఏమన్నారంటే..



**హైదరాబాద్ చీఫ్ బ్యూరో, అక్టోబర్ 23: నంది పత్రిక** పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కాల్పుల కేసును 12 గంటల్లోనే చేధించామని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. యమ్నంపేట్ వద్ద అక్టోబర్ 22న సాయంత్రం కాల్పుల్లో గో రక్షక్ కార్యకర్త బిడ్ల ప్రసాంత్ అలియాస్ సోను సింగ్ తీవ్రంగా గాయపడ్డారన్నారు. గో రక్షక్ దళ్ కార్యకర్త ప్రశాంత్‌పై కాల్పులు జరిపిన నిందితులను అరెస్ట్ చేశామని తెలిపారు. ప్రధాన నిందితుడు %ూ%1 మొహమ్మద్ ఇబ్రాహీం ఖురేషీని అరెస్టు చేశామని... అలాగే సహ నిందితులు %ూ%3 కురువ శ్రీనివాస్, %ూ%4 హసన్ బిన్ మోసిన్‌లను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. మరో నిందితుడు %ూ%2 హనీఫ్ ఖురేషీ పరారీలో ఉన్నాడన్నారు. ఇబ్రాహీం.. పశువుల రవాణా వ్యాపారం చేస్తున్నాడని.. గోవుల అక్రమ రవాణా బయటపెట్టాడని ప్రశాంత్‌పై నిందితులు కక్ష పెట్టుకున్నారన్నారు. నిందితుడు ఇబ్రాహీం, బాధితుడు సోను సింగ్‌కు గతంలో పరిచయం ఉందని చెప్పారు. దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. ఇబ్రాహీం 12 సంవత్సరాలుగా పశువుల రవాణా వ్యాపారం చేస్తున్నాడని.. ప్రశాంత్ గతంలో 6 సార్లు పశువుల అక్రమ రవాణా అడ్డుకున్నాడని తెలిపారు. దాంతో ఇబ్రాహీంకు 1 కోటి రూపాయల నష్టం వచ్చిందన్నారు. ఈ క్రమంలో సోనూ సింగ్ అలియాస్ ప్రశాంత్‌పై ఇబ్రాహీం కక్ష పెంచుకున్నాడన్నారు సీపీ. పశువులను రవాణా చేసుకోవాలంటే 5 లక్షలు ఇవ్వాలని ప్రశాంత్ డిమాండ్ చేశాడని నిందితులు చెబుతున్నారని.. దీనిపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నామని రాచకొండ సీపీ తెలిపారు. నిందితుడు శ్రీనివాస్.. సెటిల్ చేసుకుందాం, మాట్లాడుకుందామని చెప్పి ప్రశాంత్‌ను స్పాట్‌కు రప్పించాడని... మాట్లాడుకుందామని పిలిచి ఫైరింగ్ చేసి పారిపోయారన్నారు. పిస్టల్‌ను ఛత్తీస్‌గఢ్‌లో కొనుగోలు చేసినట్టు తమ దర్యాప్తులో తేలిందన్నారు. నిందితులు వాడిన వెహికల్ సీజ్ చేశామని... ఒక పిస్టల్, మూడు సెల్ ఫోన్స్ సీజ్ చేశామని తెలిపారు. ప్రస్తుతం ప్రశాంత్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ఈ ఏడాది రాచకొండ కమిషనరేట్ పరిధిలో 5110 పశువుల్ని ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సంవత్సరం పశువుల అక్రమ రవాణాకు సంబంధించి ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేసినట్లు రాచకొండ సీపీ సుధీర్ బాబు పేర్కొన్నారు..

## దేశ భవిష్యత్తు బాలికలదే.

## ఆడపిల్లల భవిష్యత్తుకు పునాదులు వేద్దాం.





**సిరివెళ్ల(నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి హైస్కూల్ నందు ఆడపిల్లల్ని చదివిద్దాం బావి భారతల ఉత్తమ భవిష్యత్తుకు పునాదులు వేద్దామని ఐసిడిఎస్ అంగన్వాడి టీచర్లు పేర్కొన్నారు. గురువారం నాడు స్థానిక వీరారెడ్డి పల్లె హై స్కూల్ నందు అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఐసిడిఎస్ అంగన్వాడి టీచర్లు మరియు విద్యాశాఖ టీచర్లు వైద్య ఆరోగ్యశాఖ ఆశా వర్కర్లు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ ఆడపిల్లల హక్కులు నిత్యజీవితంలో ఎదుర్కొంటున్న సవాల సమస్యల గురించి చర్చించి తగు చర్యలు తీసుకునేందుకు హేత ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాలికల దినోత్సవం అని నిర్వహిస్తుందని చెప్పారు. బాల్య వివాహాలు ఏ దశలను ప్రోత్సహించకూడదని చెప్పారు. బాలికల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. బాలికల హక్కుల పరిరక్షణ కుటుంబం నుండే ప్రారంభం కావాలి అన్నారు. చదువుకునే స్వేఛానాణ్యమైన విద్య నైపుణ్యాలు బాలికకు అందుబాటులో ఉన్నప్పుడే బాలికల భవిష్యత్తు అభివ ృద్ధి పథంలో చూడగలమని తెలిపారు. అదేవిధంగా8, 9, 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కళావతి, సునంద, శాంతి మరియు ఆశ వర్కర్లు మహాలక్ష్మి, హసీనా, మరియు హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శానిటేషన్,, సెక్యూరిటీ గాడ్స్ సమస్యల ను పరిష్కరించాలని వినతిపత్రం.



**కర్నూలు నంది పత్రిక.....** కర్నూ లు ప్రభుత్వ సర్వజన వైద్యశాల, ప్రాంతీయ కంటి వైద్యశాల, మెడికల్ కాలేజీలో పనిచేస్తున్నటువంటి ఒప్పంద శానిటేషన్, సెక్యూరిటీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నేడు సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు కి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ము నేప్ప,నగర కార్యదర్శి జి చంద్రశేఖర్,ఉప ప్రధాన కార్యదర్శి టి. రామాంజనేయులు, ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు సెక్యూరిటీ గార్డ్ యూనియన్ కార్యదర్శి జి. ప్రణీత్,సుంకన్న, ప్రియాంక వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందరరేగా ఎస్. మునెప్ప మాట్లాడుతూ పాత శానిటేషన్ కాంట్రాక్టర్ నుండి కార్మికులకు రావలసినటువంటి 3 నెలల బకాయి జీతాలు ఇప్పించాలని,కార్మికులకు పీఎఫ్ డబ్బులు పెంచాలని అదేవిధంగా కొత్తగా వచ్చినటువంటి ఏజెన్సీ కాంట్రాక్టర్లు శానిటేషన్,, సెక్యూరిటీ, పేస్ట్ కంట్రోల్ కార్మికులకు జీవో నెంబర్ 138 ప్రకారం కార్మికులకు 18600,సూపర్వైజర్లకు 21 వేల వేతనము అమలు చేయాలని,,పిఎఫ్,,ఈఎస్ఐ సక్రమంగా చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపర్డెంట్ కి తెలిపారు. అలాగే కార్మికులకు 2 జతల యూనిఫారం, పనిముట్లు,సేఫ్టీ మెటీరియల్స్ అందజేయాలని వారు డిమాండ్ చేశారు.సూపర్డెంట్ హామీ.కార్మికులకు న్యాయం చేస్తానని ఏజెన్సీలో అగ్రిమెంట్ ప్రకారం పూర్తిస్థాయి సంఖ్యను కార్మికులను అప్పజెప్పాలని అదేవిధంగా పెండింగ్లో ఉన్న పాత కాంట్రాక్టు జీతాలకు సంబంధించిన బిల్లులను చెల్లించేందుకు క ృషి చేసి కాంట్రాక్టర్ తో జీతాలు చెల్లించేందుకు పిఎఫ్ డబ్బులు ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది..

## అరుదైన కాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బాలుడిని ఆదుకోరూ!



**అనంతపురం,చీఫ్ బ్యూరో అక్టోబర్ 23నంది పత్రిక** పాఠశాల గదిలో చదువుతూ స్నేహితులతో ఆడుతూ పాడుతూ గడపాల్సిన చిన్నతనాన్ని అరుదైన కాన్సర్ వ్యాధితో పడి విలవిలలాడుతున్నాడు ...అనంతపురం వేణుగోపాలనగర్ కుచెందిన కిరణ్ కుమార్,క్రిష? కుమారిలు 11' సంవత్సరాల బాలుడికి వచ్చిన రోగం నుండి తమ కొడుకును బతికించుకోవడానికి ఆ తల్లిదండ్రులు అలుపెరగని పోరాటం చేస్తున్నారు. ఇప్పటివరకు చేయించిన వైద్యంతో ఆర్థికంగా కుదేలైపోయిన వారు ఎవరైన దాతలు ఉంటే ఆదుకోవాలని కోరుతున్నారు. పదకొండు ఏళ్ల ఈ బాలుడికి ఎవ్వరికి రాకూడని కష్టం వచ్చింది. అరుదైన క్యాన్సర్ వ్యాధి బారినపడి విలవిలలాడుతోంది.. ఇప్పటికే చికిత్స కోసం లక్షలు ఖర్చుచేసి ఆర్థికంగా నలిగిపోయారు. ఇప్పుడు మరో రూ.20 లక్షలు అవసరమని వైద్యులు చెప్పడంతో ఏంచేయాలో దిక్కుతోచని పరిస్థితులో వారు ఆదుకునే చేతుల కోసం అర్థిస్తున్నారు. ఇప్పటికే బాబు చికిత్స కోసం తమవద్ద ఉన్నదంతా ఖర్చుచేయడంతో పాటు బంధువులు, స్నేహితుల వద్ద అప్పులు తీసుకొని వైద్యం చేయించినట్లు చెప్పారు. ఇకముందు చికిత్సకు తన వద్ద ఏమీలేదని, ఎవరైన దాతలు తమ బిడ్డను ఆదుకోవాలని దాతలు ముందుకు వచ్చి తమకు తోచినంత సాయం అందించి మీ విలువైన సాయం కోసం తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతూ అర్థిస్తున్నారు. మీకు సందేహాలు ఉంటే ఒక సారి తల్లిదండ్రులతో మాట్లాడి o918549941047 ఫోన్ పే చేయగలరని మనవి .

# సీజనల్ హాస్టల్ ప్రారంభం

**ప్యాపిలి, అక్టోబర్ 23.** మండలంలోని పాఠశాల విద్యార్థుల కోసం 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సీజనల్ హాస్టల్ ప్రారంభించడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ హాస్టల్‌ను మండలంలోని గుడిపాడు ప్రాంతంలో ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సీజనల్ హాస్టల్ ద్వారా విద్యార్థులకు మూడు నుండి ఆరు నెలలపాటు వసతి, భోజనం, విద్య వంటి సౌకర్యాలు అందించబడనున్నాయి. హాస్టల్ నిర్వహణ బాధ్యతలను ఎంపికైన ఎన్జీవోలకు అప్పగించనున్నారు. ఎంపిక ప్రక్రియను జిల్లా విద్యాశాఖ అధికారులు మరియు సంబంధిత విభాగాధికారులు నిబంధనల ప్రకారం సమీక్షించి నిర?యం తీసుకోనున్నారు. బాలుర విద్యాభివ ృద్ధి, హాజరు పెంపుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మండల విద్యాధికారులు వెంకటేశ్వర నాయక్ మరియు మహేశ్వర రెడ్డి తెలిపారు. సీజనల్ హాస్టళ్ల నిర్వహణలో ఆసక్తి ఉన్న,అర్హత కలిగిన వారు 2025 అక్టోబర్ 26వ తేదీ లోపు తమ దరఖాస్తులను సమర్పించవచ్చని అధికారులు సూచించారు.

## ఉద్యోగ మేళా కు స్పందన

## 158 మంది ఉద్యోగ అర్హత సాధించారు..సీడాప్

**బనగానపల్లె అక్టోబరు 23 నందిపత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివ ృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గురువారం బనగానపల్లె పట్టణం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో ఉద్యోగ మేళా నిర్వహించారు. ఈ ఉద్యోగ మేళాకు ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. లలిత, జిల్లా నైపుణ్యాభివ ృద్ధి అధికారి వి. శ్రీకాంత్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ డా. లిఎస్. గౌస్ , మరియు పి. ఉమామహేశ్వర రెడ్డి పాల్గొని ఉద్యోగం కోసం వచ్చిన అభ్యర్థులకు సూచనలు చేశారు. ఈ ఉద్యోగ మేళాలో 10 ప్రైవేట్ కంపెనీలు హ్యాపీ మైండ్స్ ఇండియా లిమిటెడ్, స్టాఫింగ్ టైటాన్ ప్రైవేట్ లిమిటెడ్, విజన్ ఇండియా, టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, హెటెరో ల్యాబ్స్, ఎస్‌బీఐ లైఫ్, యంగ్ ఇండియా, పుష్కల అగ్రోటెక్ లిమిటెడ్, డైకిన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మరియు జీఆర్ ఇన్‌స్ట్రాకెమ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు.ఉద్యోగ మేళాలో మొత్తం 348 మంది అభ్యర్థులు హాజరుకాగా, వారిలో 158 మంది ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగ అర్హత సాధించినట్లు జిల్లా నైపుణ్యాభివ ృద్ధి అధికారి వి. శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీడియస్యస్ మరియు సీడాప్ సిబ్బంది పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో రమణారెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ!



**అట్లూరు, అక్టోబర్ 23 (నంది పత్రిక):** అట్లూరు మండలంలోని సోమేశ్వరపురం గ్రామానికి చెందిన కొత్తపు మునిరెడ్డి గారి అల్లుడు నాగేళ్ల రమణారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలికి దెబ్బ తగిలి గాయపడ్డారు. విషయం తెలుసుకున్న బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ గారు రమణారెడ్డి గారి స్వగ ృహానికి వెళ్లి పరామర్శించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు పాపుదీపు మల్లికార్జున రెడ్డి గారు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మన్యం మహేశ్వర్ రెడ్డి గారు, కొండూరు సర్పంచ్ పాలకొండ సుధారాణి గారు, పెద్ద మునిరెడ్డి గారు, చిన్న మునిరెడ్డి గారు, ఖమ్మం వెంకటరమణారెడ్డి గారు, తమ్మలగుంది అల్ల వెంకటసుబ్బయ్య గారు, టీడీపీ సీనియర్ నాయకులు వేములూరు ఎర్రసాల క ృషా?రెడ్డి గారు, పోరుమామిళ్ల సింగిల్ విండో ప్రెసిడెంట్ జయ క ృషా?రెడ్డి గారు, అట్లూరు మండలం తెలుగు యువత అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి గారు, చిలిపి క ృషా?రెడ్డి గారు, బొగ్గుల సుబ్బారెడ్డి గారు, ఎర్రపల్లి కెవి సుబ్బారెడ్డి గారు, సాయిబాబా గారు, మేరెడ్డి శ్రీనివాసరెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వీల్ చైర్ మరియు ఎయిర్ బెడ్ విరాళం

### ఆసుపత్రి అడిషనల్ డిఎంఈ - సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు




**కర్నూలు నంది పత్రిక......** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రమేశ్ తల్లి అయిన రంగమ్మ చికిత్స పొందుతూ మ ృతి చెందారు. వారి జ్ఞాపకార్థంగా ఆసుపత్రికి వీల్ చైర్ మరియు ఎయిర్ బెడ్ విరాళంగా అందజేశారు.సామాజిక సేవా ద ృక్పథంతో ఆసుపత్రికి ఈ పరికరాలు అందజేయడం పట్ల మేము హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలుపుతున్నాము అని అన్నారు.ఈ విరాళంగా అందిన పరికరాలను ఎమర్జెన్సీ విభాగాలకు వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సిఎస్ఆర్ఎంఓ, డా.వెంకటరమణ, %వీ%.రమేశ్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేని వర్షానికి కూలిన ఇల్లు ఆదుకోవాలని తహసీల్దార్ కు వినతి





**బనగానపల్లె అక్టోబరు 23నందిపత్రిక** తుఫాన్ ప్రభావంతో బుధవారం తెల్లవారు జామునుండి ఎడతెరి లేకుండా కురిసిన వర్షానికి మండల పరిధిలోని అప్పలాపురం గ్రామానికి చెందిన షేక్. ఖాదర్ బీ ఇల్లు కూలిపోయింది. మట్టి మిద్దె కావడంతో వర్షానికి తడిసి కూలింది.కూళుతున్న సమయంలో ఖాదర్ బీ బయటికి రావడంతో ఆమెకు అపాయం తప్పింది. అయితే ఆమెకు ఉన్న ఇల్లు వర్షానికి కూలిపోవడంతో నిలువ నీడ లేకుండా పోయింది. భర్త షేక్. చిన్న జాఫర్ ఇదివరకే మరణించడంతో ఖాదర్ బీ ఒంటరిగా జీవిస్తున్నది. ఇల్లు కూలడంతో ఇంట్లో ఉన్న ధాన్యం, బట్టలు తడిసిపోయాయని ప్రభుత్వం ఆదుకోవాలని గురువారం తహసీల్దార్ నారాయణరెడ్డికి వినతి చేసుకున్నారు.

# వాడి వేడిగా సర్వసభ్య సమావేశం



ఎమ్మిగనూరు అక్టోబర్23,(నంది పత్రిక) నందవరం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం వాడి వేడిగా జరిగింది.అధికారులకు ప్రజాప్రతినిధులకు మధ్య మండలంలో నెలకొన్న సమస్యలపైన రగడ జరిగింది.గురువారం మండల పరిషత్ కార్యాలయము నందు ఎంపీడీవో పుల్లయ్య సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ లక్ష్మీదేవమ్మ అధ్యక్షత వహించారు.విద్యుత్ అధికారి నాగేంద్ర మాట్లాడుతూ మండలంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా విద్యుత్ సేవలను అందిస్తున్నామని తెలిపారు.విద్యుత్ అధికారులు,పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యం వలన పంచాయతీలకు విద్యుత్ భారం పెరుగుతుందని ఎంపీడీవో తెలిపారు.గ్రామాలలో పగటిపూట కూడా వీధి దీపాలు వెలుగుతున్నాయని మండిపడ్డారు.ప్రతి వీధిలోనూ ఫోల్ కు ఆన్ ఆఫ్ సిస్టం ఏర్పాటు చేయాలని తెలిపారు.ఆన్ ఆఫ్ సిస్టం ఉన్న ప్రదేశాలలో కూడా విద్యుత్ దీపాలు మధ్యాహ్నం కూడా వెలుగుతున్నాయని వాటిని నియంత్రించడంలో పంచాయితీ అధికారులు నిర్లక్ష్యం వహించడం సరైనది కాదని ఎంపీడీవో అన్నారు.శిశు సంక్షేమ అధికారిని గుణశేఖర్ అమ్మ మాట్లాడారు.మహిళల ఆరోగ్య అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు.అంగన్వాడి కేంద్రాల ద్వారా మహిళలకు,పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు.పశుసంక్షేమ అధికారి నరేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ పశువుల ఆరోగ్య రక్షణకు కృషి చేస్తున్నమని తెలిపారు.మండలంలో గల నాగలాదిన్నే,ముగతి పశు వైద్యశాలలు ప్రమాదకరంగా ఉన్నాయని,వాటి నిర్మాణం కొరకు అధికారులకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు.వైద్యాధికారి బలరాం మాట్లాడుతూ.. గ్రామంలోనూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామని తెలిపారు.గ్రామానికి త్రాగునీరు అందించండని ప్రాధేయపడిన స్పందించరా అని జగ్గపురం ఎంపిటిసి శంకరమ్మ అధికారులపైన ఆవేదన వ్యక్తం చేశారు.ఎంపీటీసీగా ఎన్నికైన రోజు నుండి ఇప్పటివరకు ప్రతి సమావేశంలోనూ గ్రామంలోని ఉన్న తాగునీటి సమస్య పైన మాట్లాడుతూ ఉన్నాను,అడుగుతూనే ఉన్నాను కొద్ది నెలలలో నా పదవి కాలం కూడా ముగుస్తుంది.ఇప్పటివరకు అధికారులు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.నన్ను గెలిపించిన ప్రజలకు సమాధానం చెప్పలేక పోతున్నానన్నారు.ఆర్డబ్ల్యూఎస్ అధికారి బాలకృష? స్పందించి మాట్లాడారు.పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం వలన కాలయాపన జరిగిందని తెలిపారు.ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి మరణాల సంభవిస్తున్నాయని అధికారిపై ప్రజాప్రతినిధులు మండిపడ్డారు.నిత్యం ప్రమాదాలు జరుగుతూ ఉన్నాని వారు ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో మండలానికి సంబంధించిన వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుంది

**-విధి నిర్వహణలో అమరులైన పోలీసు త్యాగాలను మరవద్దు**

**-జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్**

**-విధి నిర్వహణలో అమరుడైన సురేంద్ర కుటుంబాన్ని పరామర్శించిన ఏఎస్పీ ఎం.జావళి ఆల్ఫోన్స్ ఐపీఎస్**





నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 23 . (నంది పత్రిక ):పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో అందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్పీ ఎం.జావళి ఆలోాన్స్ విధి నిర్వహణలో అమరుడైన సురేంద్ర పీసీ %ఎ%432 వారి కుటుంబాన్ని నంద్యాల పట్టణ కేంద్రంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్పీ సురేంద్ర భార్య శ్రావణి, కుమారులు సుభాష్ మరియు చైతన్య లతో మాట్లాడి వారి కష్టసుఖాలను తెలుసుకొని మీ యొక్క సమస్యలు ఏదైనా ఉన్న ఎడల వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా కల్పించడంతో పాటు పోలీస్ శాఖ మీ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల 2 టౌన్ ఇన్స్పెక్టర్ అస్రర్ భాషా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాల వల్ల నష్టపోయిన మొక్కజొన్న రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి. సిపిఐ డిమాండ్





## మొక్కజొన్నరైతులకు ప్రతి ఎకరాకు 30వేలు నష్టపరిహారం ఇవ్వాలి సిపిఐ

పోరుమామిళ్ల, అక్టోబర్ 23 (నంది పత్రిక ): మొక్కజొన్న కంకులు మొలకలు రావడం గింజలు కుళ్ళి, మొలకెత్తన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని,సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల సహాయ కార్యదర్శి కేశవ,వారి బృందంతో మొక్కజొన్న రైతులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల, కలసపాడు, మండలంలోని నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 30,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి రైతులు నాదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ ఏరియా సమితి ప్రభుత్వానికి కోరడమైనది. రేయ్ ఆనక, పగలనక, పందులతో, పశువులతో, ఆరు మాసాలు కాపలా ఉండి పండిన పంట కూలీలత కోయించుకుని రోడ్డుపైన మొక్కజొన్న కంకులు ఆరబెట్టుకుని మిషన్లతో గింజల వలె ఆడించుకుని ఆ గింజలను అమ్ముకొని , డబ్బులు వస్తాయని ఆశతో రైతు లు ఎదురుచూసే లోపు వర్షం పది రోజులు పాటు కురవడం ఎక్కడ వేసిన మొక్కజొన్న కంకులు అక్కడే వదిలేసే విధంగా మొలకలు రావడం, గింజలు మొత్తం తడిసి మట్టి ముద్దలా తయారు కావడం రైతు బాధలు ఆత్మహత్యలే శరణ్యముగా మారాయి అన్నారు అలాగే రాజసాహెబ్ పేట, టేకురుపేట ,, తెల్లపాడు, దూలం వారి పల్లె, ఎక్కువ మోతాదుల్లో పంట పండించడం కోసం ఆరు మాసాలు అష్ట కష్టాలు పడితే, పండిన పంట కళ్ళ ఎదుట తడిసి ముద్దయిపోతుంటే రైతన్న గుండెలో గుణపంతో పొడిచే విధంగా మొలకలు రావడం ఏమీ చేయలేని దిక్కు తోచని అయోమయంగా రైతు పరిస్థితి ఏర్పడిందని వారు అన్నారు ఇక కౌలు రైతులు మా పరిస్థితి ఎవరికీ చెప్పాలా ఏమి చేయాలో అర్థం కావడం లేదు కుటుంబం మొత్తం రోడ్డుపైనే రేయి పగలు కాపలా ఉన్నప్పటికీ కాపాడుకోలేకపోయి ఈ విధంగా అయితాయని అనుకోలేదని వారు ఆవేదన చెందుతున్నారు

కనుక వెంటనే కూటమి ప్రభుత్వం , వర్షం వలన దెబ్బతిన్న , మొక్కజొన్న, వరి పంటలు, రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని ఎకరాకు నష్టపరిహారం 30,000 రూపాయలు అందివ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరుమామిళ్ల మండల సమితి విజ్ఞప్తి చేసింది . ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు సనమాల చెన్నయ్య, ప్రసాద్, రైతులు రవీంద్రారెడ్డి, , లక్ష్మీరెడ్డి, , జై నర్సింహారెడ్డి, , వెంకటేశ్వర్లు, లక్ష్మ మయ్య, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ లో మూత్రశాల నిర్మిస్తాం బద్వేల్ డిపో మేనేజర్ నిరంజన్



పోరుమామిళ్ల, అక్టోబర్ 23 (నంది పత్రిక ): పోరుమామిళ్లఆర్టీసీ బస్టాండ్ లో మూత్రశాల లేక ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు నాదృష్టికి వచ్చాయని వారం రోజుల్లో మూత్ర శాల నిర్మాణం చేయించి ప్రయాణి కులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని బద్వేలు డిపో మేనేజర్ నిరంజన్ తెలిపారు. గురువారం పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ ను ఆయన పరిశీలించారు. బస్టాండ్ పునః నిర్మాణం లో ఉన్నమూత్రశాల పగలగొట్టి వదిలి వేశారు.దీంతో ప్రయాణికులు బయట మొయిత్రివి సర్జన చేయడం కష్టతరంగా ఉన్న విషయాన్ని బద్వేలు డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన పరిశీలించారు. త్వరలో సమస్యలు పరిష్కరించాలని సంబంధించిన కాంట్రాక్టర్ విజయకుమార్ రెడ్డికి తెలిపారు.బస్టాండ్ లో పేరుకు పోయిన మట్టి,మురికిని దగ్గర ఉండి కార్మికుల తో తొలగించారు. ఈయన వెంట ఆర్టీసీ అధికారులు శ్రీనివాస్ వర్మ,చెంచిరెడ్డి,కంట్రోలర్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్య ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ఉద్యమం,వెలుగోడులో ప్రజా చైతన్యం..



వెలుగోడు, అక్టోబర్ 23 నంది పత్రిక: ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ రంగానికి అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల ఉద్యమం వేగంగా కొనసాగుతోంది. గురువారం వెలుగోడు పట్టణంలోని 98వ బూత్ వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు.వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ ఖాన్ , యువ నాయకులు షంషీర్ అలీ ఖాన్ , ఎంపీటీసీ చాంద్ ఆధ్వర్యంలో ప్రజల్లో చైతన్యం కలిగించే ప్రయత్నంగా ఈ సంతకాల సేకరణ జరిగింది . నాయకులు మాట్లాడుతూ , " ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ రంగానికి అప్పగించడం వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుంది న్యాయానికి విరుద్ధం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోవిందు , స్వామి రెడ్డి , శేఖర్ రెడ్డి, వలి,సహా బూత్ ఇంచార్జ్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతును ప్రకటించారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్న ఈ ఉద్యమం, వైద్య విద్యను అందరికీ అందుబాటులో ఉంచాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది.



## కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమాలని ప్రారంభించిన పుట్టా రేణుక

ఎమ్మిగనూరు,అక్టోబర్ 23,(నంది పత్రిక): ఎమ్మిగనూరు పట్టణంలోని శిల్పా ఎస్టేట్ వద్ద వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సమీపంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక ఆధ్వర్యంలో ప్రజా హక్కులను కాపాడే ఉద్యమంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రచ్చబండ%--%కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019-2024 మధ్యకాలంలో రూ.8,000 కోట్లతో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టి,వైద్య విద్య,వైద్యం గ్రామీణ ప్రాంతాలకు చేరేలా ప్రణాళికలు అమలు చేశారని అన్నారు. ఆయన హయాంలో ఏడు కళాశాలలు పూర్తి కాగా,ఐదు కళాశాలలు పూర్తయి ప్రారంభ దశకు సిద్ధంగా ఉన్నప్పుడు,ఎన్నికల నియమావళి కారణంగా ప్రారంభం కాలేకపోయాయి.కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ ఆస్తులను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి బదిలీ చేయడానికి ప్రణాళికలు రూపొందించడం ప్రజల వైద్య హక్కులపై దాడిగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిగణిస్తోంది అని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి విజన్ ప్రజల ఆరోగ్య హక్కు,వైద్య,విద్య అందరికీ చేరడం కానీ నేడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా ఆస్తులను బినామీలకు దారా దత్తం చేస్తుందని అన్నారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పి.పి.పి. మోడల్ పేరుతో ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ కుట్రలకు అడ్డుకట్ట వేసేందుకే రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాలను సేకరించి,గవర్నర్‌కు సమర్పించి ప్రజా హక్కులను కాపాడుతామని అన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం మొత్తంలో 60,000 సంతకాలు సేకరించాలనే లక్ష్యాన్ని ప్రతి గ్రామం,ప్రతి మండలం,ప్రతి వార్డులో పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలి, ప్రభుత్వ మెడికల్ కళాశాలల వల్ల యువతకు లభించే అవకాశాలు,వైద్య సదుపాయాలు, ఉపాధి అవకాశాలు గురించి అవగాహన కల్పించాలి అని అన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను కార్పొరేట్ లాభాల దిశగా నడిపిస్తే,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల వైపు నిలబడి ప్రజా హక్కులను కాపాడుతుంది,సేకరించిన సంతకాలను జిల్లా కేంద్రానికి,అక్కడి నుండి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయానికి పంపి,చివరగా వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గవర్నర్‌కు సమర్పించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ కళాశాలలను రక్షిద్దాం ప్రజా వైద్య హక్కులను కాపాడుదాం అనే నినాదాలతో గట్టిగా నినదించారు.రచ్చబండ కోటి సంతకాల సేకరణ కేవలం సంతకాల కార్యక్రమం మాత్రమే కాదు ఇది ప్రజా చైతన్య జాగృతి యాత్ర. అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకులు కె. ఆర్ మురహరి రెడ్డి,ఎమ్మిగనూరు మండల కన్వీనర్ బి. ఆర్ బసిరెడ్డి,గోనెగండ్ల మండల కన్వీనర్ కె. వి కృష? రెడ్డి,మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్,పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప,రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి,రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి రాజారత్నం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే జైలుకే

**-ప్రజలందరూ కలసికట్టుగా ఉండాలి.**

**-అల్లర్లకు దూరంగా ఉండాలి. -ఆత్మకూరు డీఎస్పీ రామాంజినాయక్**



కొత్తపల్లి- నంది పత్రిక ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తప్పనిసరిగా జైలుకే వెలతారని, అల్లర్లకు దూరంగా ఉండాలని, ప్రజలందరూ కలసికట్టుగా ఉండాలని ఆత్మకూరు డీఎస్పీ రామాంజినాయక్ హెచ్చరించారు. గురువారం రాత్రి మండల పరిధిలోని జి.వీరాపురం గ్రామంలో గ్రామసభనిర్వహించారు. ఈ సందర్భంగాడీఎస్పీ రామాంజినాయక్ మాట్లాడుతూ గ్రామాలు ప్రశాంతతకు మారుపేరు అన్నారు. అలాంటి గ్రామాల్లో చిన్న చిన్న విషయాలకు అల్లర్లకు, గొడవలకు ఘర్షణలకు పోయి శాంతిభద్రతలకు బంగం కలిగిస్తే జైలు ఊసలు లెక్కపెట్టక తప్పదన్నారు. వాటివల్ల జీవితాలు ఇబ్బందుల్లో పడతాయన్నారు. అదేవిధంగా మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలు ఎక్కువగా మద్యం మత్తులో జరుగుతున్నాయని ప్రజలు మద్యానికి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. సైబర్ నేరాలపట్ల, ఓటీపీ ఫ్రాడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో మద్యం అమ్మడం, పేకాట, గుట్కా, ఖైనీ వంటివి అమ్మితే వెంటనే పోలీసులకు తెలియ జేయాలన్నారు. వీటి వల్ల ఎక్కువగా యువత వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు నడపడానికి ఇవ్వకూడదన్నారు. ఇస్తే తల్లిదండ్రులదే తప్పన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి, ఎస్ఐ జయశేఖర్, పోలీసు సిబ్బంది, ప్రజలుపాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ ప్రభుత్వం అప్ డేట్

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై నెలకొన్న ఉత్కంఠకు రాష్ట్ర ప్రభుత్వం తెరదించింది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పు వెలువడిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలపై నిర?యం తీసుకుంటామని స్పష్టం చేసింది. గురువారం జరిగిన కేబినెట్ సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి నొక్కిచెప్పారు. ఈ అంశంపై నవంబర్ 3న హైకోర్టులో విచారణ జరగనుందని తెలిపారు. "ఉన్నత న్యాయస్థానం నుంచి తీర్పు రాగానే, కేబినెట్‌లో చర్చించి స్థానిక ఎన్నికలపై తుది నిర?యం తీసుకుంటాం.

# పదవ తరగతి ఉర్దూ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ విడుదల

## నంద్యాలలో ఆవిష్కరించిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మైనారిటీల విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు - మంత్రి ఫరూక్

**నంద్యాల అక్టోబరు 23:-** రాష్ట్రవ్యాప్తంగా ఉర్దూ మీడియం లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మైనారిటీ మంత్రిత్వ శాఖ నేత ృత్వంలో స్టడీ మెటీరియల్ ను విడుదల చేశారు. సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సి ఈ డి ఎం ) ఆంధ్రప్రదేశ్ శాఖ రూపొందించిన ఉర్దూ మీడియం పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను రాష్ట్ర న్యాయ మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం నంద్యాలలో ఆవిష్కరించారు. సిఈడిఎం సంచాలకుడు (ఎఫ్ఏసి), రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వీసీ,ఎండి యాకుబ్ భాష అధ్యక్షతన స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందరరేగా మైనారిటీ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ, పదవ తరగతి పాస్ అయితే జీవితం కూడా సగం పాస్ అయినట్లేనని అందువలన ప్రతి ఒక్క విద్యార్థి పదవ తరగతి పాస్ కావాలనే సంకల్పంతో నిషా?తులచే స్టడీ మెటీరియల్ రూపొందించడం జరిగిందని అన్నారు. మైనారిటీలకు ఉన్నత విద్యతో పాటు, యు పి ఎస్ సి, ఏపీపీఎస్సీ, టెట్, నీట్,డీఎస్సీ లాంటి ఉద్యోగ పోటీ పరీక్షలకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ తో కూడిన చర్యలను అమలు చేస్తున్నదని అన్నారు. మైనారిటీ మంత్రిత్వ శాఖ నేత ృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా సిఈడిఎం కేంద్రాల ద్వారా మైనారిటీ విద్యార్థులకు ఉచిత విద్య,ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఉర్దూ విద్యార్థుల కోసం రూపొందించిన స్టడీ మెటీరియల్ ను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఉన్న ఉర్దూ పదవ తరగతి విద్యార్థులకు సిఈడియం ద్వారా పంపుతున్నట్లు, అందుకు తగిన ఏర్పాట్లను వేగవంతం చేయాలని సంచాలకుడు యాకూబ్ భాషను మంత్రి ఫరూక్ ఆదేశించారు. రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేత ృత్వంలో కూటమి ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా బడ్జెట్లో అధిక ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు, మౌలిక వసతులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా మైనారిటీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి ఫరూక్ ఆకాంక్షించారు. సిఈడిఏం సంచాలకుడు యాకుబ్ భాష మాట్లాడుతూ మైనారిటీ మంత్రి ఫరూక్ ప్రత్యేక చొరవతో పబ్లిక్ పరీక్షలకు ఆరు నెలల ముందుగానే ఉర్దూ స్టడీ మెటీరియల్ ను రూపొందించడం జరిగిందని, నవంబర్ 5వ తేదీ లోపు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఉన్న ఉర్దూ పదవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేస్తామన్నారు.అనంతరం నంద్యాల అసెంబ్లీ పరిధిలో ఉర్దూ మీడియం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను మంత్రి ఫరూక్ చేతుల మీదుగా సిఈడిఏం అధికారులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి, జిల్లా ఉర్దూ పాఠశాలల తనిఖీ అధికారి అస్మద్దీన్, పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీలో భారీవర్షాలపై దుబాయ్ నుంచి సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

### అప్రమత్తంగా ఉండాలని యంత్రాంగానికి ఆదేశాలు

### ప్రభావిత జిల్లాలకు అత్యవసర నిధులు మంజూరు




**అమరావతి, చీఫ్ బ్యూరో అక్టోబరు 23 నంది పత్రిక** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై దుబాయ్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులతో టెలీకానారేన్స్ నిర్వహించారు. వర్షప్రభావిత జిల్లాలు నెల్లూరు, ప్రకాశం, కడప, తిరుపతి, అన్నమయ్య తదితర జిల్లాల పరిస్థితిపై మంత్రులు, సీఎస్, కలెక్టర్లు, ఆర్టిజీఎస్ అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాల్లో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భారీవర్షాల కారణంగా తీవ్రంగా ప్రభావితం అయిన నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు రూ.2 కోట్ల చొప్పున, మిగతా వర్ష ప్రభావిత జిల్లాలకు రూ.1 కోటి చొప్పున అత్యవసర నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కడప, నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాలకు ఎస్డీఆర్ బ ృందాలను, నెల్లూరు జిల్లాలో ఎన్డీఆర్ఎఫ్ బ ృందాలను తక్షణం మోహరించాలని ముఖ్యమంత్రి సూచనలిచ్చారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరక్కుండా చర్యలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. రెవెన్యూ, డిజాస్టర్, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, రహదారులు, భవనాలు, విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేయాలనీ ముఖ్యమంత్రి సూచించారు. భారీ వర్షాలతో నీట మునిగిన లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పునరావాస కేంద్రాల్లో బాధితులకు ఆహారం, పిల్లలకు పాలు లాంటి ఆహారపదార్థాలను అందుబాటులో ఉంచాలన్నారు. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలలో ఇప్పటికే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్టు జిల్లా కలెక్టర్లు ముఖ్యమంత్రికి వివరించారు. తీవ్ర వర్షాల కారణంగా కాలువ, చెరువు గట్లకు గండ్లు పడకుండా బలహీనంగా ఉన్న చోట్ల పటిష్ట పరచాలని సీఎం అధికారులకు సూచనలు ఇచ్చారు. అంటువ్యాధులు వ్యాపించకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. అలాగే పంట నష్టం జరక్కుండా చూడాలని సీఎం సూచనలిచ్చారు. ఎగువ నుంచి వస్తున్న నీటి ప్రవాహాలతో చెరువులు నింపేందుకు చర్యలు చేపట్టాలని సీఎం పేర్కొన్నారు.

# కోవెలకుంట్ల లో వైసీపీ రచ్చబండ





## ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రవేటికరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

**బనగానపల్లె అక్టోబరు 23నందిపత్రిక** ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పి పి పి పద్ధతిలో ప్రవేటు కు అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర?యానికి వ్యతిరేకంగా ప్రజా వ్యతిరేఖతను తెలిపేందుకు వైయస్సార్ పార్టీ రచ్చబండ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గురువారం బనగానపల్లె నియెజకవర్గ పార్టీ పరిశీలకుడు భూమా కిషోర్ రెడ్డి,మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో కోవెలకుంట్ల పట్టణంలోని ఎల్ ఎం కాంపౌండ్ లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులనుండి సంతకాలు సేకరించారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళల నుండి స్పందన లభిస్తున్నదని వైయస్సార్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజలు,మహిళలు సంతకాలు చేసారన్నారు.పి 3 విధానాన్ని కూటమి ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే వైయస్సార్ పార్టీ ఉద్యమ బాట పడుతుందన్నారు.ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యమందక పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రూ.25 లక్షల ఆరోగ్యశ్రీ పథకం ని ఏర్పాటు చేసిన నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అయితే నేడు ఆరోగ్యశ్రీ పథకానికి కూటమి ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చిందని దింతో.ప్రైవేటు ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ నిధులు అందక ఆరోగ్య శ్రీ పథకాన్ని నిలిపివేసాయని చంద్రబాబు నాయుడు మాటలను నమ్మి ప్రజలు మోసపోయామంటున్నారని అన్నారు. కార్యక్రమం లో కోవెలకుంట్ల మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు బివి నాగార్జున రెడ్డి,వైస్ ఎంపీపీ షాజహాన్ బేగం, వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంబటి రవికుమార్ రెడ్డి, జిల్లా వైయస్సార్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఎన్ జి ఓ స్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు గువ్వల రామక ృషా?రెడ్డి,వైయస్సార్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస నాయక్, వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి దిల్క్ భాషా,మండల ప్రచార కార్యదర్శి అమడాల భాస్కర్ రెడ్డి, భీమీరెడ్డి ప్రతాప్ రెడ్డి,మండల పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడుచిక్కేపల్లి రామక ృషా?రెడ్డి,మండల మైనారిటీ అధ్యక్షుడు అక్బర్ భాష, బనగానపల్లె నియోజకవర్గం గ్రీవెన్సల్ అధ్యక్షుడు చిక్కేపల్లి ప్రసాద్ రెడ్డి, ,ఎల్ ఐ సి రామసుబ్బారెడ్డి,వైయస్సార్ పార్టీ మండల యువజన విభాగ అధ్యక్షుడు రాంభూపాల్ రెడ్డి,మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు జస్వంత్ రెడ్డి, వైఎస్సార్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్తీ మద్యానికి కేరాఫ్.. వైసిపినే

### మద్యం కేసులో వైసిపి నాయకులు తప్పించుకోలేరన్న సునీత



**అనంతపురం,చీఫ్ బ్యూరో అక్టోబర్ 23 నంది పత్రిక** అక్రమ మద్యానికైనా కల్తీ మధ్యానికైనా కేరాఫ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనే కేరాఫ్ అడ్రస్ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు చేశారు. గురువారం అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఎక్సైజ్ సురక్ష యాప్ స్కానర్ కోడ్ ను ఆమె ఆవిష్కరించారు. ప్రొహిబిషన్ %ఆ% ఎక్సైజ్ శాఖ నూతనంగా ప్రారంభించిన ఈ యాప్ ను ప్రజలలోకి తీసుకెళ్లేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఎక్సైజ్ అధికారులు ఎమ్మెల్యే పరిటాల సునీత చేతులమీదుగా ఈ యాప్ ఆవిష్కరింపజేశారు ఈ సందరరేగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ నాణ్యమైన మద్యమే వినియోదారుడికి చేరాలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కొన్న వెంటనే దుకాణం వద్దే మద్యం చెక్ చేసుకునేందుకు వీలుగా ఈ యాప్‌ను తీసుకువచ్చిందన్నారు. దీని ద్వారా వినియోగదారుడు తాను కొనే మద్యం అసలైందా... లేక నకిలీదా అనే విషయం అక్కడికక్కడే తెలిసిపోతుందన్నారు. యాప్ ద్వారా స్కాన్ చేస్తే చాలు తాను కొన్న లిక్కర్ బాటిల్ వివరాలు తెలుస్తాయన్నారు. ఒక వేళ స్కాన్ చేసినా వివరాలు కనిపించకపోతే అది నకిలీ మద్యంగా భావించవచ్చని.. ఫిర్యాదు చేయకుండానే ఆ వివరాలు ఎక్సైజ్‌శాఖ ద ృష్టికి వెళ్తాయన్నారు. ప్రభుత్వం కల్తీ మద్యం విషయంలో ఎవర్నీ ఉపేక్షించేది ఉండబోదన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో అక్రమ మద్యం ఏరులై పారిందన్నారు. ఎంతోమంది ప్రాణాలు పోవడానికి కారణమయ్యారన్నారు. అందుకే వరుసగా వైసిపి నాయకులు జైల్లోకి కూడా వెళ్లారన్నారు. ఇప్పుడు కల్తీ మద్యం వ్యవహారంలో కూడా వైసిపి నాయకుల పాత్ర ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం సీరియస్ గా వ్యవహరిస్తుందని.. ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టం చేశారు....

# జనాభా లెక్కల ప్రీ-టెస్ట్ ఖచ్చితంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల, నంది పత్రిక జిల్లా బ్యూరో, అక్టోబర్ 23:-** నంద్యాల జిల్లా మహానంది మండలంలో పైలట్ ప్రాతిపదికన జరగనున్న జనాభా లెక్క ప్రీ-టెస్ట్ కార్యకలాపాలు ఖచ్చితత్వంతో, సమయపాలనతో సాగేందుకు సంపూర? శిక్షణతో ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కానారేన్స్ హాల్‌లో 2027 జనాభా లెక్కల ముందస్తు సెన్సిటైజేషన్ కార్యక్రమాలపై నిర్వహించిన జిల్లా స్థాయి శిక్షణా సమావేశంలో కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రామునాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాబోయే 2027 జనాభా లెక్కల ప్రీ-టెస్ట్ కార్యకలాపాలు అత్యంత ప్రాధాన్యమైనవని, సెన్సస్ ప్రక్రియలో ఎన్యుమరేటర్‌లు, సూపర్వైజర్‌లు సంపూర? శిక్షణ పొంది ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ఈ పనిని సమయపాలనతో, నిర్దిష్ట విధానంలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా ఉపయోగించి పూర్తి చేయాలని ఆమె పేర్కొన్నారు. వచ్చే నెల 10 నుండి 30 వరకు మొదటి దశగా ఇళ్ల జాబితా మరియు ప్రాథమిక సర్వే నిర్వహించనున్నట్లు తెలియజేసి, ఈ దశకు అవసరమైన డిజిటల్ అసిస్టెంట్లకు ముందస్తు శిక్షణ ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టరేట్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్స్ నుంచి అసిస్టెంట్ డైరెక్టర్ సుప్రజ్, జిల్లా గణాంక అధికారి పోతల మోహనరమణ, స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్ మాధురి పాల్గొని సాంకేతిక అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందరరేగా ప్రీ-టెస్ట్ కార్యకలాపాల లక్ష్యాలు, విధానాలు, సమయపాలన, మరియు డేటా సేకరణలో అనుసరించాల్సిన ప్రమాణాలపై సవివరంగా చర్చించారు. గణాంక అధికారి పోతల మోహనరమణ మాట్లాడుతూ, సెన్సస్ కార్యకలాపాలు పూర్తిగా డిజిటల్ విధానంలో జరగనున్నాయని,

అందుకోసం ప్రత్యేక మొబైల్ యాప్‌లు, డేటా ఎంట్రీ టూల్స్ వినియోగంపై అధికారులు, డీలింగ్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించామని తెలిపారు. రాబోయే ప్రధాన జనాభా లెక్కల 2027 సన్నాహక దశలో ఈ ప్రీ-టెస్ట్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన వివరించారు. జిల్లాలో జనాభా లెక్కల ముందస్తు పరీక్ష కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సమన్వయం, శిక్షణ, క్షేత్ర స్థాయి వ్యూహాల రూపకల్పనపై ప్రత్యేక ద ృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశం చివర్లో జిల్లా అధికారులతో ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించి, క్షేత్రస్థాయి అమలు పద్ధతులు, సాంకేతిక సమస్యలు, పరిష్కారాలపై లిపత్రికా ప్రకటన

# బెలుగుప్ప, శీర్పి చెరువులకు జీడిపల్లి రిజర్వాయర్ నుండి నీరందించాలి

### రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



**అనంతపురం, చీఫ్ బ్యూరో అక్టోబర్ 23 :నంది పత్రిక** బెలుగుప్ప, శీర్పి చెరువులకు జీడిపల్లి రిజర్వాయర్ నుండి నీరందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు. గురువారం ఉరవకొండ నియోజకవర్గం బెలుగుప్ప మండలం శీర్పి చెరువు మరియు బెలుగుప్ప చెరువులకు జీడిపల్లి రిజర్వాయర్ నుండి పంపింగ్ స్టేషన్ 9,10 ద్వారా చెరువులకు నీరు వెళ్లే కాలువను శీర్పి గ్రామం వద్ద అధికారులతో కలిసి మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. ఈ సందరరేగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ జీడిపల్లి రిజర్వాయర్ నుండి పంపింగ్ స్టేషన్ 9,10 ద్వారా బెలుగుప్ప, శీర్పి చెరువులకు నీరందించాలని, తమ ప్రభుత్వం అన్ని చెరువులకు నీరందించేందుకు కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ గుంతకల్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసనాయక్, డిఈ వెంకటరమణ, ఏఈఈ ఏ.సుదర్శన్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను మర్యాదపూర్వకంగా కల్సిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు....



## నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో 12 రోడ్ల నిర్మాణం కోసం రూ.18.33 కోట్ల నిధులు మంజూరు చేయాలని వినతి....

**అమరావతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 23 నంది పత్రిక** జాతీయ రహదారి నుంచి వాడపల్లి వరకు ఏటిగట్టు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. కొత్తపేట నియోజకవర్గ అభివ ృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని ఆయనను కోరారు. దినదిన ప్రవర్ధమానంగా వెలుగొందుతున్న కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకోవాలని ఆహ్వానం పలికారు. రావులపాలెం జాతీయ రహదారి నుంచి వాడపల్లి వరకు ఏటిగట్టు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో 12 రోడ్ల నిర్మాణం కోసం రూ.18.33 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. గోదావరి డెల్టా ఆధునీకరణ పనులకు నిధుల మంజూరుకు క ృషి చేయాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆయా అంశాల పట్ల సానుకూలంగా స్పందించారు.



# చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కు కీలక పదవి

**విజయవాడ చీఫ్ బ్యూరో అక్టోబర్ 23 నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో షెడ్యూల్ కులాల సంఘం కమిటీ మెంబర్ గా చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ నియమితులయ్యారు. ఈ నియామకానికి సంబంధించిన ఉత్తర్వులు గురువారం వెలువడ్డాయి. ఈ సందరరేగా నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే రోషన్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ఫుడ్ ఇన్స్పెక్టర్తో సమావేశమైన ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ప్రతినిధులు.



కడప బ్యూరో అక్టోబర్ 23. నంది పత్రిక కడప టౌన్ ద్వారకానగర్ లోని ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆఫీస్ నందు జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ డా!హరిత తో ది, ఎన్. సి. ఆర్. సి. నాయకులు రాష్ట్ర చైర్మన్ (అడ్మిన్ ) ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం లో ఫుడ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో చాలా ప్రోబ్లమ్స్ ఉన్నమాట నిజమే కానీ, ప్రాబ్లెమ్ ఏవైనా అందరం కలసి సరిచేద్దాం. ముఖ్యంగా సర్టిఫికెట్స్ లేని వాటర్ ప్లాంట్స్, అలాగే హెూటల్స్ లో కూడా మీరు చెప్పినవిదంగా ప్రాబ్లెమ్ ఉన్నాయని వాటిని కూడా సరిచేద్దామని, డ్రైనేజ్ వల్ల చాలామందికి విషజ్వరాలు వస్తున్నాయని వ్యక్త పదార్థా'లు కాలువలో వేయకుండా, ప్లాస్టిక్ వాడకాన్ని నిరోదించేలా ప్రజలలో అవగాహనా కల్పించాలని తెలియజేశారు. ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర చైర్మన్(అడ్మిన్) మద్దెల. సురేష్ బాబు మాట్లాడుతూ,ప్రజలలో, స్టూడెంట్స్ లలో చైతన్యం తేవడానికి అవర్నెస్ ప్రోగ్రాం పెట్టబోతున్నామని, చాలా షాప్స్లో వెయిట్ తేడా వస్తుందని దానిపై కూడా లీగల్ మెట్రోలజీ అసిస్టెంట్ డైరెక్టర్ తో కలసి నిఘా పెట్టడం జరుగుతుందని,అపరిశుభ్రంగా వున్న హెూటల్స్, సర్టిఫికెట్స్ లేకుండా %ూ౧% వ్యాల్యూ తెలియకుండా, %ఱఖా%,అంటే తెలియకుండా వాటర్ బాటల్స్ తయారు చేస్తున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో డిస్ట్రిక్ట్ చైర్మన్ కిషోర్, జనరల్ సెక్రటరీ బద్వేల్ సురేష్ బాబు, వైస్ చైర్మన్ సుబ్బారెడ్డి, కోట. సుబ్బారావు, ఉమామహేశ్వర్ రావ్, డిప్యూటీ చైర్మన్ చైర్మన్ నౌషాద్ బాషా, మీడియా సెక్రటరీ రాధాక ృష?, సుబ్బారాయుడు,చలపతి, రమేష్ నాయక్, అన్నమయ్య జిల్లా చైర్మన్ మునీర్,ఈశ్వర్, రాకేష్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 2 నుంచి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నార్వే పర్యటన..

### లింగ సమానత్వంపై నాలెడ్జ్ ఎక్ఛేంజ్" ప్రోగ్రాం
### ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు ఆహ్వానం
### నవంబర్ 2- 8 వరకు నార్వే లో పర్యటించనున్న భారత ఎంపీల బృందం.



ఏలూరు/ఢిల్లీ, చీఫ్ బ్యూరో అక్టోబర్ 23: నంది పత్రిక లింగ సమానత్వం, మహిళా సాధికారతపై ఐక్యరాజ్యసమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో నార్వే ప్రభుత్వ సహకారంతో, ఆదేశ రాజధాని ఓస్లో లో నవంబర్ 2నుంచి 8వరకూ జరగబోయే సదస్సు, నార్వే ప్రభుత్వం నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హాజరవుతున్నారు. ఈ సదస్సుకు ఆహ్వానిస్తూ గతనెల 24న ఎంపీకి ఆహ్వానం అందగా, భారతదేశం తరపున ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సహా ఏడుగురు ఎంపీల బ ృందాన్ని కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. తాజాగా నార్వే పర్యటనకు అధికారికంగా అనుమతిస్తూ కేంద్ర ప్రభుత్వం నుంచి ఏలూరు ఎంపీకి బుధవారం లేఖ అందింది. "నాలెడ్జ్ ఎక్ఛేంజ్" ప్రోగ్రాంలో భాగంగా జరిగే ఈ పర్యటనలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సహా భారత ప్రతినిధి బ ృందం వారం రోజులపాటు నార్వే లోని ఓస్లో, ట్రోంసో నగరాల్లో పర్యటించనుంది.

## నారాయణపురం రైతులకు త్వరలో పట్టాల పంపిణీ.

### నారాయణపురం రైతులకు ప్రభుత్వ సలహాదారు వేం హామీ.



కేసముద్రం, అక్టోబర్ 23(నంది పత్రిక):కేసముద్రం మండలంలోని నారాయణపురం రైతుల భూ సమస్య త్వరలోనే పరిష్కరించి పట్టాలు అందించే కార్యక్రమం నిర్వహించి, రైతులకు పట్టాలను అందజేస్తామని హామీ ఇచ్చారు. గురువారం మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ఆధ్వర్యంలో నారాయణపురం రైతులు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. తమ భూ సమస్య పరిష్కారం కోరుతూ వేం నరేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పలుమార్లు ఎంజాయ్మెంట్ సర్వే చేసిన రెవెన్యూ అధికారులు కొంతమంది రైతులకు మాత్రమే పట్టాలు ఇచ్చి, మిగతా వారికి ఇవ్వకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక రైతులు ఎంతో నష్టపోతున్నారని వేం నరేందర్ రెడ్డికి ఎంపీ బలరాం నాయక్ వివరించారు. వెంటనే స్పందించిన వేం నరేందర్ రెడ్డి రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో ఫోన్లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నారాయణపురం భూములకు పట్టాలు ఇవ్వాలని రెవెన్యూ మంత్రి స్వయంగా నిండు అసెంబ్లీలో, కేసముద్రం బహిరంగ సభలో మాట ఇచ్చారని, ఎట్టి పరిస్థితుల్లో రైతుల విషయంలో అలసత్వం వహించొద్దని, త్వరలోనే రెవిన్యూ మంత్రి పర్యటన ద్వారా నారాయణపురం రైతులకి పట్టాల పంపిణి కార్యక్రమం ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేం నరేందర్ రెడ్డిని కలిసిన వారిలో నారాయణపురం మాజీ ఎంపీటీసీ దారావత్ రవి, గుగులోతు శంకర్, జాటోత్ వెంకన్న, గుగులోత్ లచ్చు, దారావత్ శ్రీనివాస్, దేవా, రాములు, లక్పతి, రమేష్, వెంకన్న, బాషా, విరాసింగ్, జాటోత్ సురేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కంచ ఐలయ్య మృతి సిపిఐకి తీరని లోటు: సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి



కేసముద్రం, అక్టోబర్ 23(నంది పత్రిక):కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామ సిపిఐ సీనియర్ నాయకుడు కంచ ఐలయ్య మ ృతి సిపిఐకి తీరని లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. గురువారం ఐలయ్య అనారోగ్యంతో మ ృతి చెందగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి నాయకులు, కార్యకర్తలతో కలసి ఎర్రజెండా కప్పి పూలదండ వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథితో పాటు మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, వీరబోయిన చంద్రయ్య, ఎర్రోజు కరుణాకర్, రాజబోయిన చంద్రయ్య, చాగంటి వెంకన్న, గుండాల నర్సయ్య, ఆవుల బాబు, సోమ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జున్నూరు కృష్ణ రైస్ మిల్, రైతు సేవా కేంద్రం ఆకస్మిక తనిఖీ

### ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు కొరకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి అధికారులకు ఆదేశాలు
### జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



బీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 23 నంది పత్రిక పోడూరు మండలంలోని జున్నూరులో కృష? రైస్ మిల్లును, రైతు సేవ కేంద్రంను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందరరేగా రైస్ మిల్లులో గోనె సంచులు నాణ్యతను పరిశీలించారు. ఖరీఫ్ సీజన్ 2025-26 రైతులు నుండి కొనుగోలు చేసే ధాన్యం కొనుగోలు రైస్ మిల్లర్స్ సప్లై చేసే గోనె సంచులు డామేజీలు లేకుండా నాణ్యతతో ఉండాలన్నారు. రైతు సేవా కేంద్రాలకు గోనె సంచులు పంపేందుకు సిద్ధం చేయాలని రైస్ మిల్లర్స్ ప్రతినిధులు ఆదేశించారు. ఈ సందరరేగా జున్నూరు రైతు సేవ కేంద్రం ను సందర్శించారు అగ్రికల్చర్ సిబ్బందికి, వి ఏ లు కు పలు సూచనలు జారీ చేశారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతు సేవా కేంద్రం వద్ద రైతులకు సంబంధించిన సమాచార వివరాలను డిస్ప్లే బోర్డుల ద్వారా ప్రదర్శించాలన్నారు. తేమ శాతం తెలిపే మీటర్లను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ఏర్పాట్లకు పటిష్ట ఏర్పాటు చేయాలని అన్నారు. ప్యాడి, ఆక్వాకల్చర్, హార్టికల్చర్, బంజర భూములు, ఈ క్రాప్ ఎలా నమోదు చేయాలి తదితర వివరాలను విఏ లకు అగ్రికల్చర్ సిబ్బందికి జాయింట్ కలెక్టర్ వివరించారు. అనంతరం పోడూరు తహసిల్దార్ కార్యాలయంను సందర్శించారు. మండలంలోని పి జి ఆర్ ఎస్ పిటీషన్లు పరిష్కారం పై . తహసిల్దార్, వీఆర్వోలతో సమీక్షించారు. పి జి ఆర్ ఎస్ పిటీషన్లు పరిష్కరించడంలో తీసుకునే చర్యలు పై దిశ నిర్దేశములను చేశారు. ఫిర్యాదుదారునితో స్వయంగా మాట్లాడి క్వాలిటీతో పరిష్కార చర్యలు. తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందరరేలో తహసిల్దార్, ఎం.ఎస్ పాజిల్, మండల వ్యవసాయ శాఖ అధికారి విశ్వేశ్వరరావు, ఆరెఆర్ఐ, వీఆర్వోలు, తదితరులు ఉన్నారు.

## జూబిలీహిల్స్ ఉప ఎన్నికల అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ గెలుపుపై నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలి...



జూబిలీహిల్స్ నంది పత్రిక భారత రాష్ట్ర సమితి పార్టీ జూబిలీహిల్స్ ఉప ఎన్నికల అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ గెలుపు కోరకు షేక్పేట్ డివిజన్ బూత్ 24 లో స్థానిక నాయకులు జిషాన్, రమేష్ యాదవ్, సన్నీ అజయ్, వెంకట్ రెడ్డి, సంపత్, మణికొండ మున్సిపాలిటీ యూత్ ప్రెసిడెంట్ సంగం శ్రీకాంత్, భానుచందర్, శివ, తిరుపతి, బిందు, ముషీరాబాద్ నుండి రాజేష్, శ్రీకాంత్, ఆనంద్ లతో పాటు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.బూత్ నంబర్ 25 లో స్థానిక నాయకులు మల్లికార్జున్, రవికుమార్, నర్సింహ, ఫయాజ్, అంజి, మణికొండ నాయకులు గుట్టమీద నరేందర్, హరిపు మాలాద్రి నాయుడు, యాలాల కిరణ్, ఎం. బాబురావు లతో పాటు పాల్గొన్నారు.బూత్ నంబర్ 26 లో స్థానికులు వసంత్, స్వప్న, వాసవి మరియు మణికొండ అధికార ప్రతినిధులు బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి, షేక్ ఆరీఫ్ మొహమ్మద్, సుమ ధర్మపురి, దేవి ప్రియా, ప్రభు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.బూత్ నంబర్ 29 లో స్థానికులు వెంకటేశ్, రాములు, క ృషా?, యాదగిరిలతో పాటు సీనియర్ నాయకులు అందె లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, గడ్డమీది శ్రీనివాస్, వెంకటేశ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. బూత్ నంబర్ 30 లో ఆర్. పరమేశ్వర్, జె. అశోక్ కుమార్, వెంకటయ్య, పి. రవీందర్, ఎస్. మూర్తి, ఎస్. యాదగిరి, బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.ల్ల ప్రచార బాధ్యతలను నిర్వహిస్తున్న పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలియజేశారు.

## నారాయణ పురం రైతులకు న్యాయం చేయాలి: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర.

### రైతుల పక్షాన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫోన్.

కేసముద్రం, అక్టోబర్ 23(నంది పత్రిక):కేసముద్రం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన గిరిజన రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని బిఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక ృషా?రావును ఫోన్ ద్వారా కోరారు. నారాయణపురం గ్రామానికి చెందిన రైతులు సుమారు 30మంది ఎంపీ రవిచంద్రను గురువారం కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ న్యాయం చేయాల్సిందిగా కోరారు. దీనికి ఎంపీ రవిచంద్ర వెంటనే స్పందిస్తూ సుమారు 700 మంది రైతులకు సంబంధించిన 1100 ఎకరాలకు సర్వే పూర్తి అయ్యాక కూడా పట్టాలు జారీ చేసి పాస్ పుస్తకాలు అందజేయకపోవడాన్ని చీఫ్ సెక్రటరీ ద ృష్టికి తెచ్చారు. ఈ రైతులకు పాస్ పుస్తకాలు లేక రైతుబంధుతో యూరియా కూడా అందకపోవడం, ఎటువంటి రుణాలు మంజూరు కాక తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తున్నదని ఎంపీ రవిచంద్ర వివరించారు. వీరు పలుమార్లు సచివాలయం, మంత్రుల నివాసాలు, మహబూబాబాద్ కలెక్టరేట్ చుట్టూ చక్కర్లు కొట్టినా కూడా న్యాయం జరుగకపోవడం విచారకరమన్నారు. ఈ రైతులు పడుతున్న బాధలు అర్థం చేసుకుని సత్వర న్యాయం అందించాల్సిందిగా ఎంపీ వద్దిరాజు కోరగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక ృషా?రావు సానుకూలంగా స్పందించారు.



## జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్

### డీపీవో సిబ్బంది విధులను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వర్తించాలి
### డీపీవో కు సంబంధించిన ఫైల్స్ పెండింగ్ లేకుండ సకాలంలో పూర్తి చెయ్యాలి
### జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్



బాపట్ల చీఫ్ బ్యూరో అక్టోబర్ 23నంది పత్రిక డీపీవో సిబ్బంది విధులను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయంలో పరిపాలన విభాగంలోని ఏ బీ పీ సెక్షన్లు, డీపీవో స్టోర్, మెసేజ్ సిస్టం రూమ్, సర్వీస్ బుక్ రూమ్, రికార్డు రూమ్ లను గురువారం పరిశీలించారు. ఒక్కోక్క విభాగం యొక్క పనితీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని రికార్డ్స్ ను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేసారు. ఆయా విభాగాలలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు మినిస్టీరియల్ స్టాఫ్ యొక్క విధుల గురించి ఎస్పీ ఆరా తీశారు. డీపీవో సిబ్బంది వారి సెక్షన్లలో విధులు సమర్థవంతంగా నిర్వహించేందుకు తగిన సూచనలు చేశారు. ఆయా సెక్షన్ల సిబ్బంది పనితీరును సూపరింటెంట్ లు తరచుగా తనిఖీ చెయ్యాలని, అన్ని ఫైల్స్ పెండింగ్ లేకుండ సకాలంలో పూర్తి చెయ్యాలని, రికార్డ్స్ ను క్రమపద్ధతిలో ఉంచుకోవాలని ఆదేశించారు. ఎస్ సి ఆర్ బి , ఎన్సిఆర్బి , హ్యూమన్ రైట్స్, ఎస్సీ/ఎస్టీ, మహిళా కమీషన్ మరియు ఇతర కమిషన్ల నుండి వచ్చిన పిర్యాదులను స్వీకరించి రిప్లైలు నిరీ?త సమయంలో పంపించాలని సూచించారు. సిబ్బంది వారివారి విధులలో అందరూ సమయపాలన పాటించాలన్నారు. విధులను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహించినా, ఫైల్స్ త్వరగా పరిష్కరించకుండా పెండింగ్లో ఉంచినా శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ వెంట ఏవో శ్రీనివాసరావు, ఎస్బి సీఐ నారాయణ తదితరులు ఉన్నారు.



## శ్రీనిధి రుణ మంజూరుకు సంబంధించిన పోస్టర్ విడుదల




కడప బ్యూరో,అక్టోబర్ 23:నంది పత్రిక కడప జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి తో కలిసి స్త్రీ నిధి రుణాల మంజూరు మొత్తాలు మరియు చెల్లింపును నెలవారీ వాయిదాల మొత్తం వివరాలను వివరించే పోస్టర్ను స్వయం సహాయక సంఘ సభ్యులకు పూర్తి అవగాహన కల్పించు క్రమంలో అధికారికంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వీణా వేంకటేశ్వర ప్రసాద్, అదనపు పథక సంచాలకులు మరియు కె.శ్రీనివాసరావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, స్త్రీనిధి వారు పాల్గొన్నారు. ఈ సందరరేగా లబ్ధిదారులలో అవగాహన పెంచడానికి స్త్రీ నిధి రుణ మంజూరు మరియు చెల్లింపులకు సంబంధించిన ముఖ్య అంశాలను చర్చించడం జరిగింది

## చాగలమరి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్జెడి



చాగలమర్రిఅక్టోబర్ 23 నంది పత్రిక చాగలమర్రి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను గురువారం పాఠశాల విద్యాశాఖ కడప రీజినల్ జాయింట్ డైరెక్టర్ శామ్యూల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలలో అసైన్మెంట్ బుక్స్ ఎఫ్ -1,ఎఫ్ -2 లను పరిశీలించారు. కరెక్షన్ ను వీలైనంత త్వరగా పూర్తిచేసి మార్క్స్ నమోదు చేయాలని ఆదేశించారు. రాబోయే సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని వారికి ప్రత్యేక పునరావ ృత తరగతులు నిర్వహించి ప్రతి విద్యార్థి కూడా మంచి ఫలితాలు సాధించేలా చేయాలని సూచించారు. అలాగే మధ్యాహ్న భోజన కార్యక్రమం ను కూడా పరిశీలించి ఆహారం నాణ్యత, శుభ్రత మరియు వంట ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.విద్యార్థులకు సరైన పోషక ఆహారం అందించాలని నాణ్యతను కచ్చితంగా పాటించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థుల యొక్క హాజరు, పాఠ్య ప్రగతి, శుభ్రత మరియు పాఠశాల పర్యావరణం లను ఆయన సమీక్షించారు. ఉపాధ్యాయులు సమయపాలనతో బోధనా కార్యక్రమాలు కొనసాగించాలని విద్యార్థుల లర్నింగ్ ఔట్ కమ్స్ పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాల సిబ్బందిని వారు చేసే క ృషిని అభినందిస్తూ ఎఫ్ ఏ -1, ఎఫ్ ఏ -2 మరియు ఎస్ ఏ -1 రికార్డులను సక్రమంగా నవీకరించుకోవాలని అదేవిధంగా మధ్యాహ్న భోజన నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థులను ఎస్ ఏ పరీక్షలకు సమర్థంగా సిద్ధం చేయాలని పాఠశాల సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో చాగలమర్రి మండల విద్యాధికారులు అనురాధ, న్యామతుల్లా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ రోడ్డును కబ్జా చేసిన గాయత్రి గ్రానైట్స్ పై కలెక్టరేట్ లో ఫిర్యాదు.



కేసముద్రం, అక్టోబర్ 23(నంది పత్రిక):కేసముద్రం మండలం లోని అర్పణపల్లి నుండి రాజన్ పల్లికి వెళ్లే ప్రభుత్వ రోడ్డును దాదాపు ఒక కిలోమీటర్ మేర గాయత్రి గ్రానైట్ వారు కబ్జా చేసి దానిపై అక్రమ మైనింగ్ చేపడుతున్న విషయంపై గురువారం గ్రామ యువకులు, రైతులు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కోట్ల వ్యాపారం కోసం అడ్డుగా ఉన్న ప్రభుత్వ రోడ్డును కబ్జా చేసి, ఆ రోడ్డును చెరువు శిఖం గుండా నూతన రోడ్డు నిర్మాణం చేయడం వల్ల చెరువు విస్తీర?ం తగ్గి, కొద్దిపాటి వర్షానికి పక్కనున్న పంట భూములు సైతం మునుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులకు వినతి పత్రాలు అందజేసిన ఏ అధికారి స్పందించడం లేదని, గ్రామ రైతులకు, ప్రభుత్వ వ్యయానికి సమస్యగా మారిన రోడ్డు కబ్జాపై వెంటనే చర్యలు తీసుకొని, తమ సమస్యలను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కలెక్టర్ ఇచ్చిన ఫిర్యాదులో కోరారు.

# సంస్కృతి శాపమా వరమా

సంస్కృతీ సంప్రదాయాల ప్రభావం నుంచి పూర్తిగా బయటపడటం మనకు అసాధ్యం. భూమ్మీద ఉన్నంతవరకూ గురుత్వాకర్షణను తప్పించుకోవటం ఎలా సాధ్యపడదో సంస్కృతి విషయంలోనూ మన పరిస్థితి అంతే! మనల్ని బంధించేది గురుత్వాకర్షణ శక్తి అని గుర్తించిన తర్వాతే దాన్ని అధిగమించే నియమాలను కనిపెట్టి అంతరిక్ష విన్యాసాలను చేయగలుగుతున్నాం. ఆకాశ ప్రయాణాలను సాగించగలుగుతున్నాం. అట్లాగే సంస్కృతిలో మంచిచెడులను గుర్తిస్తేనే మంచిని పెంచగలం. చెడుని తుంచగలం. ఒకనాటి పాశ్చాత్య ఆధిపత్యానికి సంస్కృతే కారణమని గట్టిగా వాదించే ఆర్థిక చరిత్రవేత్త జోల్ మోకియర్ ఈసారి నోబెల్ బహుమతికి ఎంపికయ్యారు. పాశ్చాత్య సంస్కృతి ఒక్కదానికే ఆ శక్తి ఎట్లా వచ్చింది? మిగతా వాటిల్లో అదెందుకు లేదు? మోకియర్ ప్రతిపాదనల లోతుల్లోకి వెళితేనే నిజం కొంత తెలుస్తుంది. ఐజాక్ న్యూటన్ గురుత్వాకర్షణ శక్తిని ప్రతిపాదించటం విజ్ఞానశాస్త్ర గతినే మార్చేసింది. ఇది అందరికీ తెలిసిందే. న్యూటన్ ముందూ తర్వాతా ఎందరో మహామహులు తమ ప్రయోగాలు, పరిశీలనలు ఆధారంగా విశ్వం స్వరూప, స్వభావాలను వరి?ంచి మన ఆలోచనల్లో సమూల మార్పులు తెచ్చారు. అనుభవ జ్ఞానం ఆధారంగానే మన అభిప్రాయాలను ఏర్పరుచుకోవాలనీ నిర్దేశించారు. పెద్దలు చెప్పారనో, పవిత్ర గ్రంథాలు పేర్కొన్నాయనో భావిస్తూ పరిశీలనాశక్తిని కొండెక్కిస్తే మన చుట్టూ ఉన్న భౌతిక ప్రపంచాన్ని మన అవసరాలకు అనుగుణంగా సమర్థంగా ఉపయోగించుకోలేమనీ తేల్చిచెప్పారు. మనుషులు పారిశ్రామిక విప్లవంలోకి అడుగు పెట్టటానికి ప్రయోగ%--%పరిశీలన ఆధార ఆలోచనలే ప్రధాన కారణమయ్యాయి. మరి ఈ ఆలోచనలు యూరపులోనే పరిపక్వతను పొంది, అక్కడే పారిశ్రామిక విప్లవానికి ఎందుకు దారితీశాయి? వేల సంవత్సరాల నాగరికతలకు నిలయాలైన ఆసియా, ఆఫ్రికా ఖండాలు ఆ పరిణామానికి తొలుత ఎందుకు దూరంగా ఉండిపోయాయి? కారణం ఎక్కడ ఉంది? ఆ లోపానికి బాధ్యులెవరు? ఆసియా, ఆఫ్రికాలకు కాలం కలిసి రాలేదా? ప్రకృతిలోని అసమానతలే అందుకు దోహదం చేశాయా? సంప్రదాయాలూ, సంస్కృతులూ కొత్త ఆలోచనలకు ప్రతిబంధకాలయ్యాయా? ఇవన్నీ కీలక ప్రశ్నలు. అన్నీ పారిశ్రామిక విప్లవం చుట్టూ తిరిగేవే. పారిశ్రామిక విప్లవం కొన్ని దేశాలకు ఆధిపత్యాన్ని కట్టబెడితే, కొన్ని దేశాలకు పరాధీనతను ప్రసాదించింది. ధనిక%--%పేద దేశాలను సృష్టించింది. వలసరాజ్యాలు, సామ్రాజ్యాల ఏర్పాటుకు దారితీసింది. ఒక్కమాటలో చెప్పాలంటే పారిశ్రామిక విప్లవానికి సాటిరాగలిగిన విప్లవం మానవజాతి చరిత్రలోనే లేదు. అంతటి ప్రభావం చూపించిన పారిశ్రామిక విప్లవానికి దోహదం చేసిన కారణాలను మోకియర్ విశ్లేషిస్తే, దాని తదనంతరం ఏర్పడిన ఆర్థిక వ్యవస్థలో సృజనాత్మక విధ్వంసం ద్వారా వచ్చే సాంకేతిక మార్పులను ఆయనతో పాటు నోబెల్ బహుమతిని పంచుకున్న ఫిలిప్పే ఆగియన్, పీటర్ హౌయిట్‌లు పరిశోధించారు. మనం సంస్కృతి అనే పదాన్ని తరచూ చాలా పరిమిత అర్థంలో వాడతాం. సామాజికశాస్త్రాల్లో దానికి చాలా విస్తృతార్థం ఉంది. సంప్రదాయాలు, పూజలు, ఆరాధనా పద్ధతులు, కుటుంబ సంబంధాలు, మంచీచెడులు, ధర్మాధర్మాలు, నైతిక ప్రవర్తనలు, బాధ్యతలు లాంటివన్నీ సంస్కృతిలో భాగమే. కానీ వీటన్నిటికంటే మించింది వివేచనాశక్తి. హేతుబద్ధంగా ఆలోచించగలిగే తత్వం. కాలక్రమంలో సంస్కృతికి సంబంధించిన అనేక విషయాలు ముందుకాళ్లకు బంధనాలుగా మారతాయి. వాటిని తొలగించుకునే శక్తి కూడా సంస్కృతిలో భాగంగానే మనుషులకు లభించాలి. అలా లభించాలంటే వివేచనాశక్తి, హేతుబద్ధ ఆలోచనలకు సంస్కృతిలో ప్రాధాన్యత ఏర్పడాలి. ముఖ్యంగా సమాజంలో పై మెట్టులో ఉన్న వర్గాలు సంస్కృతిలో ఆ మేరకు సంస్కరణలకు మార్గాలు తెరవాలి. అట్లా యూరపులో కొత్త ఆలోచనలకు ద్వారాలు తెరవబట్టే పారిశ్రామిక విప్లవం సాధ్యమైందని జోల్‌మోకియర్ ప్రతిపాదించారు. వలసదేశాలను దోచుకోవటం, ఆఫ్రికా వాసులను బానిసలుగా అమెరికా ఖండానికి తీసుకువెళ్లటం, అక్కడి నుంచి బంగారం, వెండి లోహాలను కొల్లగొట్టటం, బలప్రయోగంతో ఆసియా%--%ఆఫ్రికా వ్యాపారస్థులను లొంగదీసుకోవటం, అతితక్కువ ధరలకు ముడిసరుకులను తరలించుకుపోవటం, రైతుల చేతుల్లో నుంచి భూములను తొలగించి వారిని కార్మికులుగా మారేలా చేయటం, బ్రిటన్‌కు భూమిపైపొరల్లో బొగ్గు తేలికగా లభించటం లాంటివన్నీ కలగలిసి పారిశ్రామిక విప్లవానికీ, ఆ తర్వాత యూరోపు ఆధిపత్యానికీ దోహదం చేశాయనీ చెప్పే వాదనలను తోసిపుచ్చుతూ జోల్‌మోకియర్ చేసిన ప్రతిపాదనలు ఆర్థిక చరిత్రకారుల్లో ఇప్పటికీ చర్చలను రగుల్చుతూనే ఉన్నాయి. ప్రయోగాలకూ, పరిశీలనలకూ ప్రాధాన్యమిచ్చే సంస్కృతి యూరపులో కొలంబస్ సాహసిక నౌకాయానాల కాలం నుంచి మొదలై ఐజాక్ న్యూటన్ గురుత్వాకర్షణ సిద్ధాంతాన్ని ప్రతిపాదించే నాటికి గట్టిగా స్థిరపడిందనీ, 18వ శతాబ్దంలో అదింకా బలపడి పారిశ్రామిక విప్లవానికి కావాల్సిన మేధో భూమికను తయారుచేసిందన్నదే మోకియర్ ప్రతిపాదనల్లో ప్రధానమైంది. ఆ సంస్కృతి వల్లే అనేక రంగాల్లో విజ్ఞానం పోగుపడి, యంత్రాల తయారీకి దారితీశాయని చెప్పారు. దేశాల తలరాతలను సంస్కృతే మార్చిందనీ, దేశాల మధ్య ఆర్థిక అంతరాల అన్వేషణకు సంస్కృతిలోకే తొంగిచూడాలని చెబుతూ మోకియర్ ఎన్నో ఉదాహరణలు ఇచ్చారు. మోకియర్ దృష్టి నుంచి చూస్తే సొంత సంస్కృతి సర్వశ్రేష'మని గుడ్డిగా భావించే ఏ సమాజమూ ముందుకు వెళ్లలేదు. మోకియర్ ప్రతిపాదనలతో నూటికినూరుపాళ్లు ఏకీభవించటం కష్టమైనా చాలా దేశాల్లో జాతీయ సంస్కృతి పేరుతో భిన్నాభిప్రాయాలను కాలరాస్తున్న నేపథ్యంలో, సంస్కృతిలోని లోపాలను ఎత్తిచూపే వారిని దేశ వ్యతిరేకులుగా ముద్రవేస్తున్న కాలంలో సంస్కృతిలోని మంచిచెడులను చర్చించుకోటానికి మళ్లీ అవి ఒక సందరాన్నే ఇచ్చాయి. పారిశ్రామిక విప్లవానికి దోహదం చేసిన ఆలోచనాపరులందరూ తమతమ ప్రతిపాదనలతో సంప్రదాయ సంస్కృతీ పునాదులను కదిలించారు. అలా కదిలించకపోతే ప్రగతి సాధ్యమయ్యేదే కాదు. మోకియర్ వాదన సారాంశాన్ని 10 అంశాలుగా చూడొచ్చు. 1) జ్ఞానసముపార్జనకు, కొత్త ఆవిష్కరణలకు, ప్రగతి భావనకు సమాజంలో గౌరవం పెరగటం మొదటిదిగా చెప్పుకోవచ్చు. ఒకప్పుడు మతపరమైన విషయాలకే తప్ప ఇతరత్రా వాటికి గౌరవస్థానం ఉండేది కాదు. 2) 1500%--%1800 మధ్యకాలంలో శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, ఆలోచనాపరులు సరిహద్దులను చెరిపివేసి అన్నిటినీ ఇచ్చిపుచ్చుకున్నారు. దీన్నే సరిహద్దులను దాటిన మేధగా పిలిచేవారు. ప్రకృతిని అర్థం చేసుకోవటం ద్వారా జీవితం మెరుగుపడుతుందనే భావనను బలంగా వ్యాప్తిచేశారు. 3) రాజకీయ, న్యాయ, నైతిక అంశాలపై కొత్త ఆలోచనలు రేకెత్తిస్తూనే ఉపయోగకర జ్ఞానానికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. అంటే జ్ఞానం మనిషికి ప్రత్యక్షంగా ఉపయోగపడాలి. అతని జీవన పరిస్థితిని మెరుగుపర్చటమే దాని పరమార్థం కావాలి. 4) జ్ఞానం అనేది నిరంతరం విస్తరించేదిగానూ ప్రగతికి దోహదం చేసేదిగానూ పేర్కొంటూ భవిష్యత్తు మరింత అభివృద్ధిదాయకమన్న ఆశను పెంపొందించారు. 5) రాయల్ సొసైటీ లాంటి విజ్ఞానసంఘాలు విరివిగా ఏర్పడ్డాయి. పుస్తకాలు, విజ్ఞానసర్వస్వాలు ప్రచురితమయ్యాయి. కొత్త పరికరాల సృష్టి, ఆవిష్కరణలతో ఉత్పత్తి పెరిగింది. 6) యూరపులోని చిన్నచిన్న రాజ్యాల మధ్య పోటీ భావవ్యక్తీకరణ స్వేఛను పెంచింది. రాజకీయ, సైనిక అవసరాలు కూడా ఆవిష్కరణల్లో పోటీకి కారణమయ్యాయి. 7) ప్రశ్నించే స్వేఛకూ, భిన్నాభిప్రాయాలను సహించే ధోరణికీ ప్రోత్సాహం పెరిగింది. ఈ రెండు లేకపోతే శాస్త్రీయపురోగతే ఆగిపోయేది. ప్రశ్నించటం వల్ల తప్పులను వెంటనే సవరించుకునే వీలుకలిగింది. మరోవైపు సంప్రదాయాలనూ, చర్చి ఆధిపత్యాన్నీ ప్రశ్నించటం మొదలైంది. 8) మత చింతనాపరుల కంటే నూతన భావాల, పరికరాల ఆవిష్కర్తల ప్రతిష' పెరిగింది. 9) జ్ఞానం, సాంకేతికత, ఉత్పత్తి పరస్పరం ప్రభావితమై సంపద పెరగటానికి కారణమైంది. పెరిగిన సంపదతో విద్యారంగంలోకి వచ్చేవారి సంఖ్య ఎక్కువైంది. పెరిగిన విద్యాధికులతో జ్ఞానం మరింత విస్తృతమైంది. జ్ఞానం ఒక స్థాయికి చేరుకుని ఆగిపోకుండా నిరంతరం విస్తృతమయ్యే ప్రవాహంలా మారింది. 10) పారిశ్రామిక విప్లవానికి ఆర్థిక అంశాలు తీవ్రంగా ప్రభావితం చేసినా దానికి దోహదం చేసింది మాత్రం సాంస్కృతిక రంగంలో వచ్చిన విప్లవమే. మోకియర్ కంటే ముందు కూడా సంస్కృతీ ప్రాధాన్యం గురించి చెప్పినవారూ ఉన్నారు. ఆధునిక సామాజిక శాస్త్రానికి మూలపురుషుడిగా భావించే మాక్స్‌వెబర్ 1905లోనే ప్రొటెస్టంట్ నైతికత (ప్రొటెస్టంట్ ఎథిక్) పేరుతో దాన్ని వివరించారు. కఠినశ్రమ, క్రమశిక్షణ, పొదుపు, నిజాయితీ, ఆత్మనియంత్రణ, సమయపాలన, క్రమబద్ధజీవితం అనేవి ఆ నైతికతలో భాగమనీ ఇవన్నీ ఆధునిక క్యాపిటలిస్టు ఆర్థికవ్యవస్థకు ప్రాణాధారాలనీ వెబర్ సూత్రీకరించారు. ఇవేమీ ఇస్లాం, హిందూమతాల్లో అంత ప్రముఖంగా లేవనీ కూడా వెబర్ విమర్శించారు. పాశ్చాత్య ఆధిపత్యానికి ఇట్లా సొంత సంస్కృతిలో వచ్చిన మార్పులే ప్రధాన కారణమని చెప్పే వివరణతో విభేదించే ప్రభావవంతమైన విశ్లేషణలు ఇప్పటికే ఎన్నో వచ్చాయి. కానీ ఎన్ని ఇతర కారణాలను చెప్పుకొన్నా భావ, వైజ్ఞానిక రంగంలో పాశ్చాత్య దేశాల్లో వచ్చిన మార్పుల ప్రభావాన్ని కాదనలేం. 16, 17, 18, 19 శతాబ్దాల్లో పాశ్చాత్య గడ్డమీద నుంచి వచ్చిన సిద్ధాంతాలూ, విశ్లేషణల్లో కొన్నైనా ఆధిపత్యాల్ని, అసమానతలను, వలస దోపిడీలనూ, సామ్రాజ్యవాదాన్ని ప్రశ్నించేలా చేశాయి. అందుకే ఒక సంస్కృతి నుంచీ జనించిన భావాలు ఇతర సమాజాలకు పూర్తిగా పనికిరావనీ చెప్పలేం. అట్లా భావిస్తే ప్రజాస్వామ్యంతో మొదలుపెట్టి ఎన్నో ఆధునిక ఆలోచనలను వదులుకోవాల్సి వస్తుంది. ప్రయోగాలు, పరిశీలనలు, అనుభవాలు, హేతుబద్ధ వివేచన అనేవి జ్ఞానసముపార్జనకు సోపానాలుగా మారి విశ్వజనీనతను సంతరించుకున్నప్పుడు వాటిని గుడ్డిగా తిరస్కరించటం తిరోగమనమే అవుతుంది. దేశంలో ఇప్పుడు ఆ ఛాయలు కనపడుతున్నాయి. సకలశాస్త్రాలకూ, ప్రజాస్వామ్య పద్ధతులకూ, పర్యావరణ పరిరక్షణ విధానాలకూ భారతదేశాన్నే పురిటిగడ్డగా భావించే సంకుచితత్వం పెరుగుతోంది. దేశంపైనా, వ్యక్తులపైనా, సమూహాలపైనా గుడ్డి ప్రేమ, గుడ్డి ద్వేషం సంకుచితత్వాన్నే నేర్పుతుంది. పాత సాంకేతిక పరిజ్ఞానాలను కొత్తవాటితో తోసిపుచ్చటమే సృజనాత్మక విధ్వంసంగా ఆర్థికశాస్త్రంలో పేర్కొంటారు. కొత్త సృజనతో పాత సృజన కనుమరుగు అవుతుంది. సంస్కృతికైనా ఈ సూత్రం వర్తిస్తుంది. కొత్త సృజనకు దారి ఇవ్వాలంటే సంస్కృతి కూడా సంస్కరణకు గురికాక తప్పదు. సంస్కృతిపై అతి మమకారాన్ని వదులుకోకా తప్పదు.

## సామాజిక రుగ్మతలపై ప్రజలకు అవగాహన.



**కేసముద్రం, అక్టోబర్ 23(నంది పత్రిక):** గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఆర్ఓ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి దర్శనం యుగేందర్ కళాబృందం కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలో సామాజిక రుగ్మతలపై ప్రజలకు అవగాహన కల్పించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్త వహించి పరిసరాల పరిశుభ్రత పాటించాలని, మూఢ నమ్మకాలు, అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు గిద్దె రాంనర్సయ్య, మెరుగు రవీందర్ గౌడ్, మణికుంట్ల ఐలేష్ కుమార్, బొడ్డు కుమారస్వామి, ఆరెపల్లి నరేష్, భక్కి యాదయ్య, బోడ పరమేష్, పందుల బిక్షపతి, కొదమూరు కీర్తి, వజ్జ రాజ్యలక్ష్మి, డాంగి రోజా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు మేలు జరగాలి

ప్రజలకు మేలు జరగాలనేది తన ఆకాంక్ష అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని గురువారం సందర్శించారు. భువనగిరి, యాదగిరిగుట్టలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 25 నుంచి తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో చేపట్టబోయే జనం బాట కార్యక్రమం ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేస్తామన్నారు. సుమారు నాలుగు నెలలపాటు నిర్వహించే కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకుంటామన్నారు. తిరుపతి తర్వాత యాదగిరిగుట్ట దేవాలయాలను దర్శించుకున్నామన్నారు. నిజామాబాద్ నుంచి చేపట్టబోయే జనంబాట కార్యక్రమం విజయవంతానికి ఎలాంటి అవాంతరాలు ఎదురుకాకుండా స్వామిని వేడుకున్నామన్నారు. ప్రతీ జిల్లాలో రెండు రోజులపాటు పర్యటించే విధంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. భవిష్యత్తులో తాము అనుసరించే వైఖరిని ప్రజాబాటలో వెల్లడిస్తామన్నారు.

**ఆలయ ప్రాశ్యస్త్యాన్ని కాపాడాలి** తెలంగాణ రాష్ట్ర ఆవిరాభావం తర్వాత కేసీఆర్ నేతృత్వంలో యాదగిరిగుట్ట ఆలయం అదుతేంగా నిర్మితమైందని కవిత తెలిపారు. ఆలయ ప్రాశ్యస్త్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. తిరుపతిలో స్వామివారి హోర్డింగులు, చిత్రపటాలవలె కాకుండా విచిత్రమైన హోర్డింగులు ఇక్కడ వెలిశాయన్నారు. ఇక్కడ నెలకొన్న సమస్యలపై మళ్లీ వచ్చినప్పుడు వివరిస్తానన్నారు. కార్యక్రమంలో జాగృతి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సుజిత్‌రావు, ప్రచార కార్యదర్శి దుగుంట్ల నరేష్, కోల శ్రీనివాస్, బాలకృష?, ఎత్తరి మారయ్య, రాంకోటీ ప్రజాపతి, గోపు సదానంద, యూనైటెడ్ పూలె ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ బొల్ల శివశంకర్ పాల్గొన్నారు.

**స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత** స్వామిని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత దర్శించుకోగా గరాలేయంలోని స్వయంభువులకు ప్రత్యేక పూజలుచేశారు. ఆలయ సంప్రదాయ మేరకు ఎమ్మెల్సీకి పూజారులు స్వాగతం పలికారు. వేద మండపంలో పండితులు వేద ఆశీర్వచనంచేసి లడ్డూ ప్రసాదాలు అందజేశారు. అంతకుముందు స్వామివారికి పట్టువస్త్రాలు, పూలు, పండ్లు సమర్పించారు.

## తెలుగు చదవలేరా?



విద్యార్థులు తెలుగు కూడా చదవలేరా అంటూ కలెక్టర్ తేజ్‌సనందలాల్ ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మాధవరం గ్రామంలోని మండల పరిషత ప్రాథమికోన్నత పాఠశాల, అంగనవాడీ కేంద్రాలను ఆయన తనిఖీచేశారు. 7వ తరగతి విద్యార్థులు తెలుగు పాఠాలు సరిగ్గా చదవలేకపోవడం, హెూంవర్క్, నోటు పుస్తకాలు సరిగా లేకపోవడంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మునగాల ఎంఈవో పాఠశాలను శుక్రవారం పరిశీలించి విద్యార్థుల ఫలితాలు, ఉపాధ్యాయుల పనితీరుపై నివేదిక ఇవ్వాలని ఫోనలో డీఈవో అశోక్‌ను ఆదేశించారు. విద్యార్థులు తెలుగులో రాసి, చదివే సామర్థ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రతిరోజూ తెలుగు, ఇంగ్లీష్ ఒక పేజీ రాయాలని, రెండు పేజీలు చదవాలని, మరలా రెండు నెలల తరువాత పాఠశాలకు వస్తానని, అప్పటిలోగా ప్రతి ఒక్కరూ ఆయా సబ్జెక్టుల్లో పట్టు సాధించాలన్నారు. కష్టపడి చదివితేనే భవిష్యత ఉంటుందని విద్యార్థులకు సూచించారు.

**పిల్లలు హుషారుగా ఉన్నారు** 1వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ తెలుగు, ఇంగ్లీష్ అంకెలు చదివించారు. వారితో ముచ్చటించారు. పిల్లలతోనే వారి వివరాలు అడిగి తెలుసుకుని చాలా హుషారుగా ఉన్నారని కితాబిచ్చారు. ప్రతిరోజూ ఇంటి వద్ద రెండు గంటల పాటు చదువుకోవాలని పిల్లలకు సూచించారు. అనంతరం అంగనవాడీ కేంద్రంలో పిల్లలతో ముచ్చటించారు. మంచిగా పాటలు పాడటంతో సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు మురళీకృష?, మణెమ్మ, అంగనవాడీ టీచర్లు అనిత, సదాలక్ష్మీ పాల్గొన్నారు.

# సర్వేయర్లు వస్తున్నారు..

భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చింది. భూములను కొలిచేందుకు సిబ్బంది కొరతను అధిగమించేందుకు లైసెన్స్‌డ్ సర్వేయర్ల వ్యవస్థను శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లాకు 100 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు అందుబాటులోకి వచ్చారు. దీంతో జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూ వివాదాలు పరిష్కారం కావడంతో పాటు భూములు విక్రయాలు, కొనుగోళ్లు ఇక పక్కాగా జరగనున్నాయి.

**ఫసిబ్బంది కొరతతో సేవల్లో జాప్యం..** జిల్లాలో ఇరవై మండలాలు ఉండగా ఒక్కో మండలానికి ఇద్దరు సర్వేయర్లు ఉండాలి. కానీ ప్రస్తుతం జిల్లాలో 14 మంది ప్రభుత్వ సర్వేయర్లు మాత్రమే పనిచేస్తున్నారు. వీరు వివాదంలో ఉన్న భూములను సర్వే చేసి నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. అయితే జిల్లాలో భూ వివాదాలు పెరగడంతో మండలానికి ఒక్కో సర్వేయర్ కూడా లేకపోవడంతో సమస్యలు పరిష్కారం కావడం లేదు. ప్రభుత్వ, దేవాదాయ శాఖలకు సంబంధించి భూముల హద్దుల గుర్తింపులోనూ నెలల తరబడి సమయం పడుతోంది. రైతుల భూసర్వేలు ఆలస్యమై అవస్థలు పడుతున్నారు. రైతుల దరఖాస్తులు భారీగా పెండింగ్‌లో ఉండడంతో అధికారులపైనా ఒత్తిడి పెరుగుతోంది. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 450 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. ఇటీవల లైసెన్స్‌డ్ సర్వేయర్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం అర్హుల నుంచి రెండు విడతల్లో సుమారు 250 మంది నుంచి దరఖాస్తులను స్వీకరించి శిక్షణ అందించింది. ఇందులో ఉత్తీర?త సాధించిన వారిలో లైసెన్సులు తీసుకునేందుకు వంద మంది రిపోర్టు చేశారు. దీపావళికి ముందు రోజే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా వీరికి లైసెన్స్ పత్రాలు అందించారు. ఈ లైసెన్స్‌డ్ సర్వేయర్లను ఆయా మండలాలకు కేటాయించనున్నారు.

**ఫసర్వే ఆధారంగానే వేతనం..** లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ప్రభుత్వం ఎలాంటి వేతనాన్ని ప్రకటించలేదు. కేవలం వారు చేసిన భూమి సర్వే ఆధారంగానే మూడు విడతల్లో వారి ఖాతాల్లో డబ్బులు జమ కానున్నాయి. తహసీల్దార్ కార్యాలయాల్లో భూమి రిజిస్ట్రేసన్ చేసుకునే సమయంలో స్లాట్ బుకింగ్‌లోనే సర్వేయర్ పేరు కూడా వస్తుంది. ఈ మేరకు లైసెన్స్‌డ్ సర్వేయర్ భూమిని సర్వే చేసి హద్దులు నిర్ధారించి రెగ్యులర్ సర్వేయర్‌కు నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. ఆతర్వాతే తహసీల్దార్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. రెండు ఎకరాల్లోపు భూమి సర్వే చేస్తే రూ.వెయ్యి ఇవ్వనున్నారు. 2 నుంచి 5 ఎకరాలకు రూ.2 వేలు, 5 నుంచి 10 ఎకరాలకు రూ.5వేలు, 10 ఎకరాలకు పైగా ఉంటే రూ.5 వేల ఇవ్వనున్నారు. ఈ సొమ్ము కూడా మూడు విడతల్లో ఫీల్డ్ విజిట్‌కు 30శాతం, మ్యాప్ తయారీ తర్వాత 30 శాతం, సర్వేయర్‌కు నివేదిక ఇస్తే మరో 35 శాతం ఇవ్వనుండగా 5 శాతం డిపార్ట్‌మెంట్‌కు వెళ్తుంది.

**ప్రభుత్వ ఆదేశాల మేరకు నియామకం**
**–బీఎస్ లత, అదనపు కలెక్టర్**

జిల్లాలో శిక్షణ పొంది పరీక్షలో ఉత్తీర?త సాధించిన 100 మందికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లైసెన్స్‌లు అందించారు. వీరి సేవలు అందుబాటులోకి వచ్చాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు వారిని మండలాలకు కేటాయిస్తాం. త్వరలో మరికొంత మంది సర్వేయర్లు అందుబాటులోకి వస్తారు. దాంతో జిల్లాలో వివాదాలు లేకుండా భూ విక్రయాలు జరుగుతాయి.

## పునరావాసం.. నిరుపయోగం

పులిచింతల ప్రాజెక్టు పునరావాస కేంద్రాలు నిరుపయోగంగా మారాయి. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ముంపు ప్రాంతాలైన మట్టపల్లి, సుల్తానపురం, గుండ్లపల్లి గ్రామాల నిర్వాసితుల కోసం పునరావాసాలు ఏర్పాటు చేశారు. గుండ్లపల్లి, సుల్తానపురంతండాలకు అధికారులు కేటాయించిన స్థలాల్లో ఇల్లు నిర్మించుకున్నారు. మట్టపల్లి నిర్వాసితులకు సుల్తానపురంతండా పక్కన పెదవీడు రెవెన్యూలోని 540, 541 సర్వే నెంబరులో సుమారు 15 ఎకరాల్లో పునరావాసం కల్పనకు అన్నిరకాల చర్యలు చేపట్టారు. సుమారు 129 కుటుంబాలకు స్థలాలు కేటాయించారు. అయితే నేటి వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకపోవడంతో ఆ స్థలాలు నిరుపయోగంగా మారాయి. అదేవిధంగా ఆయా స్థలంలో దట్టమైన కంపచెట్లు ఎదిగి చిట్టడివిని తలపిస్తోంది. ఈ కేంద్రంలో నిర్మించిన కమ్యూనిటీ హాల్, పాఠశాల భవనం, వాటర్‌ట్యాంక్‌లు వినియోగంలో లేక శిథిలావస్థకు చేరాయి. కొన్ని ధ్వంసమయ్యాయి. అయితే మట్టపల్లి వాసులు మాత్రం పునరావాస కేంద్రానికి వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు. మట్టపల్లి గ్రామాన్ని పూర్తిగా కాకుండా కొంతభాగమే ఫుల్ రిజర్వాయర్ లెవల్(ఎఫఆర్ఎల్)కు తాకుతుందని సుమారు 129 కుటుంబాలే ముంపునకు గురవుతాయని తేల్చి వారికి మాత్రమే నష్టపరిహారం చెల్లించి పునరావాస కేం ద్రంలో ప్లాట్లు కేటాయించారు.గ్రామంలో మొత్తం 200 కుటుంబాలు ఉన్నాయని, గ్రామ మొత్తాన్ని ముంపులో తీసుకోవాలని కోరారు. అయితే అధికారులు అందుకు భిన్నంగా 129 మందిని మాత్రమే గుర్తించారు. దీంతో దశాబ్దాం దాటినా నేటికి బాధితులు, నిర్వాసితులు కాలనీలో ఇళ్లు నిర్మించుకోలేదు. దీంతో దట్టమైన కంపచెట్లు పెరిగి అసాంఘిక కార్యక్రమాలకు కేంద్రం నిలయంగా మారింది. ఇప్పటికైనా అధికారులు పునరావాస కేంద్రాన్ని వినియోగంలోకి తెచ్చి బాధితులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## పశుసంపద ఆరోగ్యంతోనే మానవుల ఆరోగ్యం

రైతులు అన్నిరకాల జీవాల ఆరోగ్య పరిరక్షణకు పాటుపడాలని, పశువులు ఆరోగ్యంగా ఉంటే మనుషులు కూడా ఆరోగ్యంగా ఉంటారని పీవీ నర్సింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషనకుమార్ అన్నారు. గురువారం మండలంలోని గడ్డిపల్లిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో పశువుల యాజమాన్యంపై పాడిరైతులకు రెండురోజుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాడిపశువులపై రైతులు విచక్షణారహితంగా వాడుతున్న యాంటీ బయాటిక్స్ వినియోగాన్ని తగ్గించాలని, తక్కువ ధరలో దాణా తయారీ, పునరుత్పత్తి యాజమాన్యంతో పాల ఉత్పత్తి పెంచుకోవాలని సూచించారు. పాల ఉత్పత్తుల విలువను పెంచుకోవాలని పశువులు ఆరోగ్యంగా ఉండాలన్నారు. రైతులు అన్నిరకాల జీవాల ఆరోగ్య పరిరక్షణకు పాటు పడాలని సూచించారు. రైతులకు శాఖాపరమైన సబ్సిడీలు, ఇతర స్కీంల గురించి వివరించారు. కార్యక్రమంలో కేవీకే సీనియర్ శాస్త్రవేత్త, ఇనచార్జి డీ.నరేష్, కేవీకే మామునూర్ శాస్త్రవేత్తలు డాక్టర్ అరుణజ్యోతి, డాక్టర్ సాయికిరణ్, గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్తలు ఎన.సుగంధి, జీహెచ.నరేష, ఏ.కిరణ్, పీ.అక్షిత, స్థానిక పశు వైద్యాధికారిణి జయసుధ, పాడి రైతులు పాల్గొన్నారు.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com